

మనిషి సామాజిక జీవనమే అతడి ఆలోచనా సరళిని నిర్ణయిస్తుంది. ఉత్పత్తి కోసం పోరాటం, వర్గపోరాటం, శాస్త్ర పరిశోధనలు అనే మూడు రకాల సామాజిక ఆచరణల నుండే సరైన భావాలు వస్తాయి. - మావో

# న్యూడెమోక్రసీ

బులెటిన్

2020 అక్టోబర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ సంపాదకుడు : వై.సాంబశివరావు



## భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాల్లో అమరులైన వీరులందరికీ అరుణారుణ జోహార్లు!

## నక్సల్బరీ ఒక ఊరు కాదు – భారత ప్రజల విముక్తి పంథా అని ఎలుగెత్తి చాటుదాం!

## బలమైన, స్థిరమైన ప్రజా ప్రతిఘటనా పోరాటాలను నిర్మిద్దాం!

మన దేశంలోని అర్థవలస-అర్థభూస్వామ్య వ్యవస్థను రద్దు చేసి దోపిడీ పీడనలు లేని నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడానికి వేలాదిమంది వీరులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎన్నో త్యాగాలు చేసి ప్రజల కోసమే చివరివరకు నిలబడ్డారు. వారు నెలకొల్పిన విప్లవ సాంప్రదాయాలు, విలువలు, త్యాగాలు, నిబద్ధత మనకు ఆదర్శప్రాయమైనవి. రక్తసిక్తమైన వారి మార్గంలో పయనించి, నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తిచేసి, ఆ క్రమంలో సోషలిస్టు, కమ్యూనిస్టు వ్యవస్థలు నెలకొల్పుటకు ప్రతినబూనుదాం. భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో అమరులైన వీరులందరికీ అరుణారుణ జోహార్లర్పిద్దాం.

1967లో నక్సల్బరీలో సంతాల్ ఆదివాసీలు, వారికి అండగా వున్న కమ్యూనిస్టు విప్లవకారుల నాయకత్వాన రాజ్యానికి వ్యతిరేకంగా సాయుధ ప్రతిఘటనకు పూనుకున్నారు. 1968లో శ్రీకాకుళంలో ఆదివాసీలు, పేదరైతులు సాయుధ పోరాటం ప్రారంభించారు. అక్కడ నుండి 1969లో ఖమ్మం, వరంగల్ జిల్లాల గుండా గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో

## అక్టోబర్ 31 నుండి నవంబర్ 9 వరకు అమరవీరుల సంస్మరణ సభలను జరపండి!

ప్రతిఘటనాపోరాటంగా రూపుదాల్చింది. ఆ తరువాత ముషాహరి, బీర్భూం, గోపీవల్లభపూర్, సిరిసిల్లా, జగిత్యాలా నుండి దండకారుణ్యం, లాల్‌ఘడ్, నారాయణపట్న వరకు విస్తరించింది. అంతేగాకుండా భారత పాలకవర్గాలు ప్రజలను విస్థాపనకు గురిచేయడాన్ని ప్రశ్నిస్తూ కళింగనగర్, సోంపేట, కాకరాపల్లి వంటి ప్రజాపోరాటాలు మిలిటెంటుగా ఎగసిపడ్డాయి. ఈ రకంగా 50 సం॥లుగా నక్సల్బరీ వెలుగులో భారతదేశ రైతాంగ ప్రతిఘటనకు ప్రతీకలుగా ఈ పోరాటాలన్నీ చరిత్రలో నిలిచాయి. ఈ పోరాటాలన్నీ భారత దళారీ పాలకవర్గాల క్రూరమైన నిర్బంధానికి, దాడికి గురయ్యాయి. అయినప్పటికీ ఈ పోరాటాలు ఒక దగ్గర దెబ్బతిన్నా మరోచోట వెంటనే ఎగిసిపడుతూనే వున్నాయి. భారత పాలకవర్గాల ఆర్థిక, రాజకీయ, సాంఘిక, సాంస్కృతిక పీడన నుండి, అన్ని రకాల అసమానతల నుండి విముక్తి చెందాలనే తపనతో నక్సల్బరీ తరహా పోరాటాలు అనేకచోట్ల వెలువెత్తాయి. దేశంలో యధాస్థితిపై జరిగే ఏ పోరాటమైనా 'నక్సలైట్' అనే పదం సంకేతంగా మారింది. ఇప్పుడు ' అర్బన్ నక్సలైట్ ' అనే పదం పాలకులను భయకంపితులను చేస్తున్నది. అందువలన నక్సల్బరీ ఒక ఊరు కాదని, భారత ప్రజల విముక్తి కొరకు జరిగే విప్లవపంథాయని ఎలుగెత్తి చాటబడింది. 1964, 1969లలో రివిజనిజంతో, నయారివిజనిజంతో తెగతెంపులు చేసుకొని కమ్యూనిస్టు విప్లవకారులు వ్యవసాయక విప్లవ కార్యక్రమాన్ని ఆచరించడం, ఇంత సుధీర్ఘకాలం భారత పాలకవర్గాలు దాడుల నుండి రక్షించుకొని నిలబడటం నక్సల్బరీ పంథా విశిష్టతను తెలియజేస్తుంది.

నేడు కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం మరింత దూకుడుగా వ్యవహరిస్తూ బహుళజాతి సంస్థలకు, బడా కార్పొరేట్ శక్తులకు దేశసంపదను దోచిపెడుతున్నది. ప్రజలు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న హక్కులను రద్దుచేస్తూ 44 కార్మిక చట్టాలను 4 కోడ్‌లుగా మార్చింది. ఇప్పటికే పాలకులు వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో అనేక సమస్యలతో కునారిల్లుతున్న రైతాంగంపై మరోదాడికి సిద్ధమైంది. ఇటీవల పార్లమెంటులో మూడు వ్యవసాయ (మార్కెటింగ్ వగైరా) బిల్లులను అప్రజాస్వామికంగా, నిరంకుశంగా వ్యవహరించి ఆమోదింపజేసి తమ కార్పొరేట్ ప్రభుభక్తిని చాటుకొంది. వాయు, విద్యుత్, రైల్వే, రవాణా, ఎల్.ఐ.సి, బి.ఎస్.ఎన్.ఎల్ తదితర ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడానికి పూనుకున్నది.

అంతకుముందు దేశ పౌరులకు ఒకే జాతి, ఒకే చట్టం పేరుతో కాశ్మీరీలకు చెందిన 370, 35ఎ ఆర్టికల్స్‌ను అత్యంత నిరంకుశంగా మోడీ ప్రభుత్వం రద్దుచేసింది. ఆ తరువాత ఈశాన్య రాష్ట్రాలకు, వెనుకబడిన ప్రాంతాలకు అండగావున్న రాజ్యాంగ అధికరణం 371 రద్దుకి కుట్ర చేస్తున్నది. మరోప్రక్క గతంలో తీసుకున్న నోట్లరద్దు, జిఎస్‌టిలతో భారత ఆర్థికవ్యవస్థ కుదేలయ్యింది. అనేక పరిశ్రమలు మూతపడ్డాయి. లక్షలాదిమంది ఉద్యోగులు, కార్మికులు ఉపాధిని కోల్పోయారు. ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి పేరుతో అసంబద్ధ లాక్‌డౌన్ విధించడంతో ప్రజల జీవన పరిస్థితులు మరింత దిగజారాయి. ప్రజల జీవనభద్రతకు మోడీ ప్రభుత్వం ఎటువంటి ఉపశమన చర్యలూ తీసుకోలేదు. కానీ ఉద్దీపన పథకాల పేరుతో కరోనాకు ముందు 1 లక్షా 70 వేల కోట్లు, కరోనా తర్వాత 22 లక్షల కోట్ల రూ॥లు కార్పొరేట్‌శక్తులకు, భూస్వామ్యవర్గాలకు అందించింది. కానీ కరోనాని సాకుగా తీసుకొని అనేక ప్రజావ్యతిరేక చర్యలకు పాల్పడి ప్రజాజీవనాన్ని ఛిద్రం చేసింది.

మోడీ ప్రభుత్వ ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ అన్నివర్గాల ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. ముఖ్యంగా కేంద్రం తీసుకువచ్చిన వ్యవసాయ బిల్లులను ప్రతిఘటిస్తూ రైతాంగం, కార్మిక చట్టాల సవరణకు వ్యతిరేకంగా కార్మికవర్గం నేడు దేశవ్యాపితంగా ఉద్యమిస్తున్నారు. వారికి ప్రజలవైపు నుండి మద్దతు లభిస్తున్నది. అంతకు ముందు ఎన్.ఆర్.సి, ఎన్.పి.ఆర్, సి.ఎ.ఎలకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ప్రజా ఉద్యమం పెల్లుబికింది. ఈ పోరాటాలను ఒకప్రక్క అణచివేయడానికి పూనుకుంటూనే, మరోప్రక్క మతోన్మాదం, జాతీయోన్మాదాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చీలికలు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నది. తమ కార్పొరేట్ అనుకూల

( మిగతాది 2వ పేజీలో )

## చైనా అక్టోబర్ విప్లవ 71వ వార్షికోత్సవానికి విప్లవ జేజేలు

## సరైన జ్ఞానం

ఒక వస్తువును గురించి తెలుసుకోవాలంటే, ఆ వస్తువుతో సంబంధం పెట్టుకోవడం ద్వారానే, అంటే ఆ వస్తువుల మధ్య జీవించడం ద్వారానే, ఆ వస్తువులను గురించి సరైన జ్ఞానాన్ని పొందగలుగుతాము.... జ్ఞానాన్ని సంపాదించాలంటే వున్న పరిస్థితిని మార్చడానికి చేసే కృషిలో భాగస్వామి కావాలి. బేరిపండు యొక్క రుచి తెలుసుకోవాలంటే, దానిని తినడం ద్వారానే సాధ్యమవుతుంది... విప్లవానికి సంబంధించిన సిద్ధాంతాన్ని గురించీ, పద్ధతులను గురించీ తెలుసుకోవాలంటే విప్లవంలో పాల్గొనాలి. నిజమైన జ్ఞానమంతా ప్రత్యక్ష అనుభవం ద్వారానే తెలుస్తుంది. – మావో



( మొదటి పేజీ తరువాయి)

పాలనకు వ్యతిరేకంగా వస్తున్న ప్రజావెల్లువను ప్రక్కదారి పట్టించడానికి కాషాయ ఎజెండాను ముందుకు తెస్తున్నది. బ్రాహ్మణీయ భావజాలాన్ని, మనుధర్మ సూత్రాలను ఆధిపత్యంలోనికి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నది. దళితులు, ఆదివాసీలు, మహిళలు, మైనారిటీలపై దాడులకు పూనుకుంటోంది. ఉత్తరప్రదేశ్‌లో సెప్టెంబర్ 14న దళిత యువతి మనీషా వాల్మీకిని నలుగురు అగ్రకుల ఠాకూర్ల యువకులు అమానుషంగా అత్యాచారం చేసి, నాలుక కోసి, వెన్నుముక విరిచి, హత్యచేస్తే యోగీ ప్రభుత్వం దోషులను కాపాడటానికి తన అధికార యంత్రాంగాన్ని దించి ఆధారాలు లేకుండా చేయడానికి పూనుకుంది. ఠాకూర్లు దుందుడుకు స్వభావం కలవారని, కాబట్టి ఇటువంటివి సహజంగా జరుగుతాయని యోగి సమర్ధించాడు. పైగా తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంతార్జాతీయ కుట్ర జరుగుతోందని నిస్సిగ్గ ప్రకటించాడు. ఈ విధంగా తమ అమానీయమైన చేష్టలతో మనుధర్మాలను కాపాడే ఛాంపియన్‌గా తమను చూపుకొని మెజారిటీ మతస్థుల ఆమోదం పొందటానికి బిజెపి అర్రులు చాస్తున్నది. ప్రజా ఉద్యమాలవైపు నిలబడి, ప్రజల హక్కుల కోసం ప్రశ్నిస్తున్న మేధావులను, ప్రజాస్వామికవాదులను అణచివేయడానికి అతి ప్రమాదకరమైన ఎన్ఐఏని రంగంలోకి దించి దేశద్రోహనేరం, ఉపా లాంటి చట్టాలతో జైళ్ళల్లో సంవత్సరాల తరబడి నిర్బంధిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సిపి, టిడిపి రెండూ కూడా మోడీ ప్రభుత్వ నిరంకుశ ఆర్థిక విధానాలను, ఫాసిస్టు చర్యలను బేషరుతుగా బలపరుస్తున్నాయి. పార్లమెంటులో మోడీ ప్రవేశపెట్టిన రైతాంగ వ్యతిరేక వ్యవసాయ బిల్లులకు, కార్మిక కోడ్ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం దీనికి నిదర్శనం. ఈ రాష్ట్రంలో వరుసగా హిందూ, క్రైస్తవ దేవాలయాలపై దాడులు, దేవతా విగ్రహాల విధ్వంసాలు జరుగుతున్నాయి. ఈ దాడుల వెనుక బిజెపి శక్తుల కుట్ర వున్నదన్న విషయం ఈ రెండు పార్టీలకు తెలిసినప్పటికీ వారు పల్లెత్తు మాట మాట్లాడటం లేదు. రాబోవు ఎన్నికల ఎజెండాలో భాగంగా కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు పెచ్చురిల్లే ప్రమాదం మన రాష్ట్రంలో ఉంది. జగన్ ప్రభుత్వం కులాల పేరిట సంక్షేమ పథకాలు, తాయిలాలతో ప్రకటించి, కులాలు మరింత సంఘటితపడేవిధంగా చేస్తున్నది. మరోప్రక్క దళితులపై, ఆదివాసీలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, శిరోముండనాలు, లాకప్‌డెత్‌లు జరుగుతున్నా దోషులను శిక్షించే చర్యలు తీసుకోవడం లేదు.

ఈ పరిస్థితుల్లో కమ్యూనిస్టు విప్లవకారుల ఐక్యత అత్యంత అవశ్యకమైనది. విప్లవ, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా, ప్రభావశీలంగా పనిచేయాల్సిన అవసరం వుంది. నక్సల్బరీ వెలుగులో లోపాలను సరిచేసుకొని భారత నిర్దిష్ట పరిస్థితులకు మార్క్సిస్టు–లెనినిస్టు–మావో ఆలోచనా విధానాన్ని సృజనాత్మకంగా అమలుచేయడానికి పూనుకోవాలి. ఆ క్రమంలో వర్గపోరాటాలను తీవ్రపర్చాలి. భూస్వామ్య, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలతో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలి. బలమైన విప్లవపార్టీ, ఐక్యసంఘటన, ప్రజాసైన్యం నిర్మాణానికి సీరియస్‌గా దృష్టిపెట్టాలి. నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యసాధనకు బలమైన, స్థిరమైన ప్రతిఘటనా పోరాటప్రాంతాలను నిర్మించాలి. ఈ లక్ష్య సాధనదిశగా పయనించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి! శ్రీకాకుళోద్యమంలో తొలి అమరులు కామ్రేడ్స్ కోరన్న, మంగన్నల అమరత్వ దినం అక్టోబర్ 31 నుండి, సీనియర్ విప్లవ కమ్యూనిస్టు నాయకుడు, గోదావరిలోయ ప్రతిఘటనోద్యమ సిద్ధాంతకర్త కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అమరుడైన తేది నవంబర్ 9 వరకు భారత విప్లవోద్యమంలో అమరులైన వీరులందరినీ స్మరిస్తూ ప్రతీ సంవత్సరం స్మారక సభలు, సమావేశాలు జరపని సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తుంది.

**కామ్రేడ్స్ చారుమజుందార్, చంద్రపుల్లారెడ్డి, దేవులపల్లి వేంకటేశ్వరరావు, తరిమెల నాగిరెడ్డి, కొల్లా వెంకయ్య, సత్యన్నారాయణసింగ్, వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, పంచాది కృష్ణమూర్తి, నీలం రామచంద్రయ్య, రామనర్సయ్య, రవన్న, పైలావాసుదేవరావు, మాదాల నారాయణస్వామి, లింగన్న, అరుణోదయ రామారావు, వల్లూసేన్, రామలింగాచారి, తామాడ గణపతి, చల్లపల్లి శ్రీనివాసరావు, జస్వంతరావు, పంచాది నిర్మల, అంకమ్మ, సరస్వతి. పైలా చంద్రమ్మ, జయమ్మ, చాగంటి భాస్కర్, దేవినేని మల్లిఖార్జున్, సుబ్బారావు పాణిగ్రాహి, రాజారాంరెడ్డి, ఆరికసోములు, కోరన్న, మంగన్న, గణనాథ్‌పాత్రో, బత్తుల, జంపాల, శ్రీపాదశ్రీహరి, దొరన్న, చింత లక్ష్మీ, సుశేన, సీతారాములు, పరశురాములు, ఎల్లన్న, పగడాల వెంకన్న, మురళీ, నేదునూరి వెంకన్న, సుజాత, ధర్మన్న, నక్కా రాఘవ, పూసం వీర్రాజు, రామకృష్ణారెడ్డి, పాండురంగారావు, నెక్కలపూడి, ఏనుగు అప్పయ్య, శాంతిరాజు, విప్పర్తి రామన్న కుమారన్న, మామిడి అప్పలసూరి, కొండపల్లి సీతారామయ్య, పులి అంజయ్య, మాధవన్న, నల్లా ఆదిరెడ్డి, సంతోషరెడ్డి, మురళి, ఆజాద్, కిషన్‌జీ, గంటి ప్రసాదం, మధుసూదన్‌రాజ్, పురుషోత్తంరాజు, రంగవల్లి, ముక్తార్‌పాషా, సోమాచారి తదితర అమరవీరులందరికీ పేరు పేరున విప్లవ జోహార్లు !**

**సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ**

## పౌర హక్కుల ఉద్యమ నాయకుడు కామ్రేడ్ శేషయ్యకు విప్లవ జోహార్లు!



ప్రజాతంత్ర హక్కుల ఉద్యమ సీనియర్ నాయకులు, పౌర హక్కుల సంఘం తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ కో–ఆర్డినేసన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ శేషయ్యగారు కోవిడ్‌తో అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ తే. 10–10–2020న రాత్రి 8.30 గంటలకు మృతిచెందారు. ఆయన మరణించడం చాలా బాధాకరం. ప్రజాతంత్ర హక్కుల ఉద్యమానికి తీరని నష్టం. విద్యార్థిగా ఆయన విప్లవ విద్యార్థి ఉద్యమంలో చురుగ్గా పనిచేసారు. సుదీర్ఘకాలం ఎ.పి.సి.ఎల్.సి అధ్యక్షుడిగా శక్తివంతంగా పనిచేసి ప్రజల తరుపున నిలబడ్డారు. వారి హక్కుల కోసం పోరాడారు. రాజ్యం సాగించే ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడి, వాటి బూటకత్వాన్ని ఎండగట్టారు. ఎ.పి.సి.ఎల్.సిని ప్రజల దగ్గరకు తీసుకెళ్లేందుకు తీవ్రంగా కృషి చేశారు. రాయలసీమ ఫైగర్ల చేతిలో ఎన్నోసార్లు భౌతిక దాడులకు గురైనా తలవంచకుండా ప్రజల హక్కుల కోసం నిలబడ్డారు. రాజ్య నిర్బంధాన్ని ధిక్కరించి ధీరుడుగా నిలబడ్డారు. ప్రొఫెసర్ శేషయ్య గారికి విప్లవజోహార్లు. ఆయన కుటుంబానికి, ఆయన హక్కుల ఉద్యమ సహచరులకు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నాం.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ,**
**తే. 11–10–2020, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ**

# చైనా ప్రజా రిపబ్లిక్ స్థాపనను స్వాగతిద్దాం! చైనా విప్లవానుభవాలను అన్వయించుకుందాం!

*(తే.1-10-1999 నాటికి చైనా ప్రజా రిపబ్లిక్ స్థాపన జరిగి 50 సం॥లు పూర్తయిన సందర్భంగా కా॥ వై. సాంబశివరావు గారు వ్రాసిన ఈ వ్యాసం నాటి "ప్రజాపంథా" పత్రికలో ముద్రితమైంది. చైనా అక్టోబర్ విప్లవం పరిపూర్తయ్యి 71 సం॥లు పూర్తయిన సందర్భంగా విషయ ప్రాధాన్యత రీత్యా ఈ వ్యాసాన్ని పునర్ముద్రిస్తున్నాం - సంపాదకుడు)*

వేలాది సంవత్సరాల పాటు ఫ్యూడల్ రాచరిక పాలన క్రింద మగ్గిన చైనా ప్రజలు చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన సామ్రాజ్యవాదం, ఫ్యూడలిజంలకు వ్యతిరేకంగా పోరాటం జరిపి తమని తాము విముక్తి చేసుకొని (ఈ 1999) అక్టోబర్ 1వ తేదీ నాటికి 50 సంవత్సరాలు పూర్తవుతున్నాయి. కార్మిక, కర్షక వర్గాల నాయకత్వాన చైనా ప్రజా రిపబ్లిక్ ఏర్పడి అర్ధ శతాబ్ది అవుతుంది. అర్ధవలస - అర్ధ భూస్వామ్య దేశమైన చైనాను కామ్రేడ్ మావో నాయకత్వాన చైనా కమ్యూనిస్టు పార్టీ ధీర్ఘకాల ప్రజాయుద్ధ పోరాటం ద్వారా విముక్తి చేసి 5 దశాబ్దాలు పూర్తయ్యాయి. మార్క్సిజం-లెనినిజంల సార్వజనీన సూత్రాలను చైనా నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి విముక్తి కావడం ద్వారా వెనుకబడిన అర్ధ వలస - అర్ధ భూస్వామ్య దేశాలకు మార్గం చూపిన చైనా విప్లవం విజయవంతమయి సామ్రాజ్యవాద యుగంలో ప్రజాతంత్ర విప్లవాలకు బూర్జువావర్గం యింకెంతమాత్రం నాయకత్వం వహించ లేదని, సామ్రాజ్యవాదయుగంలో ప్రజాస్వామిక విప్లవాలకు కార్మిక-కర్షక ఐక్యత యిరుసుగా కార్మికవర్గమే నాయకత్వం వహించాలని చాటిచెప్పిన వీరోచిత చైనా విప్లవానికి అక్టోబర్ 1వ తేదీ నాటికి 50 వసంతాలు నిండుతున్నాయి.



ఇంతటి ప్రాధాన్యత కలిగిన చైనా విప్లవానుభవాలను విప్లవాన్ని సాగించాలని కోరుకొనే ప్రతి విప్లవకారుడు లోతుగా అధ్యయనం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వుంది. చైనా విప్లవంలో ఎదురైన అతివాద, మితవాద రాజకీయ, సిద్ధాంత సమస్యలకు సంబంధించి కామ్రేడ్ మావో నాయకత్వాన చైనా కమ్యూనిస్టు పార్టీ జరిపిన రాజకీయ, సిద్ధాంత పోరాటానుభవాలను నేర్చుకోవడం ప్రతి విప్లవకారుడి కర్తవ్యం. చైనా విప్లవం సాగిన 4 దశలలోనూ అనుసరించిన ఎత్తుగడలను పరిశీలన చేయాలి. వాటిని ఆయా దేశాల నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించుకోవాలి. అప్పుడే మార్క్సిజం-లెనినిజం-మావో ఆలోచనా విధానపు మార్గదర్శకత్వంలో పురోగమించగలుగుతాము.

ప్రతి విప్లవానికి దాని ప్రత్యేకతలుంటాయి. పాజిటివ్, నెగటివ్ అంశాలుంటాయి. విజయాలు, అపజయాలుంటాయి. ఆటుపోట్లు లేకుండా వుండవు. ఏదేశంలోనూ విప్లవ పార్టీ ప్రారంభం నుండి చివరి వరకు సరియైన విధానం రూపొందించుకొని, ఆచరణలో తప్పులు చేయకుండా ముందుకు పోలేదు. ఆచరణానుభవంపై ఆధారపడి జరిగిన తప్పులు సరిదిద్దుకుంటూ ముందుకు సాగాలి. చైనా విప్లవాన్ని పరిశీలిస్తే ఈలాంటి పరిణామాలకు అది మినహాయింపు కాదని అర్ధమవుతుంది.

చైనా విప్లవం మొత్తం 4 దశలగుండా సాగింది. అవి. 1924 నుండి 1927 వరకు వ్యవసాయక విప్లవ దశ, 1927 నుండి 1937 వరకు రెండవ అంతర్యుద్ధదశ, 1937 నుండి 1945 వరకు జపాన్ వ్యతిరేక ప్రతిఘటన దశ, 1945 నుండి 1949 వరకు 3వ అంతర్యుద్ధ దశ. ఇందులో మొదటి అంతర్యుద్ధ దశ ఉద్యమానుభవాలు భారత విప్లవకారులకు ఇంతైనా అవసరం. ఈ విప్లవ అంతర్యుద్ధ దశలోనే బ్రహ్మాండమైన హునాన్ రైతాంగ ఉద్యమం సాగింది. ఈ కాలంలోనే కార్మికవర్గ పోరాటాలు ఉవ్వెత్తున సాగాయి. అత్యంత కీలకమైన వ్యవసాయక విప్లవం సాగింది. ఈ దశలోనే హునాన్ రైతాంగ ఉద్యమంపై కామ్రేడ్ మావో పరిశీలన చేశాడు. అందులో రైతులు 14 గొప్ప విజయాలు సాధించినట్లు కామ్రేడ్ మావో తన పరిశీలనలో పేర్కొన్నాడు. రైతులను రైతు సంఘాలలో సంఘటితం చేయడం మొదటి విజయంగా పేర్కొన్నాడు. రెండవ అంశంగా భూస్వాములను రాజకీయంగా దెబ్బతీయటంగా పేర్కొన్నాడు. వారి రాజకీయ ప్రతిష్టను, అధికారాన్ని బ్రద్దలు కొట్టారనీ, గ్రామీణ ప్రాంతాలలో భూస్వాముల అధికారాన్ని నేలకూల్చి రైతాంగసంఘాల అధికారాన్ని స్థాపించుకున్నారనీ, ఇందుకు అనేక పద్ధతులు అవలంభించారనీ, భూస్వాముల సాయుధ బలగాలను కూలద్రోసి, రైతాంగ సాయుధ బలగాలను నెలకొల్పారన్నాడు. కౌలు రేట్లను తగ్గించారు. భూస్వాములు కౌలుదార్ల నుండి వసూలు చేసిన ధరావత్తులను తిరిగి యిప్పించారు. పరపతి సంఘాలను నెలకొల్పారు. వడ్డీపై పరిమితులు విధించారు. వంశం (కుల) మూఢాచారాలు, పురుషుల పెత్తనాలకు వ్యతిరేకంగా పోరాడారు. స్థానిక మేజిస్ట్రేట్, అధికారుల రాజకీయ అధికారాన్ని కూలద్రోశారని, విస్తృతంగా రాజకీయ ప్రచారం సాగించారని, బందిపోట్లను నిర్మూలించారని, విద్యకొరకు పోరాడారని, సహకార ఉద్యమం అవసరమని, రోడ్లు వేయడం, కరకట్టలు బాగు చేయడం లాంటి అంశాలను రైతాంగం సాధించిన విజయాలుగా కామ్రేడ్ మావో తన పరిశీలనలో పేర్కొన్నాడు. రైతాంగం ఆర్థికరంగంలో సంపూర్ణ విజయం సాధించే వరకు పోరాడాలని, భూస్వాముల అధికారం యావత్తూ కూలద్రోయడానికి రాజకీయ పోరాటంతో రైతాంగాన్ని ముందుకు నడిపించాలని మావో స్పష్టపరచాడు.

అయితే మొదటి అంతర్యుద్ధకాలంలో చైనా విప్లవంలో ముందుకు వచ్చిన మితవాద, అతివాద పెడధోరణుల కారణంగా గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయక విప్లవ కార్యక్రమంలో పొరపాట్లు దొర్లాయి. భూస్వామ్యవర్గాన్ని నిర్ణయించేటప్పుడు చాలా మంది రైతులను, భూస్వాములుగానూ, ధనిక రైతులుగానూ నిర్ధారించి శిక్షలు విధించారు. ఫలితంగా మధ్య తరగతి రైతాంగంలో ఐక్య సంఘటనపై వ్యతిరేక ప్రభావం కలిగించింది. కామ్రేడ్ మావో వ్యవసాయిక విప్లవంపై రూపొందించిన అవగాహనల వెలుగులో వాటిని సరిదిద్దుకోవడం జరిగింది.

హునాన్ రైతాంగ పోరాటంపై పరిశీలన జరిపి చారిత్రిక ప్రాముఖ్యత కలిగిన డాక్యుమెంట్‌ను కా॥ మావో వెలువరించారు. చైనా విప్లవంలో రైతాంగం యొక్క పాత్ర గురించి స్పష్టంగా అందులో పేర్కొన్నాడు. వ్యవసాయక విప్లవం ప్రధాన సారంగా వుంటుందని స్పష్టపరచాడు. రైతాంగంపై కారిక్మకవర్గ నాయకత్వ పాత్ర గురించి నొక్కి చెప్పాడు.

ఉవ్వెత్తున సాగిన ఈ రైతాంగ ఉద్యమాన్ని భూస్వామ్యవర్గాలు 'తిరుగుబోతుల' పోరాటంగాను, 'అలగా జనం యొక్క ఉద్యమం' గానూ, ప్రచారం సాగించారు. వీరి ప్రచారాన్ని మావో నిశితంగా ఖండించాడు. వేలాది సంవత్సరాలుగా ఫ్యూడల్ భూస్వాములచే అణచివేయబడ్డ రైతాంగం

( మిగతాది 4వ పేజీలో )

( 3వ పేజీ తరువాయి)

ఉద్యమించిన సందర్భంలో అనివార్యంగా కొన్ని పొరపాట్లు జరుగుతుంటాయని, ఒక తప్పును సరిదిద్దాలంటే కొన్ని సందర్భాలలో హద్దులు అతిక్రమించక తప్పదని కామ్రేడ్ మావో నొక్కి చెప్పాడు.

భూస్వాముల సాయుధ బలగాలను కూలద్రోసి రైతాంగ సాయుధ బలగాలను ఏర్పరుచుకున్నారు. గ్రామాలలో గ్రామ రక్షక దళాలను ఏర్పాటు చేసుకున్నారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో "ఈటెల దళాలను' ఏర్పరుచుకున్నారు. రైతాంగ సాయుధ బలగాల ముందు భూస్వాముల సాయుధ బలగాలు తలవొంచక తప్పలేదు.

ఇదే కాలంలో కార్మికరంగం కూడా అభివృద్ధి చెందింది. పలు పట్టణాలలో సమ్మెలు ఉవ్వెత్తున లెగిశాయి. వేతనాల పెంపుదల కోసం, రాజకీయ హక్కులకోసం వీరోచిత సమ్మెలు జరిగాయి. కొన్ని సమ్మెలు దేశమంతటా ప్రభావాన్ని కలిగించాయి. కార్మికవర్గాన్ని సంఘటితపరచేందుకు అఖిల చైనా ట్రేడ్ యూనియన్ల సమాఖ్య ఏర్పడి పనిచేయ సాగింది.

విద్యార్థులు కూడా బ్రహ్మాండమైన పోరాటాలు చేశారు. ప్రఖ్యాతి గాంచిన మే 4 ఉద్యమంలో విద్యార్థులు నిరుపమానమైన దేశభక్తిని ప్రదర్శించారు. వీరికి అండగా కార్మికవర్గం సమ్మెలు చేసింది. ఈ సమ్మెల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావం వ్యక్తమయింది. పెకింగ్‌లో ప్రారంభమైన ఈ ఉద్యమం దేశమంతా సాగింది. విద్యార్థులను, కార్మికులను, వ్యాపార వర్గాలను, ఇతర వర్గాల ప్రజానీకాన్ని కూడా ఇది కదిలించింది. గొప్ప ప్రజా ఉద్యమ రూపాన్ని సంతరించుకున్నది.

ఇంతటి ప్రజా ఉద్యమం కూడా తరువాత కాలంలో విప్లవ ప్రతీఘాతశక్తులచే అణచివేయబడింది. అనేక వందలమంది చంపబడ్డారు. ఇలాంటి పరిస్థితులలో సాయుధ బలగాలను తీసుకొని చింగ్ కాంగ్ పర్వతాలకు కా॥ మావో తరలివెళ్ళడం జరిగింది. ఆ తదనంతరం విప్లవ స్థావరాలు ఏర్పాటు చేయడమైనది. గెరిల్లా దళాలను ఏర్పాటు చేసి గెరిల్లా యుద్ధానికి సిద్ధపడ్డారు.

ఇక్కడ యింకొక విషయం కూడా గమనంలో వుంచుకోవాలి. సామ్రాజ్యవాదానికి, ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా పోరాటం సల్పుతున్న డా॥ సన్‌యట్ సేన్ నాయకత్వాన గల కొమింగ్ టాంగ్‌తో ఐక్య సంఘటన ఏర్పరచడం జరిగింది. సోవియట్ రష్యాతో స్నేహం, కమ్యూనిస్టు పార్టీతో సహకారం, కార్మికులకు రైతులకు సహాయం అను మూడు విధానాల ప్రాతిపదికన ఈ ఐక్యసంఘటన ఏర్పడింది. సన్‌యట్ సేన్ నాయకత్వాన నాంకింగ్‌లో ఏర్పడిన ప్రభుత్వం సైనిక శిక్షణ యిచ్చేందుకు కొంటన్‌లో వాంపోవా మిలటరీ అకాడమీని ఏర్పాటు చేశాడు. కమ్యూనిస్టుపార్టీకి చెందిన అనేకమంది ఈ మిలటరీ అకాడమీలో సైనిక శిక్షణ పొందారు. కమ్యూనిస్టు పార్టీ – కొమింగ్‌టాంగ్‌ల సంయుక్త నాయకత్వాన ఏర్పడిన జాతీయ సైన్యమే ఉత్తర దండయాత్ర సాగించింది. ఉత్తర దండయాత్రలో విజయాలు సాధిస్తున్న జాతీయ సైన్యం చాంగై షేక్ చేసిన ద్రోహం వల్ల నష్టాలు పొందింది. ఐక్య సంఘటన విచ్ఛిన్నమైంది. ఈ యాత్రలో పాల్గొన్న సాయుధ బలగాలు చింగా కాంగ్ పర్వతాలలో వున్న సాయుధ బలగాలతో చేరడం జరిగింది. ఆ విధంగా చైనా విప్లవం ప్రారంభం నుండి సాయుధ విప్లవ ప్రతీఘాతుకాన్ని ఎదుర్కొన్నది.

రెండవ విప్లవ అంతర్యుద్ధ కాలంలో విప్లవ స్థావరాల ఏర్పాటు, విస్తరణ కార్యక్రమం పెద్దఎత్తున సాగింది. అభివృద్ధి నిరోధకుడు చాంగ్ కై షేక్ విప్లవ స్థావరాలను నాశనం చేయుటకు చుట్టువేత – అణచివేత కార్యక్రమం చేపట్టాడు. ఎర్రసైన్యం వీటిని దిగ్విజయంగా త్రిప్పికొట్టింది. ప్రపంచంలోనే పేరెన్నికగన్న లాంగ్ మార్చ్‌ని ఎర్రసైన్యం చేపట్టింది.

జపాను వ్యతిరేక ప్రతిఘటనా కాలంలో (1937–45) జపానుకు వ్యతిరేకంగా దేశభక్తియుత ఐక్యసంఘటనకు చైనా కమ్యూనిస్టు పార్టీ పిలుపు యిచ్చింది. మొదట చాంగ్ కై షేక్ తిరస్కరించినా చివరకు ఈ ఐక్యసంఘటనలో చేరక తప్పలేదు. జపాను దురాక్రమణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఎర్ర సైన్యం అనేక ప్రాంతాలను విముక్తి చేసింది. జపాన్ లొంగిపోయింది. చాంగ్ కై షేక్ తిరిగి ద్రోహం తలపెట్టాడు.

మూడవ విప్లవ అంతర్యుద్ధ కాలం (1945–49)లో చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన ఎర్ర సైన్యం విజయ పరంపరలు కొనసాగించి 1949 అక్టోబర్ 1న చైనాను విముక్తి చేసింది. చైనా ప్రజా రిపబ్లిక్‌ను ఏర్పరచింది.

చైనాకు, భారతదేశానికి అనేక పోలికలు, తేడాలున్నాయి. భారతదేశం చైనా లాగే అర్ధవలస–అర్ధభూస్వామ్య దేశం. చైనా విప్లవం లాగే భారత విప్లవానికి శత్రువులు సామ్రాజ్యవాదం, భూస్వామ్య, బూర్జువాలు. మిత్రవర్గాలు కూడా ఒక్కటే. భారత విప్లవం కూడా నూతన ప్రజాస్వామిక విప్లవం ద్వారానే విముక్తి చెందాలి. ఇందుకు "దున్నేవానికి భూమి" కేంద్ర బిందువుగా వ్యవసాయక విప్లవం సాగాలి. మొదట గ్రామీణ ప్రాంతాలను విముక్తి చేసి అంతిమాన పట్టణాలను పట్టుకొనే దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాను అనుసరించాలి. అంటే చైనా విప్లవపు వ్యూహాత్మక లక్ష్యాలు, భారత విప్లవపు వ్యూహాత్మక లక్ష్యాలు ఒక్కటే.

ఈ వ్యూహాత్మక లక్ష్యాల సాధనకు చైనా కమ్యూనిస్టు పార్టీ వివిధ రకాల ఎత్తుగడలు అనుసరించింది. చైనా విప్లవపు మొదటి రెండు దశలలోనూ తీవ్రమైన మితవాద, అతివాద పెడధోరణులకు గురైంది. తీవ్రమైన నష్టాలు పొందింది.

చైనా విప్లవ విజయాన్ని స్మరించుకుంటున్న ఈ సమయంలో చైనా విప్లవ అనుభవాలను భారత విప్లవ పరిస్థితికి అన్వయించుకొనుటకు సదా కృషి చేయాలి. అప్పుడే ఆ విప్లవ విజయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్ళగలుగుతాము.

ఈనాడు ఎవరేమి చెప్పినా భారత విప్లవం జనరల్ ఆందోళనా స్థాయిలోనే వుందన్నది వాస్తవం. నూతన ప్రజాస్వామిక విప్లవానికి యిరుసు అయిన వ్యవసాయక విప్లవం పరిమిత స్థాయిలోనే, పరిమిత ప్రాంతాలలోనే వుంది. గ్రామీణ ప్రాంతాలలో భూస్వాముల అధికారం సజావుగా సాగుతూనే వుంది. పాక్షిక సమస్యలపైనే ఉద్యమాలు నిర్మించబడుతున్న పరిస్థితి. అడపాదడపా కొన్ని చోట్ల భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు ముందుకు వచ్చినా అవి మొత్తం ప్రజానీకంపై ప్రభావాన్ని కలిగించలేక పోతున్నాయి. ఈ దృష్ట్యా చూసినపుడు చైనా విప్లవపు మొదటి అంతర్యుద్ధ అనుభవాలు పరిశీలించడం భారత విప్లవకారులకు ఎంతో అవసరం. అందులో హునాన్ రైతాంగ పోరాట అనుభవాలు మరీ అవసరం.

హునాన్ రైతాంగ పోరాటంలో రైతాంగం సాధించిన 14 అంశాలు ఎంతో ప్రాముఖ్యత కలవి. మొదటిది రైతులను రైతు సంఘాలలో సంఘటితం చేయడం. హునాన్ రాష్ట్రంలో జరిగిన ఈ పోరాటంలో యావత్తు రైతాంగం సంఘటితమైంది. వారు పాల్గొనని ఉద్యమంలేదు. రాష్ట్రంలోని 75 కౌంటీలలో 37 రైతు సంఘాలు ఏర్పడ్డాయి. 13 లక్షల 67 వేల 7 వందలమంది సభ్యులున్నారు. ఉద్యమం విస్తృతమైన తర్వాత ఈ సంఖ్య కోటికి చేరి వుంటుంది. ఈ రీత్యా చూసినపుడు భారత విప్లవకారుల నాయకత్వాన ఈలాంటి ఉద్యమాలు నిర్మితం కాబడలేదని చరిత్ర నిరూపిస్తున్నది. నక్సల్బరీ, శ్రీకాకుళం లాంటి పోరాటాలు ముందుకొచ్చిన చోట వ్యవసాయక విప్లవ కార్యక్రమాన్ని అమలు చేయుటలో ఆనాటి పార్టీ విఫలమైంది. ప్రజాసంఘాల నిర్మాణం అవసరం లేదన్నది. ఆర్థిక డిమాండ్లపై పోరాటాలు నిర్మించడం నిరుపయోగమన్నది. ఇవి నిర్మించడమంటే ఆర్థికవాద రొంపిలో కూరుకు పోవడమేనని తిరస్కరించింది. ఐక్య సంఘటనలో కలిసి వచ్చే మధ్యతరగతి, ధనిక రైతులను వర్గ శత్రువులుగా పరిగణించింది. ఫలితంగా ప్రజా బాహుళ్యాన్ని సంఘటిత పరచడంలో వైఫల్యాన్ని చవిచూడవలసి వచ్చింది. దీనికి భిన్నంగా దుందుడుకు విధానాన్ని చేపట్టింది. వర్గ శత్రునిర్మూలన కార్యక్రమం చేపట్టింది. ఈ చర్యలు తాత్కాలికంగా కొద్దిమందిని ఉత్తేజ పరిచినా అంతిమంగా ఈ చర్యలు

( మిగతాది 5వ పేజీలో )

(4 వ పేజీ తరువాయి)
ప్రజా బాహుళ్యం నుండి వేరుపరచింది.

హునాన్ రైతాంగ పోరాటం భూస్వాములను రాజకీయంగా, ఆర్థికంగా దెబ్బతీయడంతో విజయాలు సాధించింది. సంఘాలు నిర్మించుకున్న తర్వాత భూస్వాముల, స్థానిక పెత్తందార్ల రాజకీయ అధికారాన్ని కూలగొట్టారు. రైతాంగపు అధికారాన్ని నిర్మించుకున్నారు. ఇది సాధించుకున్నారు గనుకనే కౌలు, వడ్డీలు తగ్గించుకోవడం, భూమి తదితర ఉత్పత్తి సాధనాలను సంపాదించగలిగారు. ఇవి సాధించకుండా విజయం సాధించలేదని హునాన్ రైతాంగ పోరాటం స్పష్టం చేస్తున్నది.

భూస్వాముల రాజకీయ అధికారాన్ని కూలద్రోసి, రైతాంగపు అధికారాన్ని నెలకొల్పారు. పండిన పంటలను ఇతర ప్రాంతాలకు తరలించనీయకుండా కట్టడి చేశారు. ధరలను అరికట్టారు. కౌలురేట్లు తగ్గించారు. కౌళ్ళు రద్దు చేయడం నిషేధించారు. కౌలుదార్ల ధరావత్తులు తిరిగి యిప్పించారు. వడ్డీలపై పరిమితులు విధించారు. ఆ విధంగా భూస్వాములు ఆర్థిక పెత్తనాన్ని కూల ద్రోశారు.

రైతాంగ ఉద్యమం బ్రహ్మాండమైన ఊపుతో విజృంభిస్తుండటంతో భూస్వాములు తమ అధికారాన్ని నిలబెట్టుకొనుటకు సాయుధ మూకలను ప్రజల పైకి ఉసికొల్పారు. వీటిని త్రిప్పికొట్టుటకు రైతాంగం తమ స్వంత సాయుధ దళాలను ఏర్పాటు చేసుకున్నాయి. 'గ్రామ రక్షక దళాలు', 'ఈటెల దళాలను' ఏర్పరుచుకున్నారు. భూస్వాముల సాయుధ బలగాలు విజృంభిస్తున్న రైతాంగ పోరాటం, వాటి సాయుధ బలగాల ముందు తలవొంచక తప్పలేదు.

అదే విధంగా గ్రామీణ ప్రాంతాలలో కౌంటీ మెజిస్ట్రేట్ అతని అమీనాల రాజకీయ అధికారాలను మెజిస్ట్రేటు, విప్లవ ప్రజా సంఘాల ప్రతినిధులతో కూడిన సంయుక్త కౌన్సిల్ ద్వారా అదుపు చేశారు. మామూళ్ళ వసూళ్ళను అరికట్టారు. జూదాన్ని అరికట్టారు. నల్లమందు వాడకాన్ని కట్టడి చేశారు. దొంగతనాలను నిర్మూలించారు. కాపుసారాను, పేకాటలను నిషేధించారు. సమాజాభివృద్ధికి హాని కలిగించే అనేక దుర్లక్షణాలను నిషేధించారు.

భూస్వాముల సొత్తుగా వున్న విద్యను భూస్వాముల అధికారం కూలద్రోయబడిన వెంటనే పాఠశాలలు నెలకొల్పి రైతుల అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రజల చైతన్యాన్ని పెంచుటకు విద్యావ్యాప్తి కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఆ విధంగా వారి సాంస్కృతిక స్థాయిని పెంచుటకు కృషి చేశారు.

వ్యాపారుల దోపిడీ నుండి రైతులను కాపాడుటకు సహకార ఉద్యమాన్ని నడిపారు. రోడ్లు నిర్మించుకున్నారు. కరకట్టలు బాగుచేసుకున్నారు.

కుల పెద్దల పెత్తనానికి, మతాధికారుల పెత్తనానికి, భార్యలపై భర్తల పెత్తనాన్ని తుదముట్టించుటకు కూడా రైతు సంఘాలు కృషి చేశాయి. కుల పెత్తనానికి, మతాధికారానికి, పురుషాధిక్యతకు వెన్నెముక భూస్వాముల రాజకీయ అధికారమే గనుక వారి రాజకీయ అధికారం కూలద్రోయబడటంతో ఈ పెత్తనాలకు కూడా అడ్డుకట్టలు పడ్డాయి. తన పరిశీలనలో వీటిపై మావో యిలా పేర్కొన్నాడు. *"ఒక్క మాటలో చెప్పాలంటే రైతు బలం పెరుగుతున్న కొద్దీ భూస్వామ్య పితృస్వామిక వ్యవస్థ, దాని భావజాలమూ మొత్తంగా అల్లలాడిపోతున్నాయి. అయితే ప్రస్తుతం రైతులు భూస్వాముల రాజకీయ అధికారాన్ని కూలదోయడం ప్రధానంగా పెట్టుకున్నారు. అది పూర్తిగా నిర్మూలమైన చోట, మిగతా మూడు రంగాల పైన - వంశం, దేవుళ్ళు, పురుషుల పెత్తనం అనే మూడింటిపైనా వారు గట్టిగా దాడి సాగిస్తున్నారు. అయితే, అటువంటి దాడులు యిప్పుడిప్పుడే ప్రారంభమయ్యాయి. రైతులు ఆర్థికరంగంలో ఆర్థిక సంపూర్ణ విజయం సాధించే వరకూ పై మూడు అధికారాలు పూర్తిగా కూలదోయబడవు. అందుచేత, భూస్వాముల అధికారం యావత్తూ కూలద్రోయడానికి, రాజకీయ పోరాటంలో ఘనమైన కృషి చేసే లాగ రైతులను ముందుకు నడిపించడమే మన ప్రస్తుత కర్తవ్యం. ఆర్థిక పోరాటం తక్షణం ప్రారంభిస్తే తప్ప పేద రైతుల భూమి సమస్య, ఇతర ఆర్థిక సమస్యలు మౌలికంగా పరిష్కారం కావు. ఇంక వంశ వ్యవస్థ, మూఢనమ్మకాలు, స్త్రీ, పురుషుల మధ్య అసమానత యివి రాజకీయ ఆర్థిక పోరాటాలలో సాధించే విజయాల వల్ల సహజంగా రద్దవుతాయి. సరైన సమయం రాకముందే బలవతంగా వీటిని తుడిచి పెట్టడానికి అతిగా పాటుపడితే, స్థానిక నిరంకుశులు, దుష్ట పెత్తందార్లూ దానిని సాకుగా తీసుకుని విప్లవ ప్రతీఘాతుక ప్రచారం మొదలు పెడుతారు".*

హునాన్ రాష్ట్రంలో సాగిన బ్రహ్మాండమైన రైతు ఉద్యమం భావి చైనా విప్లవోద్యమాభివృద్ధికి బాటలు వేసింది. భూస్వామ్య సాయుధ బలగాలను ప్రతిఘటించుటకు నిర్మితమైన సాయుధ దళాలు భవిష్యత్ లో ఏర్పడిన ఎర్రసైన్య నిర్మాణానికి బీజరూపంలో ఏర్పడ్డవేనని నిరూపించింది. ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా జరిగిన ఈ పోరాటం వర్గపోరాటంలో భాగంగా సాగింది. గ్రామీణ ప్రాంతాలలో విప్లవ ప్రభుత్వ ఏర్పాటు అవసరాన్ని, దాని సాయుధ బలగాల ఆవశ్యకతను నొక్కి చెప్పింది. రైతాంగం అద్భుతాలను సృష్టించగల సామర్థ్యం కలవారని నిరూపించింది. సమాజంలో ఏలాంటి గుర్తింపులేని అలగాజనం అధికారాన్ని చేపట్టిన తీరును హునాన్ రైతాంగ పోరాటం విశదం చేస్తుంది. చైనా విప్లవం విజయవంతమయి 50 సం.లు నిండుతున్న ఈ తరుణంలో ఇంతటి ప్రాముఖ్యత గల హునాన్ రైతాంగ పోరాటానుభవాలను భారత విప్లవోద్యమానికి అన్వయింపు చేసుకోవడం ఎంతైనా అవసరం. **- వై. సాంబశివరావు, తే.1-10-1999**

## బకాయి ఉన్న నాలుగు నెలల జీతాలు చెల్లించాలని ధర్నా




ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ డ్రైవర్లు, ఇతర సిబ్బందికి గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న బకాయి జీతాలు వెంటనే చెల్లించాలనీ, డిప్యూటేషన్ డ్రైవర్లకు ప్రమోషన్ ఇవ్వాలనీ, ఇన్సూరెన్స్, రోడ్‌టాక్స్ కట్టాలనీ, 17 నెలల ఎరియర్స్ బకాయిలు వెంటనే చెల్లించాలనీ, తదితర సమస్యల పరిష్కారానికై ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఐ.ఎఫ్.టి.యు.కి అనుబంధంగా కొత్తగా ఏర్పడిన ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో తే.07-10-2020 ధర్నా చేసారు. ఈ ధర్నాలో ఐ.ఎఫ్.టియ.యు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావుతోపాటు ఇతర జిల్లా నాయకులు, మున్సిపల్ డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రక్క చిరు వ్యాపారులకు ఉపాధి కల్పించాలని వినతి



కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కరోనా కష్టకాలంలో ఫుట్‌పాత్ మీద చిరువ్యాపారాలు చేసుకునే తోపుడు బళ్ల వ్యాపారులను తొలగించడంతో సుమారు 60 మంది జీవనోపాధి కోల్పోయారు. ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం వీరికి ఎటువంటి సహాయం చేయలేదు. తక్షణం వీరికి ప్రభుత్వ ఆస్పత్రి వద్ద వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని, డిమాండ్ చేస్తూ హాకర్స్ & వెండర్స్ అసోసియేషన్ నాయకత్వంలో తే.3-10-2020న మున్సిపల్ కమిషనర్‌ని, 36 వ డివిజన్ కార్పొరేటర్‌ని కలిసి వినతిపత్రం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు, బోయి చిన్నారెడ్డి, రాంబాబురెడ్డి, నాగబాబు, మోహన్, తలుపులమ్మ, విజయ మరియు పలువురు ఫుట్‌పాత్ చిల్లర వర్తకులు పాల్గొన్నారు.

## సాధారణంగా జీవించడానికి, కష్టించి పోరాడటానికి పట్టుదల చూపండి! ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించండి!! – మావో

మన పార్టీ తప్పులు దిద్దుకునే వుద్యమాన్ని ప్రారంభించబోతోంది. ఇది పార్టీ లోపల వైరుధ్యాలను విమర్శ – ఆత్మ విమర్శ ద్వారా పరిష్కరించుకొనే మార్గం. అలాగే పార్టీకి ప్రజలకూ మధ్యనున్న వైరుధ్యాలను కూడా పరిష్కరించుకునే పద్ధతి. ఈసారి ఈ వుద్యమం మూడు చెడు శైలులైన 'పెత్తందారీ విధానం, ఒంటెత్తు వాదం, స్వీయాత్మక వాదాల' కు వ్యతిరేకంగా ఎక్కుబెట్టబడుతుంది. ఈ తప్పులు దిద్దుకునే వుద్యమం ద్వారా సాధారణంగా జీవించుట, కష్టించి పోరాడటం అనే మన పార్టీ సాంప్రదాయాన్నించి ముందుకు తీసుక పోవుటకు గట్టిగా కృషి చేయాలి. విప్లవంలో విజయం సాధించిన దగ్గర నుండి మన కామ్రేడ్స్ కొందరి విప్లవదీక్ష తగ్గుతూ వుంది వారి విప్లవోత్సాహం కుంచించుకు పోతూవుంది! ప్రజలకు మనస్ఫూర్తిగా సేవచేయాలనే పట్టుదల తగ్గిపోతూ వుంది. అలాగే చావుకు కూడా తెగించి శతృవుకు వ్యతిరేకంగా పోరాడాలని వారు చూపిన పట్టుదల క్షీణిస్తూ వుంది. అదేసమయంలో అధికార స్థానాల కొరకు, పేరు ప్రతిష్టల కొరకు ప్రాకులాడటం జరుగుతూ వుంది. తాము ధరించే బట్టలు ఆహారాల గురించి ప్రత్యేక – శ్రద్ధ చూపుతున్నారు. జీతాల కొరకూ, ఖ్యాతి, లాభాలకొరకు పోటీపడుతున్నారు. ఇవన్నీ తప్పుడు ధోరణులు, గత సంవత్సరం కేడర్ల గ్రేడింగ్ జరిగినపుడు కొందరు ధారావాహికంగా ఏడ్చారని, భయంకరమైన దృశ్యాలు సృష్టించారనీ విన్నాను. ప్రతి మనిషికి రెండు కళ్ళుంటాయి కదూ? వాటినుండి బయటకు వచ్చే నీటిబిందువుల్నే కన్నీరంటారు. తమ కోరికలకు అనుగుణంగా గ్రేడింగ్ జరగనపుడు వాళ్ల కంటి నీళ్ళు బుగ్గలనుండి క్రిందికి కారేదాకా కారిపోతాయి.

చాంగ్–కై–షేక్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరాటకాలంలో గానీ, అమెరికా దురాక్రమణను ప్రతిఘటించి కొరియాకు సహాయం అందించిన ఉద్యమకాలంలో గానీ, వ్యవసాయ సంస్కరణలు అమలుజరపిన కాలంలో గానీ, విప్లవ ప్రతీఘాతకులను అణిచినప్పుడుగానీ, సోషలిస్టు నిర్మాణం కొరకు వుద్యమ నిర్మాణం సాగించుతూ ఉన్న కాలంలో గానీ ఒక్క కన్నీటి బొట్టు కూడా కార్చలేదు. అయితే తమ వ్యక్తి గత ప్రయోజనాలు దెబ్బతిన్నపుడు మాత్రం నదీ ప్రవాహంలా కన్నీరు కారడం ప్రారంభమైంది. కొందరు మూడు రోజులదాకా తిండ్లు కూడా మాని వేశారని విన్నాను. మూడు రోజులు తిండి తినకపోతే ఫర్వాలేదుగానీ అదే మరీ పెరిగి వారం దాకా అయితే మాత్రం ప్రమాదమని చెప్పదల చాను. క్లుప్తంగా చెప్పాలంటే కీర్తి ప్రతిష్టల కోసం ఉన్నత పదవుల కోసం పోటీపడే ధోరణి తలెత్తింది. జీతాలను, తిండి, బట్ట, సౌఖ్యాలను యితరులతో పోల్చిచూచుకునే ధోరణి తలెత్తింది. ఒకరి వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం నిరాహారదీక్ష చేయుడం, కన్నీరు కార్చడం ప్రజల్లో వుండే వైరుధ్యాలుగా మనం భావించవచ్చు. లిన్ చుంగ్ రాత్రులందు పారిపోతాడు అనే ఒక నాటక సన్నివేశంలో ఒక పంక్తి యిలా రాసి వుంటుంది. *"హృదయం బ్రద్దలు కానిదే మనిషి అంత తేలికగా కన్నీరు కార్చడు".* ఇపుడు కొంతమంది మన పురుష కామ్రేడ్స్ గురించి (బహుశా మహిళా కామ్రేడ్సకూడా) తమ పని కేటాయింపుల సమస్య వచ్చేదాకా కన్నీరు కార్చడం లేదని చెప్పవచ్చు. అలాంటి ప్రవర్తన కూడా తప్పకుండా మార్చుకోవాలి. అలా మార్చుకోవలసిన పనిలేదా? అంత తేలికగా కన్నీరు కార్చటం అంత మంచిదికాదు. అయితే ఒకరి హృదయం పగిలేదెప్పుడు? కార్మికవర్గం యొక్క, శ్రామిక జనావళి యొక్క గమ్యం ప్రమాదంలో పడ్డపుడు కొన్ని కన్నీటిబొట్లు కార్చవచ్చు. నీకు ఏ హోదా యిచ్చినా, నిన్ను తప్పుగా అంచనా కట్టినప్పటికీ, ఆ హోదాను నీవు స్వీకరించాలి. నీ కన్నీరు బయటకు రానీయ వద్దు లోపలే వుండనివ్వు. ఈ ప్రపంచంలో పక్షపాతంతో కూడినది ఎంతో వుంది. నీవు పక్షపాతంతో అంచనా వేయబడికూడా వుండవచ్చు. అయినప్పటికీ నీవు దానిపై గడబిడ చేయాల్సిన పనిలేదు. ఎందువల్లనంటే హోదా సమస్య అంత ప్రాముఖ్యమైంది కాదు. నీకు తినడానికి తిండి లభించినంత వరకూ ప్రశాంతంగా వుండవచ్చు. మనదొక విప్లవపార్టీ. అందువల్ల ఎవర్నీ తిండిలేక పస్తులుండి చావనీయకూడదు అనేది మన సూత్రంగా పెట్టుకుందాం. పస్తులుండి చచ్చే పరిస్థితి రానంత వరకూ విప్లవ పనిచేస్తూ వుండాలి. తమ పనిలో నిమగ్నమయి వుండాలి. ఇప్పటినుండి పదివేల సంవత్సరాల తర్వాత కూడా ప్రజలు కష్టించే పనిచేయాలి. ఒక కమ్యూనిస్టు కష్టించి పనిచేయాలి. హృదయపూర్వకంగా ప్రజలకు సేవచేయాలి. అంతేగాని అర్ధ మనస్సుతోగాని, పట్టిపట్టనట్లుగాని సేవచేయ కూడదు. తమ విప్లవదీక్ష సడలుతున్న వాళ్ళు ఈ తప్పులు దిద్దుకునే ఉద్యమం నుండి తమ పట్టుదలను పునరుద్ధరించుకోవాలి.

మనం తుదిశ్వాసవరకూ విప్లవయుద్ధాలు సాగించే కాలంలో ఎలాంటి చురుకుదనం, విప్లవోత్సాహం, చావును కూడా ధిక్కరించే పట్టుదలను ప్రదర్శించామో అలాంటి పట్టుదలను కొనసాగించాలి. చావును ధిక్కరించే పట్టుదల అంటే ఏమిటి? *వాటర్ మార్జిన్* అనే నవలలో చావును కూడా ధిక్కరించే మూడవసోదరుడు షి. సూ. అనే పాత్ర వుంది. అతను ప్రదర్శించిన పట్టుదల కూడా సరిగ్గా మన మనస్సులో వున్న లాంటిదే. సరిగ్గా అతని లాంటి పట్టుదలతోనే మనం గతంలో విప్లవాన్ని సాగించాం. మానవుడికి వుండేది ఒకసారి జీవితం మాత్రమే. అతడు పరిస్థితులను బట్టి అరవై, డెబ్బై, ఎనభై లేదా తొంభై సంవత్సరాలు జీవిస్తుంటాడు. చివరిగా నీవు బ్రతికున్నంతకాలం చేయగలిగిన మేరకు పనిచేయాలి. ఆ పనిని విప్లవోత్సాహంతో, చావును ధిక్కరించే పట్టుదలతో చేయాలి. కొంతమంది కామ్రేడ్స్‌కు ఈ వుత్సాహంగాని, పట్టుదలగాని కొరవడింది. వాళ్ళు ప్రగతిని సాధించడం మానివేశారు. ఇది మొత్తం పరిస్థితి యొక్క స్వభావంకాదు. వీరిని ఎడ్యుకేట్ చేసుకోవాలి.

పార్టీ యావత్తూ రాజకీయ, సైద్ధాంతిక పనిని పటిష్ట మొనర్చాలి. ఈ రోజు కాన్ఫరెన్సులో వున్న వాళ్ళలో చాలామంది సైన్యం నుండి వచ్చిన వాళ్ళున్నారు. సైన్యంలో పరిస్థితులెలా వున్నాయి? యుద్ధకాలంలో వుండే రాజకీయ పనికి, శాంతికాలంలో వుండే రాజకీయ పనికి మధ్య కొంత వ్యత్యాసం లేదా? యుద్ధ సమయంలో తప్పకుండా ప్రజల్తో సన్నిహిత సంబంధాలుంచుకోవాలి. ఆఫీసర్లు సైనికుల్తోనూ, సైన్యం ప్రజలతోనూ మమేకం కావాల్సివుంటుంది. అలాంటి తరుణంలో మనం కొన్ని లోపాలు చేసినా ప్రజలు మనలను క్షమిస్తారు. ప్రస్తుతం శాంతికాలం. పోరాడటానికి యుద్ధ కార్యకలాపాలు లేవు. మనము చేయాల్సినదంతా శిక్షణ పొందడం మాత్రమే. ఇటువంటి సమయాల్లో మనము ప్రజలతో సన్నిహిత సంబంధాలుంచుకొనకపోతే వాళ్ళు మన లోపాలను క్షమించడం కష్టం. మనము మిలటరీ హోదాల పద్ధతిని ప్రవేశపెట్టుకున్నా, యితర పద్ధతులు ప్రవేశపెట్టుకున్నా వున్నత శ్రేణిలో వున్నవారు తమ క్రిందిస్థాయి వాళ్ళతో, కేడర్లు సైనికులతో కలిసిమెలిసి వుండాలి. పైస్థాయికి చెందిన వారిని క్రిందిస్థాయి వాళ్ళు విమర్శించడాన్ని అనుమతించాలి. సామాన్య సైనికులు కేడర్లను విమర్శించుటకు అనుమతించాలి. ఉదాహరణకు విమర్శించే అవకాశం కల్పించే నిమిత్తం ఒక పార్టీ కాన్ఫరెన్సు ఏర్పరచ వచ్చు. "మూడు చెడుగులకు" వ్యతిరేకంగా ఉద్యమాన్ని సాగించినపుడు కామ్రేడ్ చెన్ యూ సరిగా ఇలా చెప్పాడు. *అనేక సంవత్సరాలుగా మనం ఆజ్ఞలు జారీచేస్తూ వస్తున్నాం. మంచిదే. కొంతసేపు, లేదా వారం రోజులపాటు క్రిందిస్థాయి కామ్రేడ్స్‌ను మనల్ని విమర్శించ నివ్వడం తప్పా?* అతని ఉద్దేశ్యం అదిసరైందేనని మాత్రమే. నేను అతని భావాలతో అంగీకరిస్తున్నాను. ఒక

(తరువాయి 8వ పేజీలో)

# అప్పుల ఊబిలో ఆంధ్రప్రదేశ్ - కేంద్రం మొండిచెయ్యి!

- గాదె దివాకర్

2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన సందర్భంగా తెలంగాణ, మిగిలిన ఆంధ్రప్రదేశ్‌లు అప్పులు పంచుకున్నాయి.

రాష్ట్రానికి రాజధాని లేదు. మహానగరాలు లేవు. అసమాన అభివృద్ధితో కూడిన నాలుగు కోట్ల జనాభా, 13 జిల్లాలు మిగిలాయి. తగిన వర్షపాతం ఉన్నా నీటిని వినియోగించుకోలేక వెనుకబడి వలస జీవనంపై ఆధారపడిన ప్రాంతంగా ఉన్నది. రాయలసీమ అత్యల్ప వర్షపాతంతో కరువు కాటకాల నిలయంగా ఉన్నది. విభజన సందర్భంగా పార్లమెంటు సాక్షిగా ఈ ప్రాంతాలకు కలహండీ, బుందేల్‌ఖండ్ ప్రాంతాలకు ఇస్తున్న ప్యాకేజిని ప్రకటించారు. కాని అమలుచేయలేదు. విభజన కోసం ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక తరగతి హోదాని ప్రకటించారు. అనేక హామీలు ఇచ్చారు.

ఈ హామీలు అమలుచేయించు కోవడంలో వెంటనే అధికారంలోకి వచ్చిన టిడిపి పార్టీ అధినేత చంద్రబాబు విఫలమైనాడు. అంతేకాదు, ముఖ్యమంత్రిగా సకాలంలో రాజధాని నిర్మాణం చెయ్యకపోగా మహనగర నిర్మాణంపై దృష్టి పెట్టాడు. ప్రత్యేక తరహా హోదాని వదులు కొని ప్యాకేజీని ఒప్పుకొని దానిని సాదించలేకపోయాడు. చిత్రాలతో కాలం గడిపాడు. రైతుల నుండి సేకరించిన భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించి కుంభకోణాల నిలయంగా మార్చాడు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చెయ్యలేదు. రాష్ట్రాన్ని మరింత అప్పుల పాలుచేసాడు. రాజకీయ పిరాయింపులు ప్రోత్సహించాడు. ల్యాండ్ బ్యాంకు పేరిట లక్షల ఎకరాలు సేకరించి బడా కార్పొరేట్ శక్తులకు సహకరించాడు. భూమిలేని పేదలకు సెంటు భూమి కూడా ఇవ్వలేదు.

2019లో వైఎస్సార్ సిపి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. వచ్చిన సంవత్సరంలోనే ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కున్నది. ఇసుక విధానంలో జాప్యం, నవరత్నాలకు ప్రాధాన్యత పేరిట ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలకు తిలోదకాలు ఇచ్చారు. దీని ఫలితంగానే ఇరిగేషన్, గ్రామీణాభివృద్ధికి, ఆర్&బి కి బడ్జెట్‌లో కోత విధించారు. రాష్ట్ర రాబడి రాక, కేంద్ర సహకారం లభించక వివిధ శాఖలకు చేసిన కేటాయింపుల నుంచి రూ48,000 కోట్లు నిధులు కోత విధించారు. పైగా భారీగా అప్పులు చేసింది.

ఇదంతా కరోనా ప్రభావం వల్ల కాదు. కరోనా వ్యాప్తికి ముందే రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నది. గ్రామపంచాయతీ ఎన్నికల దృష్టితో పెరుగుతున్న కరోనాని గమనించలేదు. 2020-21 వార్షిక బడ్జెట్ సమావేశాలు జరపకుండా ఓట్ ఆన్ ఎకౌంట్ విధానానికి వెళ్లింది. మార్చి మూడవవారంలో కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా లాక్‌డౌన్ ప్రకటించింది. దీనితో ప్రజా జీవితం, రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి దిగజారింది. వలస కూలీలు బజారున పడ్డారు.

**2020-21 రాష్ట్ర బడ్జెట్ :** కోవిడ్-19 కారణంగా కేంద్రం మార్చి మూడవ వారం నుంచి 76 రోజులు దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ ప్రకటించింది. దీనితో ప్రజా జీవితం అతలాకుతలం అయింది, ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితులు త్వరగా కోలుకోలేని స్థితిలోకి నెట్టబడ్డాయి. ఈ స్థితి నుండి ప్రజలను, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన సహకారాన్ని ఇవ్వలేదు. పైగా బడా కంపెనీలకు బారీస్థాయిలో లక్షల కోట్ల రూ॥ల ఉద్దీపనలు ప్రకటించారు. ఈ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం వార్షిక సమావేశాలు జూన్ నెలలో కేవలం రెండు రోజులలో ముగించి ఫైనాన్స్ బిల్లుకి ఆమోదం తీసుకొన్నారు.

ఈ బడ్జెట్ 2020-21 సంవత్సరానికి సంబంధించినది. దీనిలో లెక్కల జిమ్మిక్కులు తప్ప వాస్తవిక పరిస్థితి ప్రజల ముందు పెట్టలేదు " రాని ఆదాయం - చేయలేని ఖర్చులు చూపే " బడ్జెట్‌గా కనబడుతోంది. ఈ బడ్జెట్‌లో అప్పు పరిమితి రూ॥ 48,290 కోట్లుగా పెర్కొన్నారు. కేంద్ర సహాయంపై ఎక్కువగా ఆశలు పెట్టుకొన్నారు. పన్నుల రాబడిని ఎక్కువగా ఆశలు పెంచుకొన్నారు. దీనికి విరుద్ధంగా రాబడులు కనబడుతోంది.

**గడచిన ఐదునెలల్లో రాబడులు :** ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు రాష్ట్ర ఖజానాకు చేరిన ఆదాయం రూ॥ 84,500 కోట్లు. ఇవి రావడానికి ప్రభుత్వం మద్యం షాపులు తెరచి ధరలు పెంచి మూడుసార్లు పన్నులు పెంచారు. అలాగే విద్యుత్, పెట్రోలు, డీజిల్, గ్యాస్, సిమెంట్, ఇసుకలపై 16సార్లు పన్నులు వేసినా మద్యం ద్వారా తప్ప మిగతా వాటినుంచి ఆశించిన స్థాయిలో ఆదాయం చేరలేదు. ఒక్క మద్యం నుంచి 12నెలలకు రూ॥ 7,900 కోట్లు టార్గెట్ పెట్టుకొంటే గత నాలుగు నెలల్లో రూ॥ 2,974 కోట్లు వచ్చింది.

వచ్చిన రాష్ట్ర ఆదాయంలో అప్పుల 55 శాతం ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయి. వచ్చిన రాబడి రూ॥ 84,500 కోట్లలో గత ఐదు నెలల్లో చేసిన అప్పులు రూ॥ 47,131కోట్లు. మరోవైపు చూస్తే ఇది వార్షిక అప్పు పరిధిలో ఐదు నెలలకే 97% వాడినట్లైంది. మిగతా 7 నెలలకు ఏ ప్రాతిపదికన అప్పు చేస్తారు అనేది కీలక సమస్య.

ప్రభుత్వం తన ఆదాయం పెంచు కోవడానికి నాలుగు మార్గాలు ఉన్నాయి. అవి ఒకటి పన్నులు పెంచడం, రెండు అప్పులు చేయడం, మూడు ప్రభుత్వ ఆస్తులు అమ్మడం, నాలుగు కేంద్ర గ్రాంట్‌పై ఆదారపడటం. అయితే ఈ నాలుగు అవకాశాలు పరిశీలిస్తే పరిస్థితి ఆశాజనకంగా లేదని కనబడుతోంది.

ఒకటి - పన్నులు ఇంకా పెంచితే ప్రజలనుండి నిరసన ఎదర్కోవలసి ఉంటుంది. పన్నుల రాబడి విస్తృతి పెరగాలి. సరుకుల ఉత్పత్తి, అమ్మకం, కొనుగోలు రవాణా అనే చక్రం వేగవంతం కావాలి. అలా కాగలిగే పరిస్థితి దగ్గరలో కనబడటం లేదు. ఇక రెండు - అప్పులు చేయడం. ఇప్పటికే వార్షిక పరిమితిని ఐదునెలల్లో 97 శాతం వాడుకున్నారు. ఇంకా అప్పు చెయ్యాలి అంటే రాని రాష్ట్ర స్థూల ఆదాయం చూపడం, అప్పు పరిమితిని పెంపుకు కేంద్రాన్ని కోరడం. ఇది అంత సాధ్యం కాదు. రాష్ట్ర స్థూల ఆదాయ లెక్కలు ఇప్పటికే మార్చారు. ఇది అనేక అనర్ధకాలకు దారి తీస్తుంది. మూడవది - ఇప్పటికే భూమి లేని పేదలకు పంచవలసిన లక్షల ఎకరాలు ఎస్ఇజెడ్‌లకు, కారిడార్లకు బడా కార్పోరేటు కంపనీలకు ఇచ్చారు. ఇంకా ఇవ్వాలని ల్యాండ్ బ్యాంకులో ఉంచారు. ఇటీవల సోలారు పవర్ ప్లాంట్ పెట్టే వారికి చాలా తక్కువ ధరకే ఐదు లక్షల ఎకరాలు ఇవ్వడానికి జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రకటించిన ఇండ్ల స్థలాలకే భూములు దొరకని పరిస్థితి. ఇక అమ్మకానికి ఏమి ఆస్తులు ఉన్నాయి. నాలుగోది - కేంద్ర ప్రభుత్వపై ఆధారపడటం. ఇప్పటికే కోవిడ్-19 కారణంగా కేంద్ర ప్రభుత్వం అప్పులతో నడుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వవలసిన రూ॥ 2.35 లక్షల కోట్లు ఇవ్వలేక అప్పులు చేసుకోండి. వడ్డీలు కట్టు కోండి అసలు తర్వాత తీర్చుతాం అంటోంది. కానీ కార్పొరేట్ వర్గాలకి మాత్రం ఉద్దీపనల పేరుతో 22 లక్షల కోట్ల రూ॥లను ప్రకటించి తన స్వామి భక్తిని చాటుకుంది.

అయితే ఆంధ్రప్రదేశ్ విభజనకు గురైన రాష్ట్రం. పార్లమెంటు సాక్షిగా ప్రత్యేక హామీలు పోందినది. అవి గత చంద్రబాబు పరిపాలనలో సాదించలేక పోయాడు. జగన్ నేను సాధిస్తానని ప్రజలకు వాగ్దానం చెసాడు. ఆ ప్రకారం విభజన హామీలు, ప్రత్యేక తరహా హోదా, రాయలసీమ, ఉత్తరాంధ్రాకు కలహండీ, బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజిలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయవలసి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం వీటిని సాధించటంలో కేంద్రపై బలమైన ప్రజావత్తిడి పెంచవలసి ఉన్నది. అలాంటి ప్రయత్నం ఏమి చేయకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ నాలుగు కాగితాలు ఓ ఇరవై డిమాండ్లు చేత పట్టుకుని దేశ ప్రధాని, ఇతర మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడు. ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజీల గురించి మాత్రం మాట్లాడటం లేదు. కేంద్రం చుట్టూ తిరిగినా రాష్ట్రానికి రావాల్సిన నిధులు కూడా రాగలిగే పరిస్థితి కనపడటం లేదు.

(తరువాయి 8వ పేజీలో)

## తిరుపతిలో ఆశ వర్కర్ల సమస్యలపై వినతి




తిరుపతిలో తే. 5-10-2020 ఆశ వర్కర్ల సమస్యలపై వి ఓ డి టి టి మరియు డిఎమ్&హెచ్ఓలను కలిసి వినతి పత్రం ఇచ్చారు. అధికారులు సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు వై.యస్ మణి, రమాదేవి, ఆశా వర్కర్స్ ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాదేవి, పర్వీన్, వాణి, భారతి, పుష్ప, పాల్గొన్నారు.

## కడపలో ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా




కడపలో స్కీమ్ వర్కర్లలో పాతుకుపోయిన సంఘాలు కల్పించిన అనేక ఆటంకాలను అధిగమించి తే.08-10-20న కడపలో ఆశా వర్కర్ల వారి సమస్యలపై ధర్నా చేసారు.

( 7 వ పేజీ తరువాయి)

**రాష్ట్ర అప్పు ఇంతకు ఎంత? :** ఈ వార్షిక బడ్జెట్ చివరకు కేంద్రం అప్పులు చేసుకోవడానికి అవకాశం ఇస్తే సమారు ఐదు లక్షల కోట్లకు పెరగవచ్చు. ఇది రాష్ట్ర స్థూల వార్షిక ఆదాయంలో 50 శాతంకి చేరుతుంది. ఇది తీర్చలేని అప్పు అంతే, మరో అప్పు దొరకని పరిస్థితి. అంతేకాదు సాధారణ ఖర్చులు చేయడానికి అవకాశంలేని స్థితి ఉంది. దీనినే దివాళ దశ అనవచ్చు. అలాంటి పరిస్థితి రాకూడదని ఎవరైనా భావిస్తారు. కానీ అధికారంలో ఉన్నవారు పరిస్థితిని గమనంలోకి తీసుకోనట్లు అయితే రాజకీయ సంక్షోభం సంభవించే పరిస్థితికి నెట్టబడటమే.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏదో రూపంలో రాష్ట్ర ప్రజలపై భారం వేస్తుంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. తాయిలాల మైకంలో పడితే తీవ్రంగా నష్టపోతాం.

( 6వ పేజీ తరువాయి )

వారంపాటు కామ్రేడ్సును మనల్ని విమర్శించనివ్వండి. విమర్శలు ప్రారంభించే ముందు కొన్ని సన్నహాలు చేయండి. అపుడు ఒక రిపోర్టు ప్రవేశ పెట్టి నీ స్వంత ఆత్మవిమర్శ కూడా బహుశా ఒకటి, రెండు, మూడు లేదా నాల్గు అంశాలకు మించకుండా చేసుకోండి. అనంతరం కామ్రేడ్స్ కొన్ని అంశాలు కల్పుతూ మరికొన్ని విమర్శలు చేస్తూ మాట్లాడనివ్వండి. ప్రజలు ధర్మచింతన కలవారు. వాళ్ళు నీకృషిని చెరిపివేయరు. కంపెనీ, ప్లటూన్ కమాండర్ కూడా తమ సైనికులకు వారిని విమర్శించే అవకాశం కల్పించాలి. ప్రతి సంవత్సరాని కొకసారి అనేక రోజులపాటు వరసగా అలాంటి సమావేశాలు ఏర్పాటుచేయడం ఎంతో మంచిది. గతంలో సైన్యంలో మేము ఈ రకమైన ప్రజాస్వామ్యం అమలుజరిపాం. మంచి ఫలితాలు లభించాయి. మిలటరీ హోదాలు తదితర పద్ధతులు ప్రవేశ పెట్టడం ద్వారా పైవాళ్ళకు, క్రింది వాళ్ళకూ, ఆఫీసర్లకూ సైనికులకూ, సైన్యానికి ప్రజలకు, సైన్యానికి స్థానిక అధికార్లకు మధ్యనుండే సన్నిహిత సంబంధాలు దెబ్బతినకుండా చూడాలి. దీనర్థం ఉన్నతశ్రేణి అధికారాల్లో వున్నవాళ్లు క్రిందిశ్రేణికి చెందిన వాళ్ళతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచు కోవాలి. ఇవి కామ్రేడ్ల సంబంధాలుగా వుండాలి. ఇది వేరే చెప్పాల్సిన పనిలేదు. కేడర్లు, సైనికులతో సన్నిహిత సంబంధా లేర్పరుచుకొని వాళ్ళతో మమేకం కావాలి. అలాగే సాయుధ బలగాలు ప్రజలతో స్థానిక పార్టీతో ప్రభుత్వ సంస్థలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించాలి.

ఆఫీసులో తమకుగల హోదాపై గానీ, వున్న స్థానం లేదా సీనియారిటీపై ఆధారపడి బ్రతకవద్దు అనే విషయాన్ని గమనంలో వుంచు కోవాలి. సీనియారిటీ గురించి చూద్దాం. మనము అనేక సంవత్సరాలుగా విప్లవం చేస్తున్నాం. మనకు వుండే రికార్డు మనకు వుంటుంది. అయినా దానిపై ఆధారపడి మనము బ్రతకకూడదు. నిజమే నీవు అనేక దశాబ్దాలుగా విప్లవంలో కృషి చేసిన వాడివే అయినా కొన్ని తెలివి తక్కువ పనులు చేస్తే బుద్ధి లేని వాగుడు వాగితే ప్రజలు నిన్ను క్షమించరు. గతంలో నీవు ఏమైనా మంచిపనులు చేసివుండవచ్చు, నీవు ఎంత వున్నత పదవులోనైనా వుండవచ్చు. అయినా ఈ రోజు నీవు మంచి చేయకపోతున్నట్లయితే, సమస్యలు సవ్యంగా పరిష్కరించకుండా ప్రజల ప్రయోజనాలకు హానిచేస్తున్నట్లయితే ప్రజలు క్షమించరు. కాబట్టి మన కామ్రేడ్స్ తన సీనియారిటీపై ఆధారపడకుండా సమస్యలను సక్రమంగా పరిష్కరించడంపై ఆధారపడాలి. ఇక్కడ మనకు కావలసింది సక్రమ పద్ధతిన సీనియారిటీకాదు. నీవు సీనియారిటీపై ఆధార పడజాలవు గనుక నీవు ఎన్నడూ అధికారివే కాదన్నట్లుగా వున్నత పదవి గురించి మర్చిపో. దీనర్థం ఏమిటంటే నీవు పెత్తందారీలాగా మాట్లాడం ఆపుచేయాలి. నిరంకుశుడుగా ప్రవర్తించకుండా నీబడాయి కట్టి బెట్టి ప్రజల్లోకి, నీకంటే క్రిందిస్థాయిలో వున్న వాళ్ళలోకి వెళ్ళి పనిచేయాలి. ఇది మన కేడర్లు ముఖ్యంగా సీనియారు కేడర్లు దృష్టిలో వుంచుకోవలసింది. సర్వసాధారణంగా క్రొత్త కేడరు అంత ఇబ్బందికరమైన వాళ్ళేమీ కాదు లేదా తక్కువ భారమయిన వాళ్లు మాత్రమే. పాత కేడర్లు క్రొత్త కేడర్లను సమాన స్థాయిలో గౌరవించాలి. అనేక అంశాల్లో పాత కేడర్లు క్రొత్తకేడర్లంత మంచి వాళ్లు కాదు. క్రొత్త కేడరునుండి నేర్చుకోవాలి.

**(మావో రచనలు 5వ వాల్యూమ్ పేజీ 436 నుండి 439 వరకు) మార్చి 1957)**

## మహిళలపై అత్యాచారాలను ఖండిస్తూ రౌండ్‌టేబుల్ సమావేశం



విజయవాడ : అత్యాచార వ్యతిరేక పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడ లో తే.8-10-20న మహిళలపై అత్యాచారాలను ముఖ్యంగా యు.పిలో మనీషా ఘటనను ఖండిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. దీనిలో మహిళా, కార్మిక, దళిత, మైనారిటీ, విద్యార్థి, హక్కుల తదితర సంఘాలు పాల్గొన్నాయి. పీ.వో.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.గంగాభవాన్ని, రాష్ట్ర సహాయ కార్యదర్శి పద్మ, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి పాల్గొన్నారు. అక్టోబర్ 10,11 తేదీలలో మండల, జిల్లా స్థాయిల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని, అక్టోబర్ 13న ర్యాలీలు, ధర్నాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది.

(9 వ పేజీ తరువాయి)

బిజెపి-ఆరెస్సెస్‌ల అడుగుల్లోనే ప్రాంతీయ పార్టీలు నడుస్తున్నాయి. మన రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి కేంద్ర ప్రభుత్వ విధానాలను అనుసరించడానికి పోటీపడ్తున్నాయి. అందుకే రాష్ట్రంలో కూడా దళితులపై, మహిళలపై రోజు రోజుకి దాడులు పెరుగుతున్నాయి. సమస్త ప్రజానీకాన్ని వంచనకు గురిచేసే విధానాలు మోసపూరితంగా అమలౌతున్నాయి. కార్పొరేటీకరణ, కాషాయీకరణ వేగంగా సమన్వయంతో అమలౌతున్నాయి.

ఈ మొత్తం పరిస్థితిని విశాల ప్రజా ఉద్యమ నిర్మాణం ద్వారా మాత్రమే అడ్డుకోగలం. మనీషా ఉదంతం మరొక్కసారి మనల్ని హెచ్చరిస్తున్నది. దేశంలో రాజ్యాంగం లేదు, మనుధర్మమే ఉందని తెలియజేస్తున్నది. అందుకే స్వేచ్ఛ, సమానత్వ, సౌభ్రాతృత్వ, ప్రజాస్వామిక, లౌకిక, గణతంత్ర, సమాఖ్య, స్వావలంబన, సామ్యవాద విలువల ప్రాతిపదికగా సమాజాన్ని నిర్మించాలనే వారందరూ ఏకం కావాల్సిన అవసరముంది. ఆ లక్ష్యాల సాధన కోసం ఉద్యమ నిర్మాణానికి పూనుకోవాల్సి ఉంది. అదే మనీషా లాంటి ఆడపిల్లల అత్యాచారాలను, హత్యలను నిలువరించ గలుగుతుంది.

**- ఎం.వెంకటేశ్వర్లు, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు**

## హథ్రాస్, బలరాంపూర్ దళిత బాలికలపై మూకుమ్మడి అత్యాచారాలకు, హత్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి!

# మనువాద గూండారాజ్‌ని నడుపుతున్న ఉత్తరప్రదేశ్ యోగి ప్రభుత్వాన్ని డిస్మిస్ చేయాలి!

## బాబ్రీ మసీదు విధ్వంసానికి మనువాద ఆరెస్సెస్–బిజెపిలు కారణం కాదని ఇచ్చిన తీర్పును వ్యతిరేకించండి!

ఉత్తరప్రదేశ్‌లోని హథ్రాస్ జిల్లా బుల్‌గార్హి గ్రామానికి చెందిన దళిత బాలిక మనీషాను ఠాకూర్ కులానికి చెందిన నలుగురు యువకులు అపహరించి అత్యంత క్రూరంగా లైంగిక దాడికి పాల్పడ్డారు. అంతేగాక మనీషా నాలుక తెగ్గోసారు. వెన్నుపూస విరగ్గొట్టారు. ఒళ్ళంతా నుజ్జు నుజ్జు చేసారు. తీవ్ర రక్తస్రావంతో విలవిలలాడతున్న మనీషాను తీసుకొని పోలీసు స్టేషన్‌కు వెళితే పోలీసులు పట్టించుకోలేదు. కేసు నమోదు చేయలేదు. పరిమితమైన సౌకర్యాలున్న స్థానిక ప్రభుతాసుపత్రిలో జాయిన్ చేసి పోలీసులు చేతులు దులుపుకున్నారు. దళిత సంఘాల ఆందోళనతో నిందితులను అరెస్టు చేస్తే, ఆధిపత్యకుల ఠాకూర్లు వాళ్ళను విడుదల చేయాలని కౌంటర్ ఆందోళనలు చేసారు. పోలీసులు చోద్యం చూసారు. ఈలోగా దళిత బాలిక మనీషా పరిస్థితి విషమించి ప్రాణాపాయ స్థితికి చేరుకుంది. చివరిదశలో ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించారు. ఠాకూర్లతో నిండివున్న అధికార యంత్రాంగమంతా ఠాకూర్లయిన నిందితులకు అండగా నిల్చింది. జిల్లా మెజిస్ట్రేట్ (కలెక్టర్), ఎస్.పి స్థాయి నుంచి అధికారులందరూ గ్యాంగ్‌రేప్‌కు గురైన దళిత బాలికను నిర్దాక్షిణ్యంగా వదిలేసారు. మెడికల్ రిపోర్టుని తారుమారు చేసారు. అత్యాచారం జరగలేదని చెప్పించారు. దానిని కప్పిపుచ్చడానికి సాంప్రదాయాలకు విరుద్ధంగా, బాలిక కుటుంబీకులను, గ్రామస్థులను బంధించి రాత్రి గం॥ 2.30ల సమయంలో పూడ్చిపెట్టాల్సిన బాలికను పోలీసులే దహనం చేసారు. బాధిత కుటుంబాన్ని, గ్రామాన్ని పరామర్శించడానికి వీల్లేదంటూ యోగి ప్రభుత్వం ఊరి చుట్టూ బారికేడ్లు నిర్మించి దిగ్బంధనం చేసింది. రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను, విలేకరులను ఎవ్వరిని గ్రామంలోకి అనుమతించడం లేదు. ఎస్.పి, కలెక్టర్ తదితరులు బాధిత కుటుంబాన్ని కేసు ఉపసంహరించుకోమని బెదిరిస్తున్నారు. మనీషా ఇంట్లోకి చొరబడి తలుపులు పగలగొట్టి ఇంట్లోని కాగితాలను లాక్కుపోయారు. ముఖ్యమంత్రి మనువాద యోగీ ఠాకూర్లకి దుందుడుతనం ఎక్కువని కనుక ఇటువంటివి జరగడం సహజమని ప్రకటించి తన మనుధర్మనీతి చాటాడు. అంతేగాక తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ కుట్ర జరుగతోందని ప్రకటించి దేశ ప్రజలని ప్రక్కదారి పట్టించడానికి ప్రయత్నించాడు.

దేశవ్యాపితంగా ఈ దుర్మార్గ ఘటనకు వ్యతిరేకంగా ఉద్యమం నడుస్తుండగా బలరాంపూర్‌లో మరో యువతిని అత్యాచారం చేసి హత్య చేసారు. కారు రిపేరయ్యి కళ్యాణ మండపంలో సేదతీరుతున్న మరో 36 ఏళ్ళ మహిళపై మధురలో అత్యాచారానికి ఒడిగట్టారు. అత్యాచారాల, హత్యల పరంపర కొనసాగుతున్నది. ఈ నేరాలను విచారించడానికి భారత రాజ్యాంగం, చట్టాలు రూపొందించిన నిబంధనలనన్నింటిని ఉల్లంఘించారు. మనువాద ఫాసిజాన్ని అమలుచేసారు. భారత రాజ్యాంగం స్థానంలో మనుధర్మ విలువలను పూర్తిస్థాయిలో ఉనికిలోకి తెచ్చారు.

అందుకే ఈరోజు దేశంలో రాజ్యాంగం స్థానంలో మనుధర్మం, ప్రజాస్వామ్యం స్థానంలో నియంతృత్వం అమలౌతుందని గ్రహించాలి. మనుధర్మం ప్రకారం ఆధిపత్య కులాలవాళ్ళు దళిత బహుజన స్త్రీలను అత్యాచారాలు చేయవచ్చు. హత్యలు చేయవచ్చు. సాక్ష్యాలు మాఫీ చేయవచ్చు. ఈ అవగాహనతోనే యుపిలో గూండారాజ్ నడుస్తున్నది. దానిని సకల వ్యవస్థలు ఆమోదిస్తున్నాయి. కాబట్టే మీడియాకి ఇది వార్త కాలేదు. సభ్య సమాజంలో స్పందన లేదు. అందుకే ఈ హేయమైన నేరాలకు కారణమైన మూలాలను మార్చే ఉద్యమ నిర్మాణం జరగాలి.

ఈ నేపథ్యంలోనే అదే యుపిలోని అయోధ్యలో 1992 డిసెంబర్ 6న లక్షలాది మందిని ఒక పథకం ప్రకారం సమీకరించి ఆరెస్సెస్, బిజెపి, విహెచ్‌పి, శివసేన, భజరంగదళ్ తదితర సంస్థలు బాబ్రీ మసీదుని కూలగొట్టాయి. ఈ విషయాన్ని ఆనాడు కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ లిబర్హాన్ కమీషన్ ఆధారాలతో నిర్ధారించింది. విధ్వంస దృశ్యాలను ప్రపంచమంతా కళ్ళారా చూసింది. బిజెపి తదితర హిందూ మతోన్మాద సంస్థల నాయకులు కూల్చివేతలో పాలుపంచుకున్నామని చాటుకున్నారు. కానీ లక్నోలోని సిబిఐ ప్రత్యేక కోర్టు ఈ వాస్తవాలనన్నింటికీ విరుద్ధంగా ఆశ్చర్యకరంగా కుట్ర చేసారనడానికి సాక్ష్యాలు లేవనే పేరిట కేసు కొట్టివేసింది. సుప్రీంకోర్టు బాబ్రీ మసీదు స్థలాన్ని రామాలయ నిర్మాణ ట్రస్టుకు అప్పగించడానికి ఇప్పటికే తీర్పు ఇచ్చిఉంది. ఆ దారిలోనే ఈ తీర్పు కూడా నడిచింది. భారత ప్రధానమంత్రి సమక్షంలో రామాలయ నిర్మాణానికి భూమిపూజ కూడా నిర్వహించారు. హిందుత్వ పాలకుల అభిప్రాయాలకు అనుగుణంగా తీర్పులు పదవీ విరమణ సమయంలో ఇవ్వడం ఆనవాయితీగా ఉంది. వ్యవసాయ బిల్లులను, కార్మిక కోడ్‌లను చట్టాలుగా మార్చారు. దేశభక్తి, జాతీయత ముసుగులో ప్రజల్లో మతకలహాలను, కులోన్మాద దాడులను ప్రోత్సహిస్తూ ప్రజల మనోభావాలను దారిమళ్ళిస్తున్నారు. ప్రజావ్యతిరేక బిల్లునన్నింటిని ఆమోదిస్తూ పోతున్నారు.

భారత ప్రజాస్వామ్యానికి మూలస్థంభాలుగా ఇప్పటివరకు గొప్పగా చెప్పుకుంటూ వస్తున్న నాలుగు వ్యవస్థలు భారత రాజ్యాంగాన్ని అనుసరించడం లేదు. పరిపాలనావ్యవస్థ, న్యాయవ్యవస్థ, శాసనవ్యవస్థలైన పార్లమెంట్, అసెంబ్లీలు, మీడియా ఈ నాలుగూ పోటీపడి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక చట్టాలను, ధ్వంసం చేయటానికి పూనుకుంటున్నాయి. వాటిస్థానంలో మనుధర్మాన్ని పూర్తిస్థాయిలో రాజ్యాంగంగా మార్చడానికి అన్నివిధాలా ప్రయత్నిస్తున్నాయి. అందుకే మోడీ, యోగీ ప్రభుత్వాలు దళితులపై అత్యాచారాలను, దాడులను చూసే కోణం మారింది. కోర్టులు తీర్పులిచ్చే తీరూ మారింది.

అంతేకాదు, ప్రజావ్యతిరేక ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే మేధావులను, ప్రజాస్వామికవాదులను, లాయర్లను, రచయితలను, ప్రొఫెసర్లను, కళాకారులను ఉపా, జాతీయ భద్రతా చట్టం లాంటి క్రూర చట్టాలను ప్రయోగించి తప్పుడు కేసుల్లో ఇరికించి జైళ్ళలో నిర్భంధిస్తున్నంది. అదే సందర్భంలో దళితులపై, మహిళలపై, మైనారిటీలపై, ఆదివాసీలపై, బహుజనులపై, కార్మికులపై, రైతులపై, నిరుద్యోగులపై, విద్యార్థులపై తదితర ప్రజా సమూహాలపై అత్యాచారాలు, హత్యలను ప్రయోగిస్తున్న వారిని స్వేచ్ఛగా వదిలేస్తున్నది. చట్టం ముందు అందరూ సమానులేనన్న స్ఫూర్తిని వదిలేసింది. రెండు రకాల న్యాయం అదే మనుధర్మ న్యాయం అమలుచేస్తున్నది. ఆ క్రమంలోనే మనీషాపైగాని, ఇతర అనేకమంది బాలికలపై, మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరుగుతున్నాయి. ఆ పరంపర యథేచ్ఛగా నిరాటంకంగా కొనసాగుతున్నది.

పీడిత ప్రజలు, శ్రామిక ప్రజలు ప్రాణత్యాగాలతో కూడిన సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కుల నన్నింటిని, మనువాద పాలకులు హరించివేస్తున్నారు. ఈ పాలనకు ఒక లక్ష్యం ఉంది. ప్రజల ఆస్తులను, ప్రభుత్వ ఆస్తులను పూర్తిగా విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు, భూస్వామ్యవర్గాలకు అప్పగించడమే వారి పని. అందుకే కరోనా కాలంలో కూడా అంబానీ ఆస్తులు 34 శాతం పెరిగాయని గణంకాలు తెలుపుతున్నాయి. దేశ ఆర్థిక వృద్ధిరేటు మైనస్ 24 శాతానికి పడిపోయిందని తెలుపుతున్నాయి. ఈ మతోన్మాద, కులోన్మాద పాలన లక్ష్యం నయా జమిందారీలను, నయా పీష్వాలను తయారు చేయడమే. వీటిని మనం గమనంలోకి తీసుకోవాలి. ( మిగతాది 8వ పేజీలో )

# పైలా చంద్రమ్మ గారితో సుదీర్ఘ రాజకీయ, నిర్మాణ, ఉద్యమ పథంలో మరపురాని నా జ్ఞాపకాలు

## ఆమె రాజకీయ జీవితం నుండి భావి విప్లవోద్యమం అనుసరించాల్సిన మూడు రాజకీయ గుణపాఠాలు

పి.ప్రసాద్

సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ (కేంద్ర పత్రిక – రైజింగ్ న్యూడెమోక్రసీ) పార్టీ శ్రీకాకుళం జిల్లా సీనియర్ నాయకురాలు, శ్రీకాకుళం విప్లవోద్యమంలో భాగస్వామి, సుదీర్ఘ సాయుధ దళచరిత్ర, జైలు జీవితచరిత్ర గల పైలా చంద్రమ్మగారు తే.23-9-2020న రాత్రి విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ అంతిమ శ్వాస విడిచారు. ఆమె మరణవార్తని కామ్రేడ్ వంకల మాధవరావు నోరు పెకలని గొంతుతో ఏడుస్తూ అదేరాత్రి ఫోన్‌లో నాకు తెలియజేశాడు. ఆ త్యాగజీవి మృతిపట్ల అమితమైన బాధాతప్త హృదయంతో విప్లవ నివాళి అర్పిస్తున్నా. చంద్రమ్మగారి అమరత్వానికి ముకుళిత హస్తాలతో ప్రణమిస్తున్నా. చంద్రమ్మగారు అమర్ రహే!

చంద్రమ్మగారు, నేను ఒకే పార్టీకమిటీలో పన్నెండేళ్ళు కలిసి పని చేశాము. అది మా మధ్య రాజకీయ, నిర్మాణ, ఉద్యమ రంగాల్లో ప్రగాఢమైన ఆత్మీయ రాజకీయబంధాన్ని ఏర్పరిచింది. ఎన్నో విలువైన రాజకీయ, నిర్మాణ, ఉద్యమ అనుభవాలు, అనుభూతులు, జ్ఞాపకాల్ని మిగిల్చింది. నేడు చంద్రమ్మ గారు, నేను ఒకే పార్టీ నిర్మాణంలో లేకపోవడమనేది బాధాకరమైనదే. ఐతే ఆయా విప్లవ సంస్థల నిర్మాణాల సరిహద్దులకి అతీతమైన ఓ సువిశాల విప్లవతలం కూడా ఈ దేశంలో ఉంది. ఆ విప్లవతలంలో కలిసి ప్రయాణించాల్సిన చారిత్రక, రాజకీయ ఆవశ్యకత నేడు అందరి ఎదుట ఉంది. సబ్‌వేలపై మా నడక వేర్వేరు కావచ్చు, కానీ హైవేపై మాది ఒకటే గమ్యం, ఒకటే గమనం. భావి విప్లవ మహాప్రస్థానంలో మేమొకటే. స్థూలంగా మొత్తం విప్లవోద్యమానికి ఉపయోగపడే స్ఫూర్తిదాయక అంశాలు ఆమె విప్లవజీవితంలో ఉన్నాయి. వాటిని వెలుగులోకి తేవడానికి ఆమె అమరత్వం ఓ సముచిత సందర్భంగా భావిస్తున్నాను.

చంద్రమ్మ గారిని తొలిసారి కలిసి 40 ఏళ్లు నిండబోతోంది. ఆ తొలి కలయికే నా మనస్సుపై శిలాక్షరాలతో లిఖించబడ్డది. అదో మరపురాని రాజకీయ జ్ఞాపకంగా మిగిలి పోయింది.

చరిత్రాత్మకమైన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఐదవ ఏ.పి రాష్ట్ర మహాసభలు విశాఖలో 1981 మార్చి 1,2 లలో జరిగాయి. దానికి కొన్ని వారాల ముందు సందర్భమిది. నేను అప్పుటికి పి.డి.ఎస్.యుకి రాష్ట్ర అధ్యక్షుణ్ణి. విశాఖ కేంద్రంగా పని చేస్తున్న మరో పి.డి.ఎస్.యు రాష్ట్ర నేత, నాటి నా ఉద్యమ సహచరుడు కామ్రేడ్ పాపయ్య పి.డి.ఎస్.యుకు రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఆనాటి రాష్ట్ర మహాసభల సన్నాహక విధుల నిర్వాహణలో భాగంగా వాటికి కొన్ని వారాల ముందు విశాఖ వెళ్ళా. ఆ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, అజ్ఞాతనేత, విశాఖ, శ్రీకాకుళం నిర్మాణ బాధ్యతల్ని చూస్తున్న కామ్రేడ్ వై.సాంబశివరావు గారిని పాపయ్య కలిపాడు. విశాఖ జైల్‌లో చంద్రమ్మ గారిని కలవాలనే కోరికని వారి ఎదుట వ్యక్తం చేశా. ఆ కామ్రేడ్ సూచనపై చంద్రమ్మగారిని తొలిసారి కలిసే అవకాశం కలిగింది.

మహాసభల సన్నాహక పనులను పూర్తి చేసుకొని, ఆ మరునాడు జైలులోని చంద్రమ్మ గారిని కలిశాం. పాపయ్యకి అది రాజకీయ కర్తవ్యం. అది నాకు వ్యక్తిగత రాజకీయ అభిరుచి. పార్టీ డైరెక్షన్ ప్రకారం వారానికి ఒకసారి జైలుకివెళ్లి ఇంటర్వ్యూ పెట్టడం పాపయ్యకు ఓ డ్యూటీ. పాపయ్యది వృత్తిధర్మం. నాది ప్రవృత్తితత్వం. ఆరోజు వృత్తి, ప్రవృత్తిల ప్రతినిధులుగా నేను, పాపయ్యలం జైలుకి వెళ్లాం.

అప్పటివరకు చంద్రమ్మగారి గూర్చి వినడమే తప్ప ముఖాముఖిగా చూసింది లేదు. అందుకే కాబోలు, అమితాసక్తితో ఇంటర్వ్యూ గదిలో ఎదురు చూస్తున్నా. ఇంతలోనే జైలులో అల్లంత దూరం నుండి ఆమె మమ్మల్ని చూస్తూనే బిగించిన పిడికిలి ఎత్తిపట్టి మావైపు నడవ సాగారు. ఆ బిగించిన పిడికిలి దృశ్యం ఆమెలోని ఆత్మవిశ్వాసానికి ఒక ప్రతీకగా భావించి విప్లవప్రేరణ పొందా. పిడికిలెత్తి ఆనాడు ఆమె చేసిన అభివాదదృశ్యం నా మనస్సుపై చెరగని ముద్రని వేసింది. ఆమె మావద్దకి చేరుతూనే గంభీర స్వరంతో పలికిన తొలిపలుకు "లాల్ సలాం కామ్రేడ్"! అది కూడా మనస్సుని హత్తుకుంది. అది మరో చెరగని జ్ఞాపకమే.

పై రెండు అలవాట్లూ గత నలభై ఏళ్లుగా చంద్రమ్మగారి రాజకీయ జీవితంతో ముడిపడి కొనసాగుతున్నాయి. పరస్పర కలయికల సందర్భంలో ఒకవేళ మావంటి 'కామ్రేడ్స్'లో ఎవరైనా ఏదో పరాకులో ఒక్కోసారి పైన పేర్కొన్న రెండు అలవాట్ల పట్ల (ఎ-పిడికిలితో అభివాదం, బి-లాల్ సలాం కామ్రేడ్ సంబోధన) మతిమరుపుకు గురికావచ్చు. ఆమె మాత్రం నాటి నుండి నేటి వరకూ సదా పాటిస్తున్నారు. కలిసే సమయాల్లోనే కాకుండా, వీడ్కోలు సమయాలలోనూ ఆమె ఆ "అభివాదం", "లాల్ సలాం" మరిచిపోయే వారు కాదు. అది ఆమె సహజ కామ్రేడ్లీ రాజకీయ ధర్మంగా మారింది.

ఆనాటి తొలి కలయికలో నన్ను చంద్రమ్మగార్కి పాపయ్య పరిచయం చేశాడు. నా గూర్చి విన్నానని ఆమె చెప్పడం బాగా గుర్తు. ఆమె నాతో మాట్లాడింది మొదట్లో ఒకనిమిషం పరిచయ మాటలే. వీడ్కోలు సమయంలో మరో రెండు మాటలే. అరగంట ఇంటర్వ్యూ ఆసాంతం ఆ ఇద్దరి మధ్యే సాగింది. నాడు నా పని ఆమె హావభావాల్ని తదేకదృష్టితో తిలకిస్తూ రాజకీయంగా మధురానుభూతి పొందడమే.

పెళ పెళ ఉరుములూ, మెరుపులూ, పిడుగులతో ఓ జడివాన వంటి రాజ్య నిర్బంధ నీడలో పి.డి.ఎస్.యు ఐదవ రాష్ట్ర మహాసభలు స్ఫూర్తిదాయకంగా జరిగాయి. ఆ మహాసభల నిర్వాహణయే ఒక చరిత్రగా మారింది. (వాటికి మరో ఐదు నెలలలో నాలుగు దశాబ్దాలు నిండనుంది) వాటి సమీక్షే ఓ సంక్లిష్ట రాజకీయ కర్తవ్యమైనది. దానికై మళ్లీ విశాఖ వెళ్లా. చంద్రమ్మ గారిని మరోసారి కలిసే అవకాశం కలిగింది.

నిజానికి పైన పేర్కొన్న పి.డి.ఎస్.యు రాష్ట్ర మహాసభల్లో విద్యార్థి రంగం బాధ్యతల నుండి నేను రిలీవ్ అయ్యా. పార్టీ నిర్ణయం ప్రకారం త్వరలో నేను ఏలూరు వెళ్లి కార్మికరంగం బాధ్యతలను చేపట్టాల్సి ఉంది. ఐతే నాటి మహాసభల సమీక్షకై పి.డి.ఎస్.యు నూతన రాష్ట్ర కమిటీ తమ ప్రథమ సమావేశానికి మాజీ రాష్ట్ర అధ్యక్షునిగా నన్ను కూడా ఆహ్వానించింది. దానితో ఆగకుండా, నాటి పి.డి.ఎస్.యు రాష్ట్ర కమిటీ ఆమోదించిన సమీక్షని జిల్లాకమిటీలకి వివరించే పనికి నా సాయాన్ని కోరింది. కొన్ని జిల్లా కమిటీలకు హాజరయ్యా. అలుపెరగని నిర్విరామకృషితో విశాఖ పి.డి.ఎస్.యు రాష్త్ర మహాసభల నిర్వహణా కార్యభారాన్ని మోసిన నాటి నా ప్రియ మిత్రుడు పాపయ్య ఆ సభలలోనే మరోసారి రాష్త్ర ఉపాధ్యక్షునిగా ఎన్నికయ్యాడు. ఆ సభల సమీక్షని వివరించే విశాఖ పి.డి.ఎస్.యు జిల్లా కమిటీ సమావేశానికి రామాలని నన్ను పాపయ్య కోరాడు. విశాఖకి మళ్లీ వెళ్లాల్సి వచ్చింది. తిరిగి చంద్రమ్మగారిని కలిశా. ఈసారి కలయిక కూడా మరో మరపురాని అనుభవమే.

పైన పేర్కొన్న సభల సమీక్ష కోసం జరిగిన పి.డి.ఎస్.యు నూతన రాష్ట్ర కమిటీ సమావేశం వద్ద విడిగా మేం అమరజీవి పైలా వాసుదేవరావు గారితో ఒక బేటీ అయ్యాము. (సీపీఐ ఎం.ఎల్. పార్టీ రాష్ట్రకార్యదర్శిగా ఆయన పార్టీ తరపున ఆనాడు విద్యార్థి రంగం ఇన్చార్జి) విశాఖ పర్యటనలో చంద్రమ్మగారిని కలిసే పనిని పైలాగారు నాకు అప్పగించారు.

విశాఖలో మా పి.డి.ఎస్.యు పనిని ముగించుకున్న తర్వాత నాటి ఇఫ్టూ రాష్ట్ర నేత, విశాఖపట్నం కార్మికోద్యమ నిర్మాతల్లో ఒకరైన కామ్రేడ్ ఎ.రాష్ట్రపతిగారి వెంట జైలుకు వెళ్లి చంద్రమ్మ గారిని కలిశా. ఈసారి

( మిగతాది 11వ పేజీలో )

(10వ పేజీ తరువాయి)

వీక్షకునిగానో, ప్రేక్షకునిగానో కాకుండా, ఆ ఇంటర్వ్యూకి సూత్రధారిగానే వెళ్ళా. నాపై నమ్మకం ఉంచి అప్పగించిన విషయాన్ని ఆమెతో మాట్లాడాల్సి ఉంది. రాష్ట్రపతి గారు యోగక్షేమాల కబుర్లు ముగిశాక అల్లంత దూరాన నిలబడ్డారు. (అది పార్టీ డైరెక్షన్ కాబోలు) ఒక విశ్వసనీయ సమాచారాన్ని ఆరోజు ఆమెకు చేర్చగలిగాను. దానిపై ఆమె అభిప్రాయాన్ని స్వీకరించాను. (ఆనాటికి జైలు ఇంటర్వ్యూ సంభాషణలలో కొంత లిబరల్ వాతావరణం వుండేది) అందుకే చంద్రమ్మ గారితో రెండోసారి నా కలయిక కూడా మరపురాని జ్ఞాపకంగానే మనోనేత్రంలో వుండిపోయింది.

తర్వాత కాలంలో చంద్రమ్మ గార్కి పెరోల్ మంజూరు..., పార్టీ నిర్ణయం ప్రకారం దాన్ని జంప్ చేయడం.., తిరిగి అజ్ఞాత రాజకీయ జీవితం.., మళ్లీ అరెస్టు.., తిరిగి జైలు జీవితం.., బెయిల్.., తర్వాత బహిరంగ రాజకీయ జీవితం... వరసగా జరిగిన రాజకీయ పరిణామాలే. సాంబశివరావు గారి రాజకీయ నేతృత్వంలో, అమరజీవి కుమారన్న ప్రత్యక్ష సారధ్యంలో గల జిల్లాకమిటీ కింద ఉద్దానం ప్రాంతంలో ఆమె పని చేశారు. ప్రజాదరణ గల నాయకురాలిగా ఎదిగారు. ఆ కాలంలో ప. గో. జిల్లా పార్టీ నిర్మాణంలో వున్నా. ఏలూరు కేంద్రంగా కార్మికరంగం లో పనిచేస్తున్నా. ఐనా పార్టీ రాష్ట్రకమిటీ సూచనలతో 80వ దశాబ్దంలో నేను అనేకసార్లు శ్రీకాకుళం జిల్లాకి వెళ్ళా. 1991 కంటే ముందు బొడ్డపాడు, మర్రిపాడు, మామిడిపల్లి, మెలియపుట్టి, కొరసవాడ, పాతపట్నం, బెండి వంటి చోట్ల సభలు, సెమినార్లు, క్లాసులకు వెళ్ళేవాడిని. నాడు చంద్రమ్మ గారు, కొండయ్య గారు శ్రీకాకుళం జిల్లాలో పని చేస్తూ, పైలా, సాంబశివరావు గార్ల ద్వారా వక్తగానో, టీచరుగానో తరచుగా నన్ను ఆహ్వానిస్తుండే వారు. (పోలీసు నిషేధాజ్ఞల నడుమ మర్రిపాడు అమరుల స్మారకసభ, ఉత్తేజపూరిత బెండి క్లాసులు & ఉల్లాసంగా జరిగిన మిలియపుట్టి ఎపిటిఎఫ్ సదస్సు వాటిలో చెప్పుకోదగ్గవి. కానీ ఈ వ్యాసానికి కొలబద్దగా ఎంచిన ప్రమాణాలకు లోబడ్డ జ్ఞాపకాల కోవలోకి రానందున వాటిని సైతం పేర్కొనడంలేదు)

1992 నుండి 1997 వరకు నిర్మాణరీత్యా మేమిద్దరం వేరు విప్లవ సంస్థలలో ఉన్నాం. గాన కలుసుకునే అవకాశం లేదు. ఐదారేళ్ల నిర్మాణ ఎడబాటు తర్వాత 1997లో పార్టీలో పైలా గారు విలీనమయ్యారు. ఇది నిర్మాణపరంగా మళ్లీ మమ్మల్ని సన్నిహితం చేసింది. ఈసారి ఓ విశేషం ఉంది. ఒకే పార్టీలోకే కాకుండా ఒకే కమిటీలోకి కూడా మేము మారాము. దానికి కూడా ఒక నేపథ్యం వుంది.

ఖమ్మం జిల్లా పార్టీ నిర్మాణం నుండి 1981 మే నెలలో నన్ను ప.గో.జిల్లా పార్టీ నిర్మాణంలోకి పార్టీ రాష్ట్ర కమిటీ మార్చింది. ఏలూరు జూట్ కార్మికోద్యమ ప్రభావం వల్ల 1991 నవంబర్ లో నెల్లిమర్ల కార్మికోద్యమంతో ఇష్టాకు ఉద్యమ సంబంధాలు వచ్చాయి. ఐతే ప.గో.జిల్లా పార్టీ నిర్మాణంలో ఉంటూనే నెల్లిమర్ల ఉద్యమ పర్యవేక్షణ చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ 1991 డిసెంబర్ లో నిర్ణయం చేసింది. కానీ 1992 జూన్ లో ప్రకటించిన అక్రమ లాకౌట్‌కి వ్యతిరేకంగా ఇష్టా నిర్మించిన సమరశీల నెల్లిమర్ల జూట్ కార్మికోద్యమం పార్టీ ఎదుట కొత్త అవసరాన్ని ఉంచింది. దీంతో పార్టీ రాష్ట్ర కమిటీ నా నిర్మాణ కార్యక్షేత్రాన్ని 1992లో ప.గో.జిల్లా నుండి నెల్లిమర్లకు మార్చింది. నేను ఉత్తరాంధ్ర పార్టీ నిర్మాణ పరిధిలోకి మారా. సరిగ్గా అదే కాలానికి పైలాగారు నిర్మాణపరంగా పార్టీ నుండి వేరుపడి వున్నారు. ఉత్తరాంధ్ర నిర్మాణంలోకి నేను మారినా, చంద్రమ్మగారితో కలిసి పనిచేసే అవకాశం అప్పుడు కలగలేదు.

ఇక్కడ ఓ మాట చెప్పాలి. నెల్లిమర్ల ఉద్యమ సంబంధాలు రాకముందు నిర్మాణపరంగా శ్రీకాకుళం జిల్లా పార్టీ కమిటీ ఉండేది. దానికిందనే విశాఖ సిటీ కమిటీ కూడా ఉండేది. నెల్లిమర్ల జూట్ కార్మికోద్యమం ద్వారా విజయనగరం జిల్లాలో పార్టీ నిర్మాణానికి అవకాశం ఏర్పడింది. దీంతో ఉత్తరాంధ్ర మూడు జిల్లాల పేరిట విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం (వివిఎస్) ఏరియా కమిటీ (ఎసి) నిర్మాణం కొత్తగా జరిగింది. దాని కార్యదర్శిగా వై.సాంబశివరావు గారు వ్యవహరించారు.

ఇదిలావుండగా 1996 పార్టీ మహాసభల తర్వాత ఎన్నికైన నూతన రాష్ట్ర కమిటీ కొన్ని ముఖ్య నిర్మాణ కర్తవ్యాల్ని చేపట్టింది. పార్టీ రాష్ట్ర సెంటర్ ఉద్యమ, నిర్మాణ అవసరాలకై నాటి వివిఎస్ ఎసి కార్యదర్శి వై.సాంబశివరావుగారిని 2006 డిసెంబరులో హైదరాబాద్‌కు షిఫ్ట్ చేసింది. వివిఎస్ ఎసి నిర్మాణ బాధ్యతల్ని పార్టీ రాష్ట్రకమిటీ ఆనాడు నాకు అప్పగించింది. కొద్ది కాలంలోనే ఓ సానుకూల విలీన పరిణామం జరిగింది. 1997లో పార్టీ రాష్ట్రస్థాయిలో పైలా వాసుదేవరావు గారితో విలీనంపై ఒక అవగాహన కుదిరింది. దాని వెలుగులో 1997 అక్టోబర్ 9,10 లలో జరిగిన వివిఎస్ ఎసి సమావేశంలో పైలాగారు, చంద్రమ్మ గారు ఏసీ నిర్మాణంలోకి వచ్చారు. (అదే ఎసి సమావేశంలో పైలా గార్కి వివిఎస్ ఎసి కార్యదర్శి బాధ్యతల్ని నా నుండి సముచితంగా అప్పగించడమైనది) చంద్రమ్మ గారు, నేను నాటి నుంచి పన్నెండేళ్ళు ఒకే కమిటీలో పనిచేయడం గమనార్హం.

పై విలీనం జరిగిన కొద్ది కాలానికే అదే ఏడాది (1997) నాటి విలీనపు ఉత్తేజంతో శ్రీకాకుళం ప్రాంతీయ రాజకీయ తరగతులు మూడు రోజులు అచ్చినాపురంలో జరిగాయి. 13 మంది మహిళలతో పాటు 53మంది హాజరయ్యారు. వారిలో 75 శాతం మంది ముప్పై ఏళ్ల లోపు యువతీయువకులే. శ్రీకాకుళంతో తొలిదశ బంధం 1981 నుండి 1991 వరకూ ఏర్పడింది. తిరిగి రెండోదశ రాజకీయ నిర్మాణబంధానికి పునాది వేసింది ఈ క్లాసులే. విప్లవ శ్రేణులతో నా క్షేత్రస్థాయి అనుబంధానికి నాంది పలికింది అవే కావడం గమనార్హం.

ఇదిలావుండగా ఏడాది కూడా గడవక ముందే రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సెంటర్ బాధ్యతల నిర్వాహణ కోసం నన్ను కూడా హైదరాబాద్‌కు షిఫ్ట్ చేసే సమస్య పార్టీ రాష్ట్ర కమిటీ ఎదుట చర్చకి వచ్చింది. 2007 మార్చిలో పార్టీ రాష్ట్ర కమిటీ నన్ను హైదరాబాద్‌కు షిఫ్ట్ చేయాలని నిర్ణయించింది. అంతవరకూ ఒకే ఎసి కమిటీ నిర్మాణంలో నేను, చంద్రమ్మ గారు పదేళ్ళు పనిచేశాము. (హైదరాబాద్‌కి షిఫ్ట్ అయ్యాక కేవలం మూడు వారాలకే విజయనగరం జిల్లాలో నిర్మాణ సంక్షోభం ఏర్పడింది. దానితో పార్టీ రాష్ట్ర కమిటీ తాత్కాలిక ప్రాతిపదికన నన్ను తిరిగి విజయనగరంకి షిఫ్ట్ చేసింది. అందువల్ల వివిఎస్ ఎసి నిర్మాణంలో తిరిగి 2007 నుండి 2009 వరకూ కొనసాగా. అందువల్ల 1997 నుండి 2009 వరకూ మొత్తం పన్నెండేళ్ళు చంద్రమ్మ గారు, నేను ఒకే కమిటీలో పని చేసాం. మా మధ్య కొనసాగిన సుదీర్ఘ నిర్మాణ అనుబంధమది. మా మధ్య విలువైన జ్ఞాపకాలు, అనుభవాలు, అనుభూతుల్ని మిగిలించిన కాలమది.

చంద్రమ్మగారితో నాకు రెండు ప్రత్యేక అనుబంధాలు ఏర్పడ్డాయి. ఒకటి, వివిఎస్ ఎసి ద్వారా నిర్మాణబంధం. రెండోది, చరిత్రాత్మక శ్రీకాకుళం పోరాట ప్రాంతంతో, ముఖ్యంగా ఉద్దాన ప్రాంతంతో ఉద్యమబంధం. ఒకటి, కమిటీలకే పరిమితం కాగా, రెండోది, క్షేత్రస్థాయికి చెందినది. ఈ రెండు రకాల అనుబంధాలు కలిసి చంద్రమ్మగారితో ప్రగాఢమైన రాజకీయ, నిర్మాణబంధాన్ని ఏర్పరిచింది.

ఒకే కమిటీలో అన్యోన్య భావంతో పని చేయడమంటే, ఆ కమిటీలో అన్ని సమస్యలపై, అంశాలపై ఒక్క విధంగానే ఆలోచించడమని అర్థం కాదు. దాన్ని మార్క్సిజం కూడా చెప్పదు. కమిటీలోని పలువురు సభ్యులు పరిపరి విధాలుగా ఆలోచన చేయడం, ఎవరి ఆలోచనల ప్రకారం వాళ్ళు స్వేచ్ఛగా చర్చించడం, తుదకు ఒక నిర్ణయం చేయడం, దాన్ని సమిష్టిగా అమలుచేసి, దానిపై సమిష్టిగా సమీక్షించడమని మార్క్సిజం బోధిస్తుంది. ఈ మార్క్సిస్టు నిర్మాణసూత్రాలకి లోబడి చంద్రమ్మ గారితో నా రాజకీయ, నిర్మాణబధాలు బలపడటం గమనార్హం. అదే ఆమెతో నాకు మరపురాని జ్ఞాపకాలను మిగిలించింది.

తొలి విభాగమైన 'నిర్మాణ బంధం' (కమిటీ ఫంక్షనింగ్)లో రెండు ఉప విభాగాలున్నాయి. తొలి ఉపవిభాగంలోకి వస్తా.

( మిగతాది 12వ పేజీలో )

( 12 వ పేజీ తరువాయి)

కమిటీ సమావేశాలలో ఏ అంశంమీదనైనా అభిప్రాయాల్ని నిర్మొహమాటంగా, సూటిగా మాట్లాడటం చంద్రమ్మ గారి సహజగుణం. అది కొన్ని సార్లు కొందరు సహ కమిటీ కామ్రేడ్స్‌కి ఇబ్బంది కలిగించే సందర్భాలు లేకపోలేదు. ఆమెకి లౌక్యం లేదనే ఆక్షేపణ కొన్నిసార్లు సహకమిటీ సభ్యుల నుండి వస్తుండేది. కానీ ఎవరికీ ఆమె పట్ల వ్యక్తిగత వైరభావం కలిగేది కాదు. మనస్సులో ఒకమాట, బయటకు మరోమాట ఆమె మాట్లాడరు. రాగద్వేషాలకు అతీతంగా కామ్రేడ్స్‌తో సదా కామ్రేడ్లీ సంబంధాలను ఆమె కొనసాగిస్తారు. మార్మికత, దాపరికం లేదు. కమిటీలో నిర్మొహమాటంగా, నిర్భీతితో మాట్లాడటంలో నిస్పాక్షికత కూడా దాగి ఉంటుంది. ఆమె పుట్టి పెరిగిన సాంస్కృతిక వాతావరణం వల్ల ఎదుటి కామ్రేడ్స్ మనోభావాల్ని బట్టి, ఆచితూచి మాట్లాడే లౌక్యం లేక పోవచ్చు. క్యాడర్‌తో డీలింగ్, అప్రోచ్‌లలో కొన్ని కొరతలు ఉంటే వుండొచ్చు. ఐతే ఇలాంటి కొన్ని స్వల్పమైన కొరతలతో పోల్చితే, ఆమెలోని సానుకూల రాజకీయ నిర్మాణ సుగుణాలు, ఆచరణలో విప్లవోద్యమానికి అనేకరెట్లు మేలు చేస్తాయి. ఇది నా పరిశీలనలో ఏర్పడ్డ భావన.

కమిటీ సమావేశాలలో ఆమె నిర్మొహమాటంగా చేసే ముక్కుసూటి విమర్శ కేవలం తన సహ కమిటీ సభ్యులకే కాకుండా మా రాష్ట్ర కమిటీ సభ్యులపై కూడా చేస్తారు. తనకి భిన్నాభిప్రాయమంటూ ఏర్పడితే, పైలాగారితో సహా ఎవరినైనా విమర్శ చేయడంలో వెనకాడరు. అది ఆమె విశిష్టత.

చంద్రమ్మ గారి ముక్కుసూటి విమర్శలకి కొన్నిసార్లు ఇబ్బంది పడ్డసహకమిటీ కామ్రేడ్స్ కూడా “అక్కకు నా మీద ఎట్టి వ్యక్తిగత కోపం, దురుద్దేశ్యం లేవు” అనే వారు. అది ఆమె ప్రత్యేకత.

ఇక మా 'నిర్మాణబంధం' లోని రెండో ఉపవిభాగానికి వస్తా. నా దృష్టిలో రాజకీయ ప్రాధాన్యత గల అంశమిది. ఇది మా కార్మికరంగానికి చెందినది. కొంత లోతుగా వివరించాలి.

ఆనాడు మా వివిఎస్ ఎసి ఎజెండాలలోకి కార్మికరంగానికి చెందిన అంశాలు తరచుగా చర్చకు వస్తుండేవి. వాటి మీద చర్చల సందర్భంలో చంద్రమ్మ గారి పాత్రని ప్రత్యేకంగానే ఉదహరించాలి. ఇది కార్మిక రంగంలోని ఆర్థిక తప్పిదాలకి సంబంధించినది. జూట్ మిల్లుల యాజమాన్యాలతో లోపాయకారి అవగాహనతో కార్మికవర్గ ప్రయోజనాలను బలిపెట్టే ఆర్థిక నేరారోపణలకి సంబంధించిన వ్యవహారం. ఈ కోణంలో చంద్రమ్మ గారి ప్రత్యేక పాత్రని తెలియజేయాల్సి ఉంది

కార్మికవర్గ అణచివేత కోసం పెట్టుబడిదారీవర్గం అనుసరించే ఎత్తుగడలలో ఓ పద్ధతి ఏమంటే కార్మికనేతల్ని ఆర్థిక ప్రలోభాల ద్వారా లోబరుచుకోవడం. అది అందుకోసం రకరకాల కుట్రలు, కుయుక్తులు, కుతంత్రాల్ని అవలంభిస్తుంది. తొలిదశలో కార్మికరంగంలో చంద్రనిప్పులు చెరుగుతూ విప్లవొత్సాహంతో అడుగు పెట్టిన కార్మికనేతల్లో ఎందరినో పెట్టుబడిదారీవర్గం బుట్టలో వేసుకోగలదు. దానికి ఓ చారిత్రక పూర్వరంగం ఉంది.

కార్మిక సంఘాల్ని అవినీతికి గురిచేసే ధోరణి 19వ శతాబ్ది ఉత్తరార్థంలో బ్రిటన్ ట్రేడ్ యూనియన్లలో ప్రారంభమైంది. క్రమంగా అది వివిధ యూరోప్ దేశాల ట్రేడ్ యూనియన్లకి విస్తరించింది. తన మరణానికి కొద్దిముందు ఈ ధోరణిని మార్క్స్ గుర్తించాడు. ఎంగెల్స్ 1890వ దశాబ్దిలో ఈ ధోరణిపై నిశితంగా నిప్పులు కక్కాడు. లెనిన్ మరింత సమగ్ర దృష్టితో విశ్లేషించాడు. అది నేడు ప్రపంచవ్యాప్త ధోరణిగా మారింది. కార్మికరంగంలో ఓ సర్వవ్యాపిత అంటువ్యాధిగా వ్యాపించింది. అది భారత కార్మికోద్యమాన్ని నేడు ఓ వైరస్ వలె పీడిస్తోంది. ఆ వ్యాధి విప్లవకార్మిక సంస్థలకి సైతం అంటరానిది కాదు. దానిపై ఇంటాబయట నిత్యపోరాటం తప్పదు. ఇదో గతితార్కిక నియమమే. ఇవి ఇప్పూ, పార్టీల సుదీర్ఘ అనుభావాలు నేర్పిన రాజకీయ గుణపాఠాలే.

రైతు, కూలీ, విద్యార్థి, యువజన, మహిళా, సాహిత్య, సాంస్కృతిక, హక్కుల రంగాల్లో లేని ఓప్రత్యేక పాదార్థిక పునాది కార్మికరంగంలో ఉంటుంది. అదే ఆర్థికంగా అత్యధికంగా అక్రమ సంపాదనకు అవకాశాలు కలిగి వుండటం. స్వార్థ బుద్ధిగల కార్మికనేతలకు డబ్బు గడించే అవకాశం కార్మికరంగంలో సాపేక్షికంగా ఎక్కువే. ఐతే ఇది కార్మికుల కష్టార్జితం నుండి యూనియన్లు సేకరించే నిధుల స్వాహా, దుర్వినియోగాలపై చెబుతున్న మాట కాదు. అవి కూడా ఆర్థిక నేరాల కోవలోకే వస్తాయి. ఐతే ఈ సందర్భమది కాదు. పెట్టుబడిదారీ వర్గమే నేరుగా కార్మిక సంఘాలని అవినీతీకరించే సందర్భమిది.

పారిశ్రామికరంగంలో కార్మిక సంఘాల్ని అవినీతీకరించడం సాపేక్షికంగా ఒకింత ఎక్కువ మోతాదులో ఉంటుంది. శ్రామికవర్గ విప్లవ సంస్థల నిర్మాణాలు కూడా వాటికి అతీతంగా వుండలేవు. వాటిలో కూడా ఆర్థిక నేరాలపై నిరంతర అంతర్గత పోరాటం అనివార్యం. ఆచరణలో అదో వర్గపోరాటమే.

వర్గ పోరాటాలు కేవలం పరిశ్రమలు, కర్మాగారాల వరకే పరిమితం కావు. శ్రామికవర్గ విప్లవ సంస్థలకు కూడా అవి విస్తరిస్తాయి. శ్రామికవర్గ విప్లవ సంస్థలలో అదో సాంస్కృతిక పోరాట రూపం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సుస్పష్టమైన గతితార్కిక అవగాహన కూడా శ్రామికవర్గ విప్లవ సంస్థలకు ఉండాలి. అలాంటి ఓ రాజకీయ ఆవశ్యకత వివిఎస్ ఎసికి 1998లో ఏర్పడింది. నాడు ఎదురైన ఈ సవాళ్ళను పార్టీ వివిఎస్ ఎసి కొన్ని ఒడిదుడుకుల మధ్య అంతిమంగా విజయవంతంగా అధిగమించింది. చంద్రమ్మ గారి నాటి పాత్ర గుర్తుండి పోయేది.

జూట్ పరిశ్రమ నేటి కాలంతో పోల్చితే ఆనాటికి మెరుగైన లాభాలు గడించేస్థితిలో వుంది. పైగా సంఘటిత పారిశ్రామిక రంగమది. వాటిలో ఇప్పూకు ఆనాడు బలమైన ఉద్యమ పునాది ఉంది. అణిచివేతతో ఇప్టూని దెబ్బతీసే పెట్టుబడిదారీ వర్గ కుట్రలు కార్మికవర్గ చైతన్యం ఎదుట విఫలమైనవి. ఏలూరు నుండి నెల్లిమర్ల వరకూ జూట్ మిల్లుల యాజమాన్యాలు అక్రమ లాకౌట్లు, అరెస్టులు, కేసుల ద్వారా అణిచివేత ప్రక్రియకి పాల్పడిన నేపథ్యం ఉంది. వాటిలో కార్మికవర్గం రాటుదేలింది. నెల్లిమర్ల పోలీస్ కాల్పులతో సహా నాటి రక్తసిక్త దమనకాండ కార్మికవర్గాన్ని లొంగదీయలేక పోయాయి. అట్టి నిర్దిష్టస్థితిలో డబ్బుకి కక్కుర్తి పడే బలహీనత ఏ మాత్రం ఇప్టూ కార్మికనేతల్లో వున్నా, వాటిని పెట్టుబడిదారీ వర్గం వినియోగించుకుంటుంది. వారిలో లేకపోయినా, వాటిని రేకెత్తించే యత్నాలు చేయడం పెట్టుబడిదారీ వర్గపు సహజ నైజం. ఒకవేళ అట్టి వ్యక్తిగత బలహీనతలు నిజంగానే ఇప్టూ నాయకుల్లో వుండి ఉంటే, అట్టి అవకాశాన్ని పెట్టుబడిదారీవర్గం ఎందుకు చేజార్చుకుంటుంది? అది వెదజల్లే అవినీతి విత్తనాలకు పెటీ బూర్జువా రొమాంటిక్ విప్లవ కార్మికనాయకత్వ శక్తులు సారవంతమైన క్షేత్రాలుగానే మారతాయి. అదే నాడు జూట్ కార్మిక రంగంలో తటస్థించింది. అదే పార్టీలో కూడా అంతర్గత పోరాట రూపం ధరించింది.

మార్క్సిజం పట్ల చెక్కు చెదరని సైద్ధాంతిక, రాజకీయ విశ్వాసం ఉంటే తప్ప పై నిర్దిష్ట స్థితిలో ఏ కార్మిక నాయకుడూ నిస్వార్థంగా నిలబడలేడు. మార్క్సిస్టు సైద్ధాంతిక నిబద్ధత లేని ఎవరైనా పెట్టుబడిదారీ వర్గపు ప్రలోభాలకి లోనయ్యే వీలుంది. మార్క్సిస్టు తాత్విక సైద్ధాంతిక నిబద్ధత, అంకిత భావం గల శ్రామికవర్గ విప్లవ శక్తుల్ని పెట్టుబడిదారీవర్గం ధన, కనక, వస్తు, రూక రాశుల్ని బంగారు పళ్ళెంలో పోసి ఆశ చూపినా లొంగదీసుకోలేదు. మా ఏసీ కి చెందిన ఇద్దరు ఇప్టూ కార్మిక నాయకులు అట్టి ఎరలకు ఆశపడి కార్మికవర్గ ప్రయోజనాలకి తీవ్ర నష్టం కలిగించారు. అది మా ఏసీలో విస్తృత చర్చకు దారితీసింది.

పెటీబూర్జువా రొమాంటిక్ విప్లవొత్సాహంతో తొలుత విప్లవ సంస్థల్లో నిజాయితీగానే చేరతారు.ఐతే వాళ్ళు క్రమంగా డీక్లాసిఫై కాలేక పోతే రాజకీయ దిగజారుడుకి గురవుతారు. ఆ ధోరణులు వివిఎస్ ఎసిలో 1996

( మిగతాది 13 వ పేజీలో )

## 2వ, 4వ సెమిష్టర్‌లు రద్దుచేయాలని విద్యార్థుల ధర్నా




ఏలూరు : నన్నయ్య యూనివర్శిటీ పరిధిలోని రెండవ, నాల్గవ సెమిష్టర్‌లను రద్దుచేసి విద్యార్థులను ప్రమోట్ చేయాలని తే.08-10-20న ఏలూరులో పి.డి.ఎస్.యు, ఎస్.ఎఫ్.ఐల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులను రద్దుచేయాలి!



కర్నూలు నగరంలో కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులను రద్దుచేయాలని వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే హాఫిజ్ ఖాన్ గారికి వినతి పత్రం ఇచ్చారు. పి.డి.ఎస్.యు కార్యదర్శి కె. భాస్కర్, ఎ.ఐ.ఎస్.ఎఫ్ కార్యదర్శి శ్రీరాముగౌడు, ఎస్.ఎఫ్.ఐ కార్యదర్శి ప్రకాష్ పాల్గొన్నారు.

## డి.ఇడి విద్యార్థుల ఫీజులు మాఫీ చేసి సర్టిఫికెట్స్ ఇవ్వాలి!



నిడదవోలు : నిడదవోలు ఆకుల శ్రీరాములు డి.ఇడి కాలేజీలో విద్యార్థులు ఫీజులు మాఫీ చేయాలని, విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కళాశాల ముందు పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ధర్నా చేసారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.ఎస్.వి.మహర్షి మాట్లాడుతూ కరోనా వలన విద్యార్థులు ఫీజులు మాఫీ చేసి విద్యార్థులు సర్టిఫికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.మనిందర్, ఎస్.కె. బాషా, డి.ఇడి విద్యార్థులు పాల్గొన్నారు.

## కా॥ గుత్తన్న, ఎం.ఇమామ్ సాహెబ్‌ల వర్ధంతిసభ



ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకులు కా॥ గుత్తన్న, ఎం.ఇమామ్ సాబ్‌ల వర్ధంతిసభ తే.28-9-2020న అనంతపురం జిల్లా కణేకల్లు మండలం కొత్తపల్లిలో జరిగింది. ఈ సభలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి కా॥ సి.నాగరాజు, ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షుడు బి.చిక్కన తదితరులు మాట్లాడారు.

(13వ పేజీ తరువాయి )

నుండే బీజరూపంలో ఏర్పడి క్రమంగా బలపడ్డాయి. నెల్లిమర్ల ఉద్యమం ద్వారా పేరొందిన ఒక ప్రముఖ ఇఫ్టూ నాయకుడిపై ఆర్థిక నేరారోపణలు 1998 మే తొలివారంలో ఎసిలో చర్చకు వచ్చాయి. నాడు పైలా గారు మా విఏఎస్ ఎసి కార్యదర్శి. వై. సాంబశివరావుగారు పార్టీ రాష్ట్ర కమిటీ నుండి మా ఎసికి ఇంచార్జి. వారిద్దరి నేతృత్వాన సత్యాన్వేషణ ప్రక్రియ సాగింది. సాంబశివరావుగారు మా ఎసి సమావేశాలకి హాజరై పైన పేర్కొన్న ఎసి సభ్యుడిపై ఆర్థిక నేరారోపణలపై విచారణను సూచించారు. దానిపై ముగ్గురు ఎసి సభ్యుల విచారణ కమిటీ (ఇసి) నియామకం జరిగింది. ఆరోపణలు ఋజువయ్యాయి. ఇసి నివేదిక ఆధారంగా ఆ ఇఫ్టూ నేతపై తగు క్రమశిక్షణా చర్యల్ని కూడా పార్టీ చేపట్టింది.

అది సమసిపోయిందో లేదో మరో ఎసి సభ్యుడైన మరో ఇఫ్టూ కార్మిక నాయకుడు కూడా 2001 నుండి అదే తప్పుడు దారి పట్టాడు. అతడిపై వచ్చిన ఆర్థిక ఆరోపణల మీద కూడా 2003 డిసెంబర్ రెండో వారంలో ఎసి సమావేశం చర్చించింది. త్రిసభ్య విచారణ కమిటీ (ఇసి)ని నియమించింది. ఐతే ఈసారి అతడుపై కమిటీకి అప్పీల్ చేసాడు. దీంతో పిసి కూడా ఒక ఇసిని వేయాల్సి వచ్చింది. రెండంచెల విచారణ ప్రక్రియ వల్ల సత్యాన్వేషణకి ఒకటిన్నర ఏళ్ళు పట్టింది. ఐనా అంతిమంగా ఎసి, పిసి పార్టీ కమిటీలు నిజాన్ని తేల్చాయి. 'సత్యం' వైపు నిలబడ్డాయి. నేర నిర్ధారణ జరిగింది. ప్రాథమిక సభ్యత్వంతో సహా పార్టీ నుండి 2005లో తొలగించబడ్డాడు.

కార్మికేతర ప్రజారంగాల్లో పనిచేసే పార్టీ నాయకులకు ఇలాంటి నేరారోపణలపై ఒక తుది నిర్ధారణకు రావడానికి సాపేక్షికంగా కొంత ఎక్కువ సమయం తీసుకోవచ్చు. అది సహజమైనది. ఈ దృక్కోణంతో ఆలోచిస్తే, చంద్రమ్మగారు చాలా త్వరగానే అర్థం చేసుకున్నారని నేను భావించా. ఈ అంతర్గత చర్చలో ఆమె పోషించిన పాత్ర నాదృష్టిలో ఆదర్శప్రాయమైంది.

వివిధ జూట్ మిల్లుల యాజమాన్యాలతో చేతులు కలిపి, కార్మికవర్గ ప్రయోజనాలకి నష్టం కలిగించే వర్గసంకర విధానాల పట్ల చంద్రమ్మ గారు తీవ్రంగా స్పందించే వారు. నిజానికి మొదటి ఇఫ్టూ నేతపై ఆర్థిక ఆరోపణలు వచ్చే నాటికి నిజానికి చంద్రమ్మగారు పార్టీలో విలీనమై అప్పటికింకా ఏడాది కూడా నిండలేదు. పైగా ఆమెకు కార్మికరంగంతో సంబంధం లేదు. దాన్ని పరిశీలించేందుకు తగ్గ వాతావరణం కూడా ఆమెకి లేదు. అయితేనేమి కమిటీ సభ్యుల మధ్య చర్చోపచర్చలు, వాదోపవాదాలు విని, త్వరలో ఒక అవగాహనకు రాగలిగారు. 2003-05 లలో మరో ఇఫ్టూ నాయకుడిపై ఆర్థిక ఆరోపణలు వచ్చిన సందర్భంలో చంద్రమ్మ గారు మరింత త్వరగా, తేలిగ్గా నిజాల్ని గ్రహించారు. మరింత నిర్మొహమాటంగా, పదునైన భాషలో తన అభిప్రాయాన్ని కమిటీలో స్పష్టీకరించారు. తమ స్వంత ఆర్థిక ప్రయోజనాల కై కార్మికవర్గ ప్రయోజనాల్ని వారు బలిపెట్టారు. అట్టి ఇఫ్టూ కార్మిక నేతల ఆర్థికనేరాలపై అంతర్గత పోరాటంలో చంద్రమ్మగారు సముచిత పాత్రని పోషించారు. శ్రామికవర్గ వర్గ ప్రయోజనాలకి హానికరంగా వ్యవహరించిన ఇద్దరు ఇఫ్టూ కార్మిక నేతల ఆర్థిక తప్పిదాలపై ఆమె పాత్ర పార్టీ, ఇఫ్టూ సంస్థల రాజకీయ, నైతిక ప్రతిష్టల్ని పెంచుటకు ఉపయోగపడింది. ఆనాటి ఆమె సానుకూల పాత్రను నమోదు చేయడం శ్రామికవర్గ సంస్థల ఎదుటనున్న రాజకీయ బాధ్యత. ఆమె అమరత్వం అందుకు సముచిత సందర్భం.

ఏ చారిత్రక దశలో, ఏ కీలక రాజకీయ సందర్భాల్లో, ఏ వర్గ ప్రయోజనాల కోసం, ఎవరు ఏ వైపు నిలబడ్డారో, ఎవరు ఏ రాజకీయ పాత్రని పోషించారో పరిశీలనాంశమౌతుంది. విప్లవ నిర్మాణ పథంలో ముందడుగుకి ఏ చర్య దారితీస్తుందో దాన్ని నిర్ధారించి హైలెట్ చేయాల్సి ఉంది. అట్టి కీలక సందర్భాల్లో నిర్మాణంలోని ఏ సభ్యుడి పాత్ర ఏమేరకు ఉపయోగపడిందో, అంచనా వేయాలి. దానిపై ఆధారపడి, ఆ నిర్దిష్ట వ్యక్తులు ఆ నిర్దిష్ట కాలాలలో పోషించే చారిత్రక, రాజకీయ పాత్రల్ని గతితార్కిక దృష్టితో అంచనా వేయాలి. ఒక వ్యక్తి ఒక నిర్దిష్ట దశలో పోషించే పాత్ర మొత్తం అతడు/ఆమె జీవితచరిత్రకు వర్తించదు. ఏ దశలో ఏ పాత్ర పోషించిందీ, నిర్దిష్టంగానే అంచనా వేయాలి. గతితార్కిక దృక్కోణం ప్రకారం నాటి నిర్దిష్ట దశలో చంద్రమ్మ గారి పాత్ర నిర్దిష్ట సమీక్షాంశం అవుతుంది. శ్రామికవర్గ విప్లవ సంస్థల (పార్టీ, ఇఫ్టూ) అంతర్గత నిర్మాణాలను పెట్టుబడిదారీ వర్గం తన "డబ్బు"తో ప్రభావితం చేయజూసింది. తద్వారా కార్మికవర్గ ప్రయోజనాలని హరించజూసింది. అట్టి క్లిష్ట, కష్టకాలంలో చంద్రమ్మగారి పాత్రకి రాజకీయ ప్రాధాన్యత ఉంది. దానిని ఆమె మృతి సందర్భంగా గుర్తించి నమోదు చేసే చిన్న ప్రయత్నమిది.

మొదటి భాగమైన కమిటీ ఫంక్షనింగ్‌లో పై రెండు విధాల విధుల నిర్వాహణలో చంద్రమ్మగారి పాత్రను వివరించాను.

(మిగతా (రెండో) భాగం నవంబర్ బులెటిన్‌లో....)

# మనీషాపై అత్యాచారం, హత్యా ఘటనకు వ్యతిరేకంగా రాష్ట్రంలో వెల్లువెత్తిన నిరసన

యూపీలో అత్యంత దుర్మార్గంగా మనీషా వాల్మీకీని నలుగురు అగ్రకుల ఠాగూరు యువకులు అత్యాచారం చేసారు. నిజం బయటకి చెప్పుతుందని నాలుక కోసీ, వెన్నుని విరిచేశారు. యోగీ ప్రభుత్వం సరైన వైద్యం అందించని కారణంగా మనీష చనిపోయింది. అగ్రకుల యువకులను రక్షించడానికి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు రంగంలోకి దిగి సాక్షాధారాలు లేకిండా చేయడానికి మృత దేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించకుండా పోలీసులతో తగలబెట్టించారు. మరణించిన మనీషా వాల్మీకి మృతికి ప్రభుత్వం బాధ్యత వహించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తక్షణమే రాజీనామా చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, కుటుంబ సభ్యులను నిర్బందించి సాక్ష్యాలను మాయం చేయాలని ఉద్దేశపూర్వకంగా వ్యవహరించిన అధికారులపై, పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాపితంగా జిల్లాల్లో ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు జరిగాయి.

విజయవాడలో పిఒడబ్ల్యు, ఐ.ఎఫ్.టి.యు, పి.డి.ఎస్.యు సంఘాల ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్లో తే.30-9-20న కొవ్వొత్తులతో నిరసన తెలియజేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.గంగాభవాని, రాష్ట్ర సహాయ కార్యదర్శి పి.పద్మ, నగర అధ్యక్షులు కే.దుర్గ, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, పి.డి.ఎస్.యు నగర అధ్యక్షులు ఐ.రాజేష్, నాయకులు పి.ప్రసాదరావు, జ్యోతి, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు. విశాఖలో ఐ.యఫ్.టి.యు, పి.ఓ.డబ్ల్యు, అరుణోదయ, ఎ.ఐ.కె.యం.యస్ సంఘాల తరపున తే. 01-10-2020న విశాఖలోని భరత్ నగర్ జంక్షన్ వద్ద నిరసన ప్రదర్శన చేసారు. మరియు పీ.ఓ.డబ్ల్యు, దళిత విముక్తి, భారత నాస్తిక సమాజం, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యుల ఆధ్వర్యంలో జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద, పి.ఓ.డబ్ల్యు ఆధ్వర్యంలో చినముషిడివాడలో నిరసనలు వ్యక్తం చేసారు. ఈ ధర్నాలో పీవోడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్.లక్ష్మి, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు వై.కొండయ్య, పి.ఓ.డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎస్.వెంకటలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి రోహిణి అరుణోదయ నాయకులు ఏడుకొండలు, సుజాత, దళిత విముక్తి కన్వీనర్ ఎస్.వి.రమణ, భారత నాస్తిక సమాజం జీడీ. సారయ్య, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యుల రాష్ట్ర కార్యదర్శి ఎ.విమల మరియు ఇందిర, గీత, ఎరుకలమ్మ, వరలక్ష్మి, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. కర్నూలులో కలెక్టర్ కార్యాలయం ముందు ఐ.యఫ్.టి.యు, పి.డి.ఎస్.యు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు రంగనాయకులు, జిల్లా కార్యదర్శి కె.భాస్కర్, ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపాల్ జిల్లా కోశాధికారి ఆది, ఐ.యఫ్.టి.యు, జిల్లా అధ్యక్షులు బి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు. అనంతపురంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు ప్లేకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలియజేయడం జరిగింది. పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల, ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు. తిరుపతిలో ఇఫ్టూ ఆఫీస్ వద్ద నిరసన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి రాయపనేని హరికృష్ణ, నగర కార్యదర్శి వై.ఎస్.మణి, నగర అధ్యక్షురాలు జె.గంగాదేవి, వాణి, భారతి, ఆశాలత, ప్రసన్న, కవిత, అజిత, శోభ, రవి తదితరులు పాల్గొనారు.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో మార్కెట్ యార్డు వద్ద ఐ.ఎఫ్.టి.యు., పి.ఒ.డబ్ల్యు, పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో జరిగిన నిరసన ర్యాలీ చేసీ, ధర్నా నిర్వహించారు. ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, నగర కార్యదర్శి బద్దా వెంకటరావు, మరియు హిమబిందు, నాని (పిడిఎస్యు), ఎర్రా శ్రీనివాసరావు, సింహాచలం, గంగా, దేవి, మంగరాజు, మజ్జి శ్రీను, కోరాడ అప్పారావు, బండి నాగేశ్వరరావు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు. బుట్టాయగూడెంలో నిరసన ప్రదర్శన చేసారు. పిడిఎస్‌యు నాయకులు ఎన్.రామ్మోహన్, ఏఐకెఎంఎస్ నాయకులు రాఘవ, పీఓడబ్ల్యు నాయకులు పాల్గొన్నారు. బుట్టాయిగూడెం మండలం రామనర్సాపురంలో పీ.ఓ.డబ్ల్యు ఆధ్వర్యంలో జరిగిన సభలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్సం లత, నాయకులు నాగలక్ష్మి, వేట్ల శాంతి, వేట్ల మానస, కత్తుల సింపిరమ్మ, చింతల భద్రమ్మ, పి.వై.ఎల్ నాయకులు కత్తుల రాహుల్, వేట్ల లచ్చిరెడ్డి చింతల చిన్నం రెడ్డి, కత్తుల రవి మరియు 80మంది యువతి యువకులు పాల్గొన్నారు. దొరమామిడిలో నిరసన సభ జరిపారు. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు దర్ముల సురేష్ మాట్లాడారు.

తూర్పుగోదావరి జిల్లా పెదపూడి మండలం సహపురం గ్రామంలో ఎ.ఐ.కె.ఎం.ఎస్, దళిత యువసేన, పి.వై.ఎల్ సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని, అంబేద్కర్, జ్యోతిరావుపూలే చిత్రపటాలను పట్టుకుని, ప్రదర్శన చేసి, గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వల్లూరి రవి కుమార్, అప్పలస్వామి, వి.సత్తిబాబు, జాను, రాజబాబు మహిళా సంఘం నాయకురాలు ముప్పిడి లక్ష్మి, సుబ్బలక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు.




విజయవాడ



విశాఖపట్నం




కర్నూలు




తిరుపతి




ఏలూరు




అనంతపురం

(మిగతా ఫొటోలు 15వ పేజీలో)

# మనీషా ఘటనపై ఇతర రాష్ట్రాలలో పెల్లుబికిన ఆందోళనల దృశ్యాలు

**పంజాబ్‌లో పి.ఎం.ఎస్, పి.ఎస్.యు ఆందోళన** | **న్యూఢిల్లీలో ఐ.ఎఫ్.టి.యు, పి.ఎం.ఎస్ మరియు ఇతర మహిళా సంఘాల ఆందోళన**




బర్నాలా






మాయాపురి



పాటియాల




వివిధ సంఘాలు



కా॥పూనమ్ కౌషిక్ (పిఎంఎస్) ప్రెస్‌మీట్



సంగ్రూర్





అఖిలపక్ష మహిళా సంఘాల ఆందోళన



తోడెర్‌పూర్



భీమ్ ఆర్మీ



అలహాబాద్ (యు.పి)

(14వ పేజీ తరువాయి)




దొరమామిడి




భరత్‌నగర్



సహపురం




జంగారెడ్డిగూడెం




రామనర్సాపురం



బుట్టాయగూడెం

# సెప్టెంబర్ 23న ఇఫ్టూ జాతీయ కమిటీ, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు - రాష్ట్రంలో 27 సెంటర్లలో అమలు

కరోనా విపత్తు కాలంలో కార్మికులను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధంగా ఇదే అవకాశంగా తీసుకొని దేశ కార్మిక వర్గంపై దాడి చేయడాన్ని నిరసిస్తూ ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ రెండు విడతల దేశ వ్యాపిత ఆందోళనలకు పిలుపు ఇచ్చింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 5న మొదటి విడత రాష్ట్రంలో ఇఫ్టూ 9 జిల్లాలలో ధర్నాలు చేపట్టింది. రెండవ దశ కార్యక్రమాన్ని సెప్టెంబరు 23న జరపాలని జాతీయకమిటి నిర్ణయించింది. అయితే ఇఫ్టూ భాగస్వామిగా లేని కేంద్ర సంఘాలు కూడా సెప్టెంబర్ 23న దేశ వ్యాపిత నిరసన కార్యక్రమాలకు పిలుపును ఇచ్చాయి. ఇఫ్టూ జాతీయ కమిటీ సూచన మేరకు రాష్ట్రంలో గతంనుండి కేంద్ర కార్మిక సంఘాల రాష్ట్ర ఐక్య కార్యాచరణలో ఇఫ్టూ భాగస్వామిగా ఉంటూ వస్తున్నది. అందులో భాగంగానే సెప్టెంబరు 23 దేశ వ్యాపిత ఆందోళనకు ఇఫ్టూ పిలుపును జోడించి ఈ రాష్ట్రంలో 10 సెంట్రల్ ట్రేడ్ యూనియన్లతో కలిసి చేయుటకు రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. కార్మిక సంఘాల ఉమ్మడి కరపత్రంతో ఉమ్మడి ప్రచారం సాగిస్తూనే ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపును రాష్ట్ర కమిటీ కరపత్రంగా ప్రచురించింది. ఆటో, మోటారు ఫెడరేషన్ తరపున మరియు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం మూడు స్కీమ్ రాష్ట్ర సంఘాల తరపున కరపత్రాలు వేశారు. సెప్టెంబరు 23న అన్ని భాగస్వామ్య సంఘాలతో కలసి పెద్ద ఎత్తున రాష్ట్రంలో నిరసనలతో ఆందోళనలు, ధర్నాలు సాగించారు.

విజయవాడలో జరిగిన ధర్నాలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, నగర నాయకులు దాది శ్రీనివాసరావు, ఆటో కార్మికులు మరియు ఇతర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో వివిధ కార్మిక సంఘాలతో జరిగిన ఆందోళనా కార్యక్రమాల్లో ఇఫ్టూ నుండి 8 ప్రాంతాల్లో మొత్తం 347 మంది పాల్గొన్నారు. వీరిలో సగానికి పైగా అంగన్వాడీ వారు వున్నారు. 32 మంది ఆశవారు పాల్గొన్నారు. తిరుపతిలో ఐ.ఎఫ్.టి.యు నుంచి 82 మంది, పలమనేరులో 110 మంది, పుంగనూరులో 20 మంది, చిత్తూరులో45 మంది, నగరి (నారాయణవనం)లో 8 మంది, శ్రీకాళహస్తిలో 67 మంది పాల్గొన్నారు. మదనపల్లి డివిజన్ తంబాలపల్లిలో ఆందోళనలో కూడా పాల్గొనారు. ఇఫ్టు జిల్లా కార్యదర్శి రాయాపనేని హరికృష్ణ, తిరుపతి నగర అధ్యక్షులు గంగాదేవి, నగర కార్యదర్శి వై.ఎస్.మణి, ఆటో, స్ట్రీట్ వెండర్స్, బిల్డింగ్, రైల్వే, అంగన్వాడి, ఆశా, హాస్పిటల్ హౌస్ కీపింగ్ వర్కర్స్ తదితరయూనియన్ల నాయకులు కె.విజయ్‌కుమార్, బాబునాయాక్, పురోషోత్తామరావు, భాష, వసంత, యాస్మిన్, భారతి వాణి, రెడ్డప్ప, వరలక్ష్మి, లోకేశ్వరి, రమణారెడ్డి జి.గీత, ఎ.రామలక్ష్మి, జె.విజయ, జి.రసూల్, కె.రెడ్డమ్మ, కె.భారతి బి.అక్కులప్ప, సి.ముత్యాల రెడ్డి, పి.రమణ తదితరులు పాల్గొన్నారు.

కడప జిల్లాలో ఐ.ఎఫ్.టి.యు నూతనంగా ప్రవేశించిన వైఎస్ఆర్ జిల్లా కడపలో లేబర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. ఇఫ్టూ జిల్లా కన్వీనర్ రాము, స్కీం వర్కర్స్ యూనియన్ నాయకురాలు, ఇఫ్టూ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యురాలు గంగాదేవి తదితరులు మాట్లాడారు. భవన నిర్మాణరంగం నుండి 30 మంది, ఆశ, అంగన్వాడీ నుండి 25 మంది, సివిల్ సప్లై 3, పట్టణ పేదలు 8 మంది మొత్తం 66 మంది పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో ఎమార్వో ఆఫీస్ ముందు ధర్నా చేసారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షా, కార్యదర్శులు ఎం.క్రాంతి, ఎన్.నీలంరాజు, డి.వెంకయ్య, ఆదినారాయణ, ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు బి.భాస్కరరావు పాల్గొనారు.

విజయనగరం జిల్లా పార్వతీపురంలో 4రోడ్ల కూడలిలో ఐ.ఎఫ్.టి.యు, సి.ఐ.టి.యు, ఎ.ఐ.టి.యు.సిల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. జి.సర్వేశ్వరరావు, ఎస్.సర్వేశ్వరరావు, చిన్నారావు (ఐ.ఎఫ్.టి.యు) ఆర్.శ్రీరామమూర్తి, సన్యాసిరావు (సిఐటియు), కుమార్, సంగం (ఏఐటియుసి) తదితరులు పాల్గొన్నారు. నెల్లిమర్లలో మొయిద జంక్షన్లో ధర్నా చేసారు. ఈ ధర్నాలో ఇఫ్టూ నాయకులు పి.మల్లిక్, కె.సింహాచలం, ఎన్.తిరుపతిరావు, ఎ.ఐ.టి.యు.సి నాయకులు తలాడ సన్నిబాబు, కెళ్ళి ప్రసాదు, ఇఫ్టూ అనుభంద యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. విశాఖ జిల్లా (విజయనగరం దగ్గరలోని) చిన్నాపురం జూట్ మిల్లు వద్ద ఇఫ్టూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలియజేసారు.

విశాఖలో అఖిలపక్ష కార్మిక సంఘాలు ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం.వెంకటేశ్వర్లు, నగర అధ్యక్షులు వై.కొండయ్య మరియు ఇతర కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. అన్ని సంఘాల నుండి భారీగా కార్మికులు పాల్గొన్నారు.

తూర్పు గోదావరి జిల్లా కాకినాడలో ధర్నా, రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. ఐ.ఎఫ్.టి.యు నుండి రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేశ్వర్లు, మల్లవరపు రాజు, మడిక సత్యం, ఎం.రాజు, బసవయ్య, బొత్స యేసు, జోగా అప్పారావు, వెంకట్, అంజి, అప్పారావు, ఉంద్రు గంగరాజుతదితరులు నాయకత్వం వహించారు. గ్యాస్ డెలివరీ వర్కర్స్, హాకర్స్ & వెండర్స్, రిక్షా, బిఒసి తదితర యూనియన్‌ల నుండి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. రామచంద్రపురంలో ఐ.ఎఫ్.టి.యు, ఏఐటియుసి, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి తహసిల్దార్ ఆఫీసు వద్ద నిరసన కార్యక్రమం చేసారు. జి.సూరిబాబు (ఐ.ఎఫ్.టి.యు), ఎం.వి.రమణ (సి.ఐ.టి.యు), పెద్దిరెడ్డి రాము (ఎ.ఐ.టి.యు.సి) మరియు ఎస్ శ్రీనివాస్, జి కుమారి, పి.ప్రసాద్ మొదలైనవారు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరులో ఐ.ఎఫ్.టి.యు,. సిఐటియు, ఎఐటియుసిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు(యు.వి), జిల్లా నాయకులు కాకర్ల అప్పారావు, ఐ.ఎఫ్.టి.యు. నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, ఎం.రాము, రమణ, నూకరాజు తదితరులు పాల్గొనారు. జంగారెడ్డిగూడెం, కన్నాపురం, కొవ్వూరు, నిడదవోలు, తాడేపల్లిగూడెంలలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు, ప్లేకార్డులతో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఐ.ఎఫ్.టి.యు నాయకులు కె.వి.రమణ, కె.నాగేశ్వరరావు, మీసాల ఏసు, కొవ్వాసి నాగేశ్వరరావు, కొరస కిషోర్, సిఐటియు కార్యదర్శి, యమ్. సుందర్ బాబు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు. దీనికి ముందు జంగారెడ్డిగూడెంలో ఐ.ఎఫ్.టి.యు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. కె.వి.రమణ, ఎస్.రామ్మోహన్, తమ్మ సోమలింగ, మల్లిఖార్జునరావు, గంపల శ్రీను తదితరులు ప్రసంగించారు.


విశాఖపట్నం


విజయవాడ


తిరుపతి

(మిగతా ఫోటోలు 17వ పేజీలో)












































(మిగతా ఫోటోలు 18వ పేజీలో)

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై బి.ఓ.సి జె.ఏ.సి ఇచ్చిన రాష్ట్ర వ్యాపిత పిలుపు - పలు జిల్లాల్లో ఆందోళనా కార్యక్రమాలు

రాష్ట్రంలోని జగన్ ప్రభుత్వం మరియు గత చంద్రబాబు ప్రభుత్వం దారి మళ్లించిన నిర్మాణ కార్మికుల నిధులు మొత్తం తిరిగి జమచేయాలనీ, నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల క్లైమ్స్ వెంటనే విడుదల చేయాలనీ, ఇసుక కొరత మరియు కరోనా వల్ల ఉపాధి కోల్పోయిన నిర్మాణ కార్మికులకు 10వేలు చొప్పున చెల్లించాలని డిమాండ్ చేస్తూ తే. 1-10-2020న అన్ని జిల్లాల్లో ధర్నాలు, ఆందోళనా కార్యక్రమాలు చేయాలని నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఆందోళనా కార్యక్రమాలు జరిగాయి.

విజయవాడలో జేఏసి పిలుపుపై లెనిన్ సెంటర్లో బిఓసి కార్మికులు ధర్నా చేసారు. అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్న ఈ ధర్నాలో ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసంగించారు.

ఆదోనిలో ఏపీ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు ప్రదర్శన చేసి ఎమ్మెల్యే ఇంటి ముందు ధర్నా చేసారు. ఈ కార్యక్రమానికి నాయకులు బి.వీరన్న, వి.రాముడు, కె.రాముడు, జి.ఈరన్న, ఐఎఫ్టియు నాయకుడు జి.వెంకటప్ప సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు మల్లికార్జున నాయకత్వంలో 200 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

కాకినాడలో భారీగా మోహరించిన పోలీసుల పహారాలో సిఐటియు, ఐ.ఎఫ్.టి.యు, ఐఎన్టియుసి, ఏఐసిసిటియు, ఇతర స్వతంత్ర బిఓసి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసీ కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా చేసారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యూ నుండి రాజ్ కుమార్, శేషు బాబ్జి, ఐ.ఎఫ్.టి.యు నుండి జె.వెంకటేశ్వర్లు, వి.రాజబాబు, అడపా వీరభద్రరావు, మల్లవరపు రాజు, జి.సూరిబాబు, ఐ.ఎన్.టి.యు.సి నుండి తాళ్లూరు రాజు, ఏ.ఐ.సి.సి.టి.యు నుండి గొడుగు సత్యనారాయణ, ఐ.ఎఫ్.టి.యు-2 జోజి తదితరులు నాయకత్వం వహించారు.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో ఐ.ఎఫ్.టి.యు, సి.ఐ.టీ.యూ, ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ తీసి, కలెక్టరేట్ వద్ద భారీ ధర్నాచేసారు. ఈ కార్యక్రమంలో ఎ.పి భావన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మరియు డి.ఎన్.వి.డి ప్రసాద్ (సి.ఐ.టి.యు), బండి వెంకటేశ్వరావు (ఏ.ఐ.టి.యు.సి), బద్దా వెంకటరావు (ఐ.ఎఫ్.టి.యు) తదితరులు ప్రసంగించారు. కాకర్ల శ్రీను, ఎర్ర శ్రీను, ఎన్.నెహ్రూబాబు, కాకర్ల అప్పారావు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెంలో ఐ.ఎఫ్.టి.యు, సి.ఐ.టి.యుల ఆధ్వర్యంలో బిఓసి కార్మికులు పెద్దఎత్తున ప్రదర్శన చేసి ధర్నా చేసారు. ఇఫ్టూ జిల్లా నాయకులు కె.వి.రమణ, సిఐటియు నాయకులు ప్రసంగించారు. కొవ్వూరులో ఆర్.డి.ఓ. కార్యాలయం వద్ద ఐ.ఎఫ్.టి.యు, సి.ఐ.టీ.యూ మరియు భవన నిర్మాణ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళన కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా కమిటీ సభ్యులు సి. హెచ్.రమేష్, ఈమని గ్రీష్మ కుమార్, ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం నిడదవోలు ఏరియా అధ్యక్షులు తీపర్తి వీర్రాజు, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పామర్తి అన్నవరం సత్యనారాయణ, మల్లిడి వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖలో అక్కయ్యపాలెంలోని లేబర్ ఆఫీస్ వద్ద ఎ.ఐ.టి.యు.సి, సి.ఐ.టి.యు, ఐ.యు.ఫ్.టి.యులు ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టాయి. ఈ ధర్నాలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.వెంకటేశ్వర్లు, ఏ.పి ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.పాపినాయుడు, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గోవింద్, పాపారావు, చిట్టి, లక్ష్మి, ఎస్.వెంకటలక్ష్మి (పి.ఓ.డబ్ల్యూ), కె.నిర్మల, ఏడుకొండలు, సుజాత (అరుణోదయ) మరియు ఇతర కార్మిక సంఘాల నాయకులతోపాటు మొత్తం 1500 మంది కార్మికులు పాల్గొన్నారు.

నెలిమర్లలో ఐ.యఫ్.టి.యు, ఎ.ఐ.టి.యు.సి, సి.ఐ.టి.యు, ఐ.ఎన్.టి.యు.సిల ఆధ్వర్యంలో ఆందోళనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.యఫ్.టి.యు పి.మల్లిక్, కె.సింహాచలం, కాళ్ళ అప్పలరాజు, అవనాపు మేఘనాద్, అవనాపు రామారావు, సి.టి.యు.సి నాయకులు టి.వి.రమణ, ఎ.జగన్మోహన్, బి.రమణ, ఎ.ఐ.టి.యు.సి నాయకులు జీవన్, రంగరాజు, ఐ.ఎన్.టి.యు.సి నాయకులు మొదలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో ఇఫ్టూ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. నాయకులు నీలంరాజు, క్రాంతి పాల్గొన్నారు.



కాకినాడ



విజయవాడ



ఏలూరు



విశాఖపట్నం



కర్నూలు



జంగారెడ్డిగూడెం

## సెప్టెంబర్ 23 ఇఫ్టూ జాతీయ కమిటీ పిలుపు ఆందోళనల ఫొటోలు (17వ పేజీ తరువాయి)



కన్నాపురం



ఆకివీడు



నిడదవోలు




కొవ్వూరు

# మోడీ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక బిల్లులను రద్దుచేయాలని ఏ.ఐ.కె.ఎస్.సి.సి ఇచ్చిన పిలుపు-రాష్ట్రంలో జరిగిన ఆందోళనలు

వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ మార్కెటింగ్, నిత్యావసర సరుకులపై నియంత్రణ ఎత్తివేత బిల్లులకు మరియు విద్యుత్ సవరణ బిల్లుఅకు వ్యతిరేకంగా తే.25-9-20న దేశావ్యాపిత ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలనీ అఖిల భారత రైతాంగ పోరాట సమన్వయ కమిటీ (ఏ.ఐ.కె.ఎస్.సి.సి) పిలుపు ఇచ్చింది. ఈ పిలుపులో భాగంగా రాష్ట్రంలో పలుచోట్ల ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు జరిగాయి.

పశ్చిమ గోదావరి జిల్లా : కొయ్యలగూడెం మండల కేంద్రంలో హైవేపై రాస్తా రోఖో మరియు తాశీల్దారు కార్యాలయం ముందు ధర్న జరిగింది. ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా సహాయకార్యదర్శి పి.శ్రీనివాస్, జిల్లా నాయకులు వి.సద్గురు, ఎం.ముసలారెడ్డి పివైఎల్ డివిజన్ కార్యదర్శి జి.ప్రసాద్, జి.లక్ష్మీనారాయణ, పే.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.లత, అరుణోదయ జిల్లా నాయకుడు ఎన్.ముక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు. జంగారెడ్డిగూడెంలో కూడా ఆందోళనా కార్యక్రమం జరిగింది. ఏలూరు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐ.ఎఫ్.టి.యు. నాయకులు పాల్గొన్నారు.

విజయవాడలో దేశవ్యాప్తంగా రైతు కూలి సంఘాలు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా ఐ.ఎఫ్.టి.యు, పి.కె.ఎస్, విరసం, కె.ఎన్.పి. సంఘాలు విజయవాడ లెనిన్ సెంటర్లో ధర్నా నిర్వహించాయి. విరసం నుండి అరసవల్లి కృష్ణా, కెఎన్పిఎస్ నుండి దుడ్డు ప్రభాకర్, పిఓడబ్ల్యూ నాయకురాలు దుర్గా, పిడిఎస్యూ నగర కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యంలో తాహసీల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా జరిగింది. ర్యాలీ తీస్తుండగా పోలీసులు అడ్డుకొని తాండ్ర ప్రకాష్, ఎన్.నీలంరాజు, కె.రామ్మోహన్, చిక్కాల గోవిందరావు, తిరుపతిరావు, టి.సింహాచలం, కృష్ణవేణి, లక్ష్మి, సత్యవతిలను అరెస్ట్ చేసారు. కోవిడ్ కేసు పెట్టి సాయంత్రం విడుదల చేసారు. నరసన్నపేటలో ఏ.ఐ.కె.ఎం.ఎస్, రైతు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో జిల్లా సహాయ కార్యదర్శి బగ్గు భాస్కరరావు, నేతింటి నీలంరాజు, శ్రీనివాసరావు, జగ్గారావు, కృష్ణమూర్తి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురంలో నాలుగు రోడ్ల సెంటర్లో ఆందోళనా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ నుండి పి.రమణి, ఎస్.జయలక్ష్మి, ఐఎఫ్టియు నుండి జి.సర్వేశ్వరరావు, ఎస్.సర్వేశ్వరరావు, ఏపి రైతు సంఘం నుండి ఎం.శ్రీరామమూర్తి, సన్యాసిరావు, ఏ.ఐ.కె.ఎస్ కుమార్, సంగం, ఆర్.సి.ఎస్ (ఏ.పి) నుండి ఎం.భాస్కరరావు, విశ్వేశ్వరరావు మరియు రైతు-కూలీలు, కళాసీలు పాల్గొన్నారు.

కాకినాడలో ఏ.ఐ.కె.ఎం.ఎస్, రైతు సంఘం, కౌలు రైతు సంఘం, ఎ.ఐ.కె.ఎస్ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నాచేసి బిల్లు ప్రతులను తగలబెట్టారు. జిల్లా పరిషత్ సెంటర్ వరకు ప్రదర్శన చేసి జిల్లా పరిషత్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ప్రదీప్, ఉపాధ్యక్షులు ఆశారత్నం, జిల్లా నాయకులు వీ రాజబాబు, ఎల్లే సత్తిబాబు, మడికి సత్యం, మల్లవరపు రాజు, శ్రీ పాదం సత్తిబాబు, ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేశ్వర్లు, మరియు ఐ.ఎఫ్.టి.యు, సిఐటియు, ఏఐటీయూసీ తదితర కార్మిక సంఘాలు మద్దతు తెలియజేసి పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా : తిరుపతి అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏ.ఐ.కె.ఎం.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో జిల్లా గౌరవాధ్యక్షుడు పాటూరు వెంకటరత్నం, జిల్లా అధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య, జిల్లా సెక్రెటరీ సంక్రాంతి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్న జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా సహాయకార్యదర్శి పి.రమణారెడ్డి, నాయకులు సురేందర్ రెడ్డి, రామలింగారెడ్డి వెంకటరమణారెడ్డి, ముత్యాల రెడ్డి, నారాయణ రమణ మరియు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మదనపల్లి డివిజన్ నాయకులు హైదర్ ఖాన్ పాల్గొన్నారు

అనంతపురంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్, రైతు సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేసి బిల్లుల ప్రతులను తగలబెట్టండం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.ప్రభాకర్, జిల్లా కార్యదర్శి సి.నాగరాజు, సహాయ కార్యదర్శి కృష్ణ, కోశాధికారి రాయుడు తదితరులు పాల్గొన్నారు. రాయదుర్గంలో జరిగిన కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ నాయకులు కాటమయ్య, నాగరాజు, ఎం.నాగరాజు పాల్గొన్ని ప్రసంగించారు.

కర్నూలు జిల్లా నందికోట్కూరులో ఏ.ఐ.కె.ఎం.ఎస్, రైతు సంఘాలు, వామపక్షాల ఆధ్వర్యంలో పటేల్ కూడలిలో ధర్నా నిర్వహించి ర్యాలీ తీసారు. ఈ కార్యక్రమంలో అర్లప్ప, రఘురాంమూర్తి, రమేష్ బాబు, భాస్కరరెడ్డి, లాజరస్, పకీర్ సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సెప్టెంబర్ 25 వ తేదీన ఆదోని సెంటర్ లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రదర్శన చేసి, రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మల్లికార్జున, మణి, సిపిఎం వెంకటేశ్వర్లు, వీరన్న సిపిఐ లక్ష్మిరెడ్డి, ఇ.సుదర్శన్ పాల్గొన్నారు.


పార్వతీపురం



శ్రీకాకుళం


విశాఖపట్నం



కాకినాడ


ఏలూరు



కొయ్యలగూడెం

(మిగతా ఫొటోలు 20వ పేజీలో...)

# సీనియర్ విప్లవ కమ్యూనిస్టు, శ్రీకాకుళోద్యమ యోధురాలు కా॥ పైలా చంద్రమ్మ అంతిమ యాత్ర – సంతాపసభలు

సీనియర్ విప్లవ కమ్యూనిస్టు, శ్రీకాకుళ పోరాట యోధురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సెప్టెంబర్ 23వ తేదీ రాత్రి మృతిచెందారు. విశాఖలో అంత్యక్రియలు 24న జరిగాయి. సి.పి.ఐ (యం. యల్) న్యూడెమోక్రసీ పార్టీల శ్రేణులు విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి జిల్లాల నుండి హాజరై నివాళి అర్పించారు. న్యూడెమోక్రసీ విశాఖ నగర కార్యదర్శి కొండయ్య, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. లక్ష్మి, ఐ.యఫ్.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు యం. వెంకటేశ్వర్లు, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నిర్మల, ఇఫ్టూ విజయనగరం నాయకులు పి.మల్లిక్, కె.సింహాచలం తదితరులు కా.చంద్రమ్మ గారి సంతాపసభ, అంతిమయాత్రలో పాల్గొనారు. తే.11-10-20న నెల్లిమర్లలో సంస్మరణసభ నిర్వహించి నివాళులర్పించారు. తే.30-09-2020 సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం-పార్వతీపురం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్స్ పైలా చంద్రమ్మ మరియు షేక్ ముక్తార్ పాషాలకు నివాళులర్పిస్తూ పార్వతీపురంలో సంతాపసభ జరిగింది. ఈ సభలో ఎస్.జయలక్ష్మి (ఎఐకెఎంఎస్), జి.సర్వేశ్వరరావు, ఎస్.సర్వేశ్వరరావు (ఇఫ్టూ) తదితరులు ప్రసంగించారు. శ్రీకాకుళంలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కా॥ పైలా చంద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు తాండ్ర ప్రకాష్, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు మామిడి క్రాంతి, నేతింటి నీలం రాజు, అరుణోదయ నాయకులు సన్నశెట్టి రాజశేఖర్, ఎం.మల్లేశ్వరరావు, ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు సువ్వారి భాస్కరరావు, యస్.కృష్ణవేణి (పి.ఓ.డబ్ల్యూ), వై.పద్మావతి (పి.సి.ఎస్.యు) తదితరులు సంతాప సభలో నివాళులు అర్పించారు. స్థానిక అంబేద్కర్ విజ్ఞాన మందిరంలో తే.29-9-2020న వివిధ విప్లవ సంస్థల ఆధ్వర్యంలో కా॥చంద్రమ్మ సంతాపసభ జరిగింది. తాండ్ర ప్రకాష్, డి.వర్మ, టి.అరుణ, నల్లి ధర్మారావు, అట్టడ అప్పలనాయుడు, వి.మాధవరావు, కె.వి.జగన్నాధరావు, బి.ప్రభాకర్ తదితరులు ఉపన్యసించారు. నరసన్నపేట మండలం కోమర్తి గ్రామంలో విప్లవోద్యమ నేత పైల చంద్రమ్మకు ఐఎఫ్టీయూ సంతాప కార్యక్రమం నిర్వహించింది. ఇఫ్టూ నాయకులు నీలంరాజు, పి.దాలినాయుడు, కె.చిన్నబాబు, ఐ.రాము తదితరులు పాల్గొని నివాళులర్పించారు. విజయవాడ ధర్నా చౌకులో పైలా చంద్రమ్మ సంతాప సభను ఇఫ్టూ, పిఓడబ్ల్యూ, విరసం, సిఎమ్ఎస్ లు నిర్వహించాయి. ఐ.ఎఫ్.టి.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి, పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు రాగి గంగా భవాని, విరసం నుండి అరసవల్లి కృష్ణ, సిఎమ్ఎస్ నుండి రాధ పికెఎస్ నుండి కొండయ్య తదితరులు చంద్రమ్మ కు విప్లవ జోహార్లు అర్పించారు. జంగారెడ్డిగూడెంలో కా॥ చంద్రమ్మ ఫొటోకి పూలదండలేసి నివాళులర్పించారు. కె.వి.రమణ (ఇఫ్టూ), ఎన్.రామ్మోహన్ (పిడిఎస్‌యు) తదితరులు పాల్గొన్నారు.


విశాఖలో అంతిమయాత్ర


విజయవాడ సంతాపసభ


పార్వతీపురం సంతాపసభ


శ్రీకాకుళం సంతాపసభ


నరసన్నపేటలో నివాళులు

↔ (ఫోటోలు 19 పేజీ తరువాయి) ↔


అనంతపురం


రాయదుర్గం



జంగారెడ్డిగూడెం సంతాపసభ


ఆదోని


తిరుపతి


నందికొట్కూరు


విజయవాడ


జంగారెడ్డిగూడెం


మదనపల్లె

# వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే పాలకుల విధానాలకు వ్యతిరేకంగా 10 పార్టీల పిలుపు – జిల్లాల్లో అమలు

వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే వ్యవసాయ మరియు విద్యుత్ సంస్కరణల చట్టాలను రద్దు చేయాలనీ, రాష్ట్రంలో వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ఆపాలనీ, ఉచిత విద్యుత్ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ పది వామపక్ష పార్టీలు రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 29,30, అక్టోబర్ 1 తేదీలలో నిరసనదీక్షలు చేయాలని పిలుపు నిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా జిల్లాల్లో సభలు, నిరసన దీక్షలు, ర్యాలీలు జరిగాయి.

విజయనగరం జిల్లా పార్వతీపురంలో 10 పార్టీల పిలుపుతో భాగంగా సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, సి.పి.ఎం., సి.పి.ఐల ఆధ్వర్యంలో 3 రోజులపాటు స్థానిక ఆర్.టి.సి కాంప్లెక్స్ వద్ద నిరసన దీక్షలు జరిగాయి. ఈ దీక్షలలో పి.రమణి (పి.ఓ.డబ్ల్యూ), ఎస్.జయలక్ష్మి (ఏ.ఐ.కె.ఎం.ఎస్), జి.సర్వేశ్వరరావు మరియు సి.పి.ఎం., సి.పి.ఐల నాయకులు పాల్గొన్నారు. విజయనగరంలో కలెక్టరేట్ వద్ద నిరసందీక్షలు సెప్టెంబర్ 29, 30, అక్టోబర్ 1 న జరిగాయి. ఇఫ్టూ నాయకులు పి.మల్లిక్, కె.సింహాచలం మరియు ఇతర వామపక్ష పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరిగాయి. ఈ దీక్షలలో మాజీ మంత్రివర్యులు వడ్డే శోభనాద్రీశ్వరరావు, తాండ్ర ప్రకాష్, రావుల వెంకయ్య, వి.శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, నరసింహులు తదితరులు పాల్గొని ప్రసంగించారు. నరసన్నపేటలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ నాయకులు భాస్కరరావు, ఇఫ్టూ నాయకులు ఎన్.నీలంరాజు మరియు ఇతర వ్యవసాయ కూలీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విశాఖలోని జీవియంసి గాంధీ విగ్రహం వద్ద నిరసన దీక్షలు జరిగాయి. సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, నగర కార్యదర్శి కామ్రేడ్ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. గాజువాక దీక్షలో ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, పెందుర్తి నియోజకవర్గ పరిధిలోని ధర్నాలో మాట్లాడిన అరుణోదయ జిల్లా కార్యదర్శి కె.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో పాత ఆర్డీఓ ఆఫీసు వద్ద సిపిఐ, సిపిఎం, ఎస్యుసిఐ, ఇతర సంఘాలతోపాటు సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరిగాయి. న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఐ.ప్రభాకర్, ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి ఏసురత్నం, పట్టణ పేదల సంఘం అధ్యక్షులు వీరనారప్ప మరియు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు. రాయదుర్గం, ఉరవకొండ, సింగనమలలో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరిగాయి. సి.నాగరాజు, రాయుడు, కృష్ణ, శివన్న(ఎ.ఐ.కె.ఎం.ఎస్), బి.చిక్కన్న (ఇఫ్టూ) మరియు ఎ.ఐ.కె.ఎం.ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. గుంతకల్ పట్టణంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు సర్కిల్లో జీవో నెంబర్ 22 సంబంధించిన ఉత్తర్వులను దగ్ధం చేసారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కార్యదర్శి బి.సురేష్, పట్టణ కార్యదర్శి చిన్నా, రఘునాథ్ రెడ్డి, రామాంజనేయులు, హనుమంతు, రామంజి ,గోవి, షాక్షావలి, సిపిఐ పట్టణ కార్యదర్శి ,వీరభద్రస్వామి, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండీ గౌస్, సిపిఎం పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు, సి.ఐ.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా ఆదోనిలో సామూహిక దీక్షలు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మల్లికార్జున, వెంకప్ప, సిపిఐ నాయకులు లక్ష్మిరెడ్డి, ఇ.అయ్యప్పగౌడ్, సిపిఎం రాధాకృష్ణ వెంకటేష్ తదితరులు పాల్గొని మాట్లాడారు. నందికొట్కూరులో వామపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో రిలే దీక్షలు జరిగాయి. దీక్షలలో రఘురామూర్తి ఎం.శ్రీనివాసులు, ఆర్లప్ప, పక్కీరయ్య, గోపాల్, శ్రీనివాసులు, అలెక్, బొజ్జన్న, లక్ష్మణ ఈశ్వరమ్మ, దానమ్మ, మద్దమ్మ, నూర్జహాన్, రజితమ్మ, మునెమ్మ, మౌలాభి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా తిరుపతిలో సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, సిపి.ఎం, సి.పి.ఐల ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు జరిగాయి. ఈ దీక్షలలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా ఉపాధ్యక్షుడు సత్తార్, నగర కార్యదర్శి వై.ఎస్.మణి, రైల్వే యూనియన్ నాయకులు ఎస్.కే.భాషా, రవి వీధి విక్రయదారులు నగర అధ్యక్షుడు బాబునాయక్ పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు సాదిక్ భాషా ఇతరులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా తంబాళ్లపల్లెలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పి.రమణ రెడ్డి, రైతు కూలీ సంఘం సభ్యులు, కె.సురేందర్ రెడ్డి, పి.రమణ, డి.రామలింగారెడ్డి ఎం.వెంకటరమణా రెడ్డి, బి.అక్కులప్ప సి.ముత్యాల రెడ్డి సి.నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విజయవాడలో సెప్టెంబర్29న విజయవాడ పది వామపక్ష పార్టీల నిరసన దీక్షలో సీపిఐ ఎమ్ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.ప్రసాదు, సీపీఎం మధు, సీఐపి రామకృష్ణ, ఎమ్సీఐపి ఖాదర్ లిబరేషన్ హరనాథ్, ఎస్యుసిఐ సుధీర్ తదితరులు పాల్గొన్నారు. పది వామపక్ష పార్టీల పిలుపు మేరకు 1-10-20 విజయవాడలో కేంద్ర వ్యవసాయ బిల్లులను వ్యతిరేకిస్తూ రైతులకు మద్దతుగా జరిగిన నిరసన దీక్షలో న్యూడెమోక్రసీ నుండి పి.పద్మ, కె.దుర్గ, లక్ష్మి లు పాల్గొన్నారు. గుంటూరులో కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన దీక్షలలో న్యూడెమోక్రసీ జిల్లాకార్యదర్శి వేల్పూరి నరసింహారావు, జిల్లానాయకులు కగ్గా తిరుపతయ్య, కె.రవి. పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు వసంత మహల్ సెంటర్ లో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో నిరసన దీక్షలు జరిగాయి. సిపిఐ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి చింతకాయల బాబురావు, సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు (యు.వి), ఎంసిపిఐ (యు) జిల్లా నాయకులు ఎన్.నాగరాజు దీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నగర నాయకులు కాకర్ల అప్పారావు, ఐ.ఎఫ్.టి.యు. నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, ఎం.రాము, రమణ, నూకరాజు, సిపిఐ నాయకులు బండి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు పి.కిషోర్, కె.శ్రీనివాస్, డి.ఎన్.వి.డి ప్రసాద్, ఆర్.లింగరాజు బి.జగన్నాధం, ఎం.శ్రీనివాసరావు, పి.సాయిబాబా, రెడ్డి శ్రీనివాస్ డాంగే తదితరులు పాల్గొన్నారు.

తూర్పు గోదావరి జిల్లా జిల్లా కేంద్రం కాకినాడ సుందరయ్య భవనంలో దీక్ష జరిగినది. ఈ దీక్షలో సిపిఐ తాటిపాక మధు, సిపిఎం ఎం.రాజశేఖర్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ వి .రాజబాబు, జి.సూరిబాబు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ గొడుగు సత్యనారాయణ దీక్షలో కూర్చున్నారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, న్యూడెమోక్రసీ, లిబరేషన్ పార్టీల నుండి కార్యకర్తలు మరియు న్యూడెమోక్రసీ నుండి మల్లవరపు రాజు, బసవయ్య, శ్రీపాదం సత్తిబాబు, మక్తమ్, భైరవ స్వామి, బుద్ధా, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన రౌండు టేబుల్ సమావేశంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా కార్యదర్శి పి వెంకటనాయుడు పాల్గొని ప్రసంగించారు.

విజయవాడలో 10పార్టీల ఆధ్వర్యంలో నిరసన దీక్షలు. చిత్రంలో న్యూడెమోక్రసీ నాయకులు పి.ప్రసాద్



## మోడీ ప్రభుత్వ రైతాంగ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో 10 పార్టీల నిరసన దీక్షల దృశ్యాలు


ఏలూరు



శ్రీకాకుళం


విశాఖపట్నం


కాకినాడ


రాజమండ్రి


గుంటూరు


విజయవాడ


తిరుపతి


గుంతకల్


నందికొట్కూరు


తంబాలపల్లె



గుంతకల్



విజయవాడ


అనంతపురం


పార్వతీపురం


గాజువాక (విశాఖ)


పెందుర్తి


నరసన్నపేట

# జ్యోతిబా పూలే – సత్యశోధక్ సమాజ్ 148వ ఆవిర్భావదినం సందర్భంగా దళితులు, ఆదివాసీలు, మత మైనారిటీలు, మహిళలపై, మేధావులపై సాగుతున్న దాడులకి వ్యతిరేకంగా రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా జిల్లాల్లో జరిగిన కార్యక్రమాలు

మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 148వ ఆవిర్భావదినం సందర్భంగా దళితులు, ఆదివాసీలు, మత మైనారిటీలు, మహిళలపై, మేధావులపై సాగుతున్న దాడులకి వ్యతిరేకంగా సెప్టెంబర్ 24 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాపితంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించమని సిపిఐ (యం.యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది. ఈ పిలుపులో భాగంగా రాష్ట్రంలో పలుచోట్ల కార్యక్రమాలు జరిగాయి.

విశాఖలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తే.24-09-2020న జీవీఎంసీ గాంధీ బొమ్మ వద్ద, తే.25-09-2020న కొత్తవలస మండలం తాడివానిపాలెం గ్రామంలో, తే.26-09-2020న పెందుర్తి చినముషివాడ అంబేద్కర్‌నగర్‌లో ప్రచారసభలు జరిగాయి. ఈ సభలలో విశాఖ నగర కార్యదర్శి వై.కొండయ్య, ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, పి.ఓ.డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మి, ఎంఎన్ఎస్ఎస్ నగర అధ్యక్షులు కె.రవి, దళిత విముక్తి ఉత్తరాంధ్ర కన్వీనర్ ఎస్.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో తే.26-09-2020న మార్కెట్ యార్డు వద్ద, తే.28-09-2020న ఏలూరులో YMHA హాల్ సెంటర్లో సభలు జరిగాయి. ఈ సభలలో న్యూడెమోక్రసీ జిల్లా ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు, న్యూడెమోక్రసీ నగర నాయకులు బి.వెంకటరావు, ఇఫ్టూ నాయకులు ఎర్రా శ్రీనివాసరావు, మంగరాజు, కోరాడ అప్పారావు, నూకరాజు, వెంకటరమణ, సతీష్ తదితరులు ప్రసంగించారు. జీలుగుమిల్లి మండలం తాటిరామన్నగూడెంలో కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమంపై జరిగిన సభలో వి.సుబ్బన్న ఎస్.రామ్మోహన్ ప్రసంగించారు. జంగారెడ్డిగూడెంలో తే.24-9-2020న సభ నిర్వహించారు. కన్నాపురంలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకుడు వి.సద్గురు అధ్యక్షతన కామ్రేడ్ ధర్మన్న స్మారక భవనంలో సభ జరిగింది. ఈ సభలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు ఏ.ఐ.కె.ఎం.ఎస్ కారం రాఘవ జిల్లా సహాయకార్యదర్శి పి.శ్రీనివాస్, పి.డి.ఎస్.యు రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామ్మోహన్ పి.వై.ఎల్ డివిజన్ కార్యదర్శి జి.ప్రసాద్ పి.ఓ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కె.లత తదితరులు మాట్లాడారు.

నిడదవోలులో సి.పి.ఐ (యం.యల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో సత్య శోధక్ సమాజ్ ఆవిర్భావ దినం సందర్భంగా సభ నిర్వహించారు. సభలో ఈమని గ్రీష్మ కుమార్, తీపర్తి వీర్రాజు, పిచ్చాసూర్యకిరణ్, లంకాడ గణపతి, కోడి అబ్బులు, గని, ముప్పిడి ప్రకాశం, కోటేసు, ర్యాలి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ పాయకాపురంలో సి.పి.ఐ (యం.యల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పి.పద్మ అధ్యక్షతన తే.27-9-2020న సదస్సు జరిగింది. న్యూడెమోక్రసీ నగర నాయకులు పి.ప్రసాదరావు, పిఓడబ్ల్యూ నాయకురాలు కె.దుర్గ తదితరులు ప్రసంగించారు.

విజయనగరం జిల్లా పార్వతీపురంలో తే. తే.30-9-2020 సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ శ్రీకాకుళం-పార్వతీపురం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రీ బాయిలకు నివాళులర్పిస్తూ కులవివక్షత, కులదురహంకారంలకు వ్యతిరేకంగా, దళితులపై, ఆదివాసీలపై, మత మైనారిటీలపై, మహిళలపై, మేధావులపై మనువాద ఫాసిస్టు శక్తులు సాగిస్తున్న దాడులను ఖండిస్తూ సభ జరిపారు. ఈ సభలో ఎస్.జయలక్ష్మి (ఎ.ఐ.కె.ఎం.ఎస్), జి.సర్వేశ్వరరావు, ఎస్.సర్వేశ్వరరావు (ఇఫ్టూ) తదితరులు ప్రసంగించారు.

కర్నూలు జిల్లా నందికొట్కూరులో ఇఫ్టూ కార్యాలయం నుండి పూలే విగ్రహం వరకు ప్రదర్శన చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ (యం.యల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు వి.అర్లప్ప, ఏఐకెఎంఎస్ అధ్యక్ష, కార్యదర్శులు స్వామన్న, దేవన్న, స్వాములు, నాగశేషు, పుల్లన్న, చెన్నయ్య, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.


విశాఖ సిటీ


విజయవాడ


ఏలూరు


పార్వతీపురం


జంగారెడ్డిగూడెం


నిడదవోలు


రామన్నగూడెం



నందికొట్కూరు


కన్నాపురం


కొత్తవలస


చినముసిడివాడ (విశాఖ)

# కేంద్ర ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక బిల్లులను రద్దుచేయాలని పలు రాష్ట్రాలలో తిరుగుబాటు బావుటనెగురవేసిన రైతాంగం

## పంజాబు రాష్ట్రంలో



నాభ (పాటియాలా)-



శ్రీముక్త్సార్ సాహెబ్



అంబాలా



దేవీదాస్‌పుర - రైల్‌రోకో



జైతు (ఫరీద్‌కోట్)



మొగాలో



సమానా



షహ్రాన్‌పూర్



సంగ్రూర్ - రైల్‌రోకో





బరంపురం (ఒడిషా)



హర్యానా





బెంగుళూరు - కర్నాటక



గూర్‌పూర్ (ఉత్తరప్రదేశ్)

## తెలంగాణాలో



పెద్దపల్లి జిల్లాలో బైక్ ర్యాలీ



నల్గొండ జిల్లాలో బైక్ ర్యాలీ



నారాయణపేట్ జిల్లాలో ధర్నా

## కొవ్వూరులో అంతర్జాతీయ బాలికదినం సందర్భంగా సభ - బాలికా సంఘం ఏర్పాటు



అంతర్జాతీయ బాలికా దినం సందర్భంగా తే.11-10-2020న పి.ఓ.డబ్ల్యు ఆధ్వర్యంలో కొవ్వూరులో సభ నిర్వహించారు. ఈ సభకి పి.ఓ.డబ్ల్యు అధ్యక్షురాలు మందపాటి రత్న అధ్యక్షురాలిగా వ్యవహరించారు. సభలో బాలికలపై వివక్షతకు, హింసకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమానత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో పి.డి.ఎస్.యు బాలికల విభాగం పట్టణ కమిటీ ఏర్పాటు చేసింది ఈ కమిటీకి పరిమల కన్వీనర్ గా తనూజ, పొసమ్మ, పుష్ప అలేఖ్య సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి.ఓ.డబ్ల్యు నాయకురాలు ఎం.రత్న ఎం.నాగమణి, నక్కా మార్త, వి.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో హమాలీ కార్మికుల సమావేశం

ఐ.ఎఫ్.టి.యు. అనుబంధ యార్డ్ హమాలీ వర్కర్స్ యూనియన్ లో భాగమైన పారయ్య ముఠా లోడింగ్ కార్మికులకు-ఓల్డ్ మెటీరియల్ యజమానులతో జరిగిన చర్చలలో పాత ఇనుము, ప్లాస్టిక్, పుస్తకాలు, అట్టలు, పేపర్లు, సీసాలు, గాజు పెంకులు వగైరా ఓల్డ్ మెటీరియల్ లోడింగ్ చేసేందుకు ఒప్పందం కుదిరిన సందర్భంగా తే.10-10-2020 పశ్చిమగోదావరి జిల్లా ఏలూరులో జరిగిన హమాలీ కార్మికుల సమావేశం జారిగింది. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు, ఇతర జిల్లా నాయకులు మాట్లాడారు.







## సామర్లకోటలో గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ సమావేశం

తూర్పుగోదావరి జిల్లా గ్యాస్ డెలివరీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు. అనుబంధం) ముఖ్య నాయకుల సమావేశం సామర్లకోటలో తే.11.10.2020న జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కోరాడ అప్పారావు, కాకినాడ శాఖ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఐ.ఎఫ్.టి.యు.రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేశ్వర్లు ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. ద్రాక్షారామ రవీందర్ ఇండేన్ గ్యాస్ కంపెనీలో 7 నెలల క్రితం అక్రమంగా తొలగించిన తొమ్మిది మంది కార్మికుల సమస్యపై సమావేశంలో చర్చించారు.. ఈ నెల 15వ తేదీ నుండి జిల్లా కలెక్టరేట్ వద్ద దీక్షలు చేయాలని నిర్ణయించడం జరిగింది. ఏ.ఐ.కె.ఎమ్.ఎస్ జిల్లా నాయకులు వి.రాజబాబు, పి.వై.ఎల్ జిల్లా నాయకులు మల్లవరపురాజులు పాల్గొని కార్మికులకు తమ సంఘీభావం తెలియజేశారు.

## వడ్రంగి ఇల్లు కూల్చివేతకు వ్యతిరేకంగా ప్రజాసంఘాల ధర్నా

ఇటీవల ద్రాక్షారామం-యానాం రోడ్డులోని వడ్రంగి మేస్త్రి ఇంటిని మాజీ ఎం.ఎల్.ఎ తోట త్రిమూర్తులు కుమారుడు తోట పృధ్వీరాజు తన అనుచరులతో దౌర్జన్యంగా కూల్చివేసాడు. దీనికి వ్యతిరేకంగా ఏ.ఐ.కె.ఎం.ఎస్‌తోసహా ఇతర ప్రజా సంఘాలు కల్సి ఐక్యంగా ఆందోళన చేసాయి. ఇంటిని కూల్చివేసిన పృధ్వీరాజును, అతని అనుచరులను అరెస్టుచేసి కఠినంగా శిక్షించాలని ద్రాక్షారామంలో ధర్నా చేసారు. కూల్చిన ఇంటిని వెంటనే పునర్నిర్మాణం చేయాలని, బాధతుడికి తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నాలో ఏ.ఐ.కె.ఎం.ఎస్ జిల్లా నాయకులు జి.సూరిబాబు, జె.సత్తిబాబు, దళిత ఐక్యవేదిక నాయకులు వి.భీమశంకరం, కె.సూర్యనారాయణ, గుబ్బల శ్రీనివాసరావు, మరియు పీ.ఓ.డబ్ల్యు, పి.వై.ఎల్, ఐ.ఎఫ్.టి.యు నాయకులు పాల్గొన్నారు.




## మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై సెప్టెంబర్ 23 ఆందోళనలు




ఒడిషా



మాయాపురి (న్యూఢిల్లీ)

> "మనవాళ్ళు చాలామంది అనుసరిస్తున్న అధ్యయన పద్ధతి మార్క్సిజానికి పూర్తిగా విరుద్ధమైనది. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్‌లు మనకు అందించిన సిద్ధాంతం, ఆచరణ మధ్య ఐక్యత అనే ప్రాధమిక సూత్రాన్ని వాళ్ళు ఉల్లంఘిస్తున్నారు."
>
> \- మావో

ఢిల్లీ ట్రాకుల దగ్గర ఉన్న ఇళ్ళను తొలగించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా న్యూఢిల్లీలో ఆందోళనలు







# బాబ్రీ మసీదుని ధ్వంసం చేసిన కేసులో నిందితులందరినీ సి.బి.ఐ కోర్టు వదిలి వేయడాన్ని వ్యతిరేకించండి!

సెప్టెంబర్ 30, 2020న సిబిఐ కోర్టు బాబ్రీ మసీదు ధ్వంసం చేసిన కేసులో నిందితులందరిని వదిలివేస్తూ తీర్పునిచ్చింది. బాబ్రీ మసీదు స్థలాన్ని రామాలయ నిర్మాణానికి అప్పగిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత, ఈ కేసులో కూడా తీర్పు వ్యతిరేకంగా వచ్చే పరిస్థితే ఉంటుందని అంచనా వేసినా, ఆర్ఎస్ఎస్-బిజెపిల పాలనలో దేశంలో న్యాయం జరిగే అవకాశాలు మరింత దిగజారాయని ఈ తీర్పు వెల్లడిస్తున్నది. న్యాయ సూత్రాలనన్నింటి నుండి, సహజ న్యాయాన్నుండి వైదొలగి న్యాయాన్ని నిగ్గుతేల్చడంలో న్యాయవ్యవస్థలు మెజారిటీ వాదానికి ఎలా లోనవుతున్నాయో ఈ తీర్పు వెల్లడించింది.

ఆరెస్సెస్ దాని అనుబంధ సంస్థలు ఒక పథకం ప్రకారం ప్రచారం నిర్వహించి బాబ్రీ మసీదుని కూలగొట్టాయనే సాక్ష్యాలు ఉన్నప్పటికీ ఆధారాలు లేవని ప్రకటించడం న్యాయ నిర్ణయంలో హేతుబద్ధతకి కోర్టు ఎంత దూరంగా జరిగిందో తెలియజేస్తున్నది. అన్ని సందేహాలని నివృత్తి చేసే విధంగా ఏ తీర్పు ఉండదు. ఎటువంటి సందేహాలకు తావివ్వకుండా ఉండాలనే న్యాయసూత్రాన్ని ఈ కేసు సందర్భంగా వర్తింపజేసినా హేతుబద్ధంగా ఆలోచించే ఏ మనిషైనా ఇందులో కుట్ర ఉన్నదనే నిర్ధారణకు రాగలుగుతాడు. కానీ సిబిఐ కోర్టు మాత్రం ఆ విధమైన నిర్ధారణకు తగినన్ని ఆధారాలు లేవని ప్రకటించింది. అనేక సాక్ష్యాలు ఈ సూత్రాన్ని నిర్ధారించే విధంగా ఉన్నప్పటికీ, వాటినన్నింటినీ ఈ కోర్టు తిరస్కరించింది. సాక్ష్యాలను పరిగణించటంలో ఇప్పటికే నెలకొని ఉన్న న్యాయ ప్రమాణాలకు విరుద్ధంగా కోర్టు



వ్యవహరించింది. ఆరెస్సెస్ దాని అనుబంధ సంస్థల పగడ్బందీ ప్రణాళికతో, పర్యవేక్షణలో మసీదు ధ్వంసం చేస్తే, ఏరకమైన ప్రణాళిక లేకుండా ఆకస్మికంగా ధ్వంసం జరిగిందని, హింస జరిగిందని కోర్టు నిర్ధారణకు వచ్చింది. చాలా సులువుగా సాధారణ స్పృహ ఉన్నవారందరికీ అర్థమయ్యే విషయానికి, న్యాయ స్పృహకి వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. బాబ్రీ మసీదు విధ్వంసం ఖచ్చితమైన ప్రణాళికతో జరిగిందని జస్టిస్ లిబర్హాన్ కమీషన్ చేసిన నిర్ధారణలను ఈ కోర్టు తీర్పు ఎగరగొట్టింది. జస్టిస్ లిబర్హాన్ కమీషన్ బాబ్రీ మసీదు విధ్వంసంలో ఆరెస్సెస్, బిజెపి వాటి అనుబంధ సంస్థల నాయకుల పేర్లన్నీ పేర్కొంది. ఆ లిస్టులో ఉండి ఈ కోర్టు వద్ద నిందితులుగా ఉన్నవారిని కూడా ఈ కోర్టు వదిలేసింది.

బాబ్రీ మసీదు విధ్వంసం చట్ట విరుద్ధమైనదని సుప్రీంకోర్టు ఇప్పటికే ఇచ్చిన తీర్పుకు ఇప్పటి ఈ తీర్పు విరుద్ధమైనది. మెజారిటీ వాదాన్ని మరింత విస్తృతపరిచే ధోరణి ఈ తీర్పు వ్రాసిన తీరులో కనిపిస్తున్నది. హిందూ దేశం అనే భావనను దేశ ప్రజలందరిచేత అంగీకరింపజేయడానికి న్యాయవ్యవస్థ ఆ అవగాహనను వివిధ డోసులుగా మెల్లి మెల్లిగా ఎక్కించే ప్రయత్నం చేస్తున్నట్లుగా ఈ తీర్పు వుంది.

స్వాభావికంగానే ఈ తీర్పు క్రూరమైనది, అన్యాయమైనది, అప్రజాస్వామికమైనదే కాక పొంతన లేనిదిగా కూడా ఉంది. సామాజిక, ఆర్థిక కారణాల పాత్రను న్యాయ నిర్ణయంలో తరచుగా ఉల్లంఘిస్తున్నప్పటికీ, న్యాయ సిద్ధాంతాన్ని నిలబెడుతూ ఉండేవారు. ఈ తీర్పు న్యాయ నిర్ణయంలో అనుసరించే పద్ధతులనన్నింటినీ ప్రాథమికంగా ఉల్లంఘించింది. న్యాయదేవత కళ్ళకు కట్టిన గంతలను ఈ తీర్పు విప్పేసింది. అధికారంలో ఉన్న వారి ఆలోచనలకు అనుగుణంగా తీర్పులివ్వడం, వారి నుంచి సానుకూలతను పొందడం విధానంగా ఉన్నది. అసలు కుట్రలే లేని దగ్గర కుట్ర పేరుతో అనేకమంది ప్రజలను నిర్బంధించడం చూస్తూ ఉన్నాం. ఎల్గార్ పరిషత్ కేసు పేరుతో డజను మందికి పైగా మేధావులను కుట్రకేసుల్లో ఇరికించారు. అనేకమందిని అందులో ఇరికిస్తూనే వున్నారు. ఉత్తర ఢిల్లీలో జరిగిన హింస పేరుతో బనాయించిన కుట్ర కేసుల్లో కూడా వివిధ ప్రమాణాలను ముందుకు తెచ్చి బెయిళ్ళు నిరాకరిస్తున్నారు. అదే సందర్భంలో కొంతమంది విషయంలో నేరం చేసినట్లుగా స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, ఆస్థులు ధ్వంసం చేసినట్లు, సిసి కెమెరాలు వగులగొట్టినట్లు వీడియో సాక్ష్యాలున్నప్పటికీ కూడా అలాంటి వారిపై చర్యలు తీసుకోవటానికి కోర్టులు సుమోటోగా గానీ, ఎవరైనా ఫిర్యాదు చేసినా గానీ మౌనాన్ని పాటిస్తున్నాయి.

ఇటీవల తీర్పులు వెలువడుతున్న తీరుని గమనించిన తరువాత, రాజ్యాంగంలో పేర్కొన్న ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను రక్షించుకోవడానికి ఉన్నత న్యాయస్థానాలకు వెళ్ళగలమా? లేదా అనే సందేహంలో ముఖ్యంగా మేధావులు పడుతున్నారు. హిట్లర్‌ని, నాజీలను అధికారంలో నిలబెట్టడం కోసం జర్మనీలోని వైమర్ రిపబ్లిక్‌లో ఉన్నత న్యాయస్థానాలు అనుసరించిన తీరుని తిరిగి గుర్తుకు తెచ్చుకోవల్సిన పరిస్థితిని ఈ తీర్పులు కల్పిస్తున్నాయి. ఈరోజు భారతదేశంలో రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులను క్వారంటీన్‌కు పంపిస్తున్న తీరు ఆనాటి హిట్లర్ తీరుకి అద్దం పడ్తున్నది. ఆనాడు వైమర్ రిపబ్లిక్ ఒక దశాబ్దంన్నర పాటు మాత్రమే సాగింది. అలాంటివి దీర్ఘకాలం కొనసాగడానికి ఎలాంటి అవకాశం వుండదు.

దేశ ప్రజలను ఫాసిస్టులు పరిపాలిస్తున్న కాలంలో ఈ తీర్పు మరొక సవాలుగా ముందుకొచ్చింది. అందుకే ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా బలమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరాన్ని ఈ తీర్పు ముందుకు తెచ్చింది. ఈ తీర్పుపై అప్పీలు ఫైలు చేయాలి. అదే సందర్భంలో ప్రజలను కదిలించడమే మన ముందున్న నిజమైన కర్తవ్యం

01-10-2020, సి.పి.ఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ, కేంద్ర కమిటీ

# సెప్టెంబర్ 28 భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ఫాసిజానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా సభలు, ర్యాలీలు



నకోదర్ (జలంధర్-పంజాబ్)



సంగ్రూర్ (పంజాబ్)



మాయాపురి-న్యూఢిల్లీ